
# ఆంధ్ర సచిత్ర వారపత్రిక

20–26 జూన్. '86 రు. 2–50



★ అద్భుత శస్త్రచికిత్సకుడు

★ శిథిలావస్థలో సౌమ్యనాథుని ఆలయం

# ఫారెక్స్®
# మొట్టమొదటి ఎంపిక!



## ఎందుకంటే క్రొత్త మేలుపర్చబడిన ఫారెక్స్® మొదటు మొదటు ఘన ఆహారాలకు మారే పాపాయికి సహాయకరంగా అత్యావశ్యక పదార్థాల సమ్మేళనం.

**ప్రొటీన్లు మరియు క్రొవ్వు పదార్థాల సరియైన కలయిక.**
ఫారెక్స్. పాపాయి బలంగా మరియు ఆరోగ్యవంతంగా పెరిగేలా తోడ్పడటానికై ప్రొటీన్లతో సమృద్ధమైనది పాపాయి యొక్క సున్నిత జీర్ణశక్తికి అనువుగా సరియైన పాళ్లలో క్రొవ్వు పదార్థంతో ప్రత్యేకంగా రూపొందించబడినది.

**పాపాయి రక్తాన్ని ఆరోగ్యవంతంగా వుంచడానికి తగినంత ఐరన్**
నాల్గవ నెలప్పటికి పాపాయి యొక్క ఐరన్ నిల్వ తరిగిపోతుంది. పాపాయి రక్తాన్ని ఆరోగ్యవంతంగా వుంచి రోగాలను ఎదుర్కొడానికి సహాయకరంగా తగినంత ఐరన్ కల్గినది ఫారెక్స్.

**కాల్షియం-ఫాస్ఫరస్‌ల ఆదర్శవంతమైన నిష్పత్తి.**
దిన-దినమూ. పాపాయి పళ్లు, ఎముకలు బలంగా మరియు ఆరోగ్యవంతంగా పెరిగేలా తోడ్పడటానికి. ప్రత్యేకంగా రూపొందించబడిన ఫారెక్స్‌లో కాల్షియం, ఫాస్ఫరస్‌లు ఆదర్శవంతమైన 2:1 నిష్పత్తిలో కలవు.

మరి మీరు పాపాయికి పెట్టే ప్రతి చెంచాడు పోషణ తత్వ-యుక్త ఫారెక్స్ మరింత రుచికరం. కలపడానికి మరింత సులభం.




పాలు చేర్చే అవసరం లేదు.
కేవలం నీటితో కలిపి పట్టండి.

క్రొత్త మేలు పర్చబడిన **ఫారెక్స్®**

CLARION/B/GX/13/244 TEL




H.K. INTERNATIONAL/GS/TL

గాంధి టెక్స్ కాటన్ శారీస్ అన్ని షాపులలో లభించును

ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్లు · విజయవాడ,వస్త్రలత . ఆమరా నాగేంద్రుడు అండ్ సన్సు, శ్రీలక్ష్మి క్లాత్ కార్పొరేషన్, గిరిజా శారీ (ట్రేడర్సు)

చీరాల · అమరా వెంకట సుబ్బారావు అండ్ సన్సు, మాలెపాటి సుబ్బారాయుడు కంపెని

ప్రొద్దుటూరు : నల్లు బ్రదర్సు, హిందూపురు . ఆదర్శ ఎంటర్‌ప్రైజెస్, సికింద్రాబాద్ : బాలాజి టెక్స్‌టైల్స్.

సికింద్రాబాద్ : భరణి టెక్స్‌టైల్స్, ఏలూరు శ్రీ షణ్ముఖ క్లాత్ స్టోర్సు, కావలి : శ్రీ బాలాజి శారీస్ సెంటర్

# సమాచారం అంటే ప్రచారం కాదు

## న్యూఢిల్లీ లేఖ



**డా. జయదుబాషి**

మరో పది లేదా ఇరవై ఏళ్ల తర్వాత క్రెమ్లిన్‌లోని గ్రేట్ హాలులో ఎవరో ఛెకోవ్ లేక మిన్‌స్కీ అక్కడ సమావేశమైన సోవియట్‌లని ఆశ్చర్యంతో ముంచెత్తేలా కీవ్‌లో జరిగిన చెర్నోబుల్ ఘోర కలిలో స్త్రీలు పురుషులు పిల్లలు సహా మొత్తం ఇరవైవేల మందికి పైగా బలైపోయారని ఈ దారుణానికి గోర్బచేవ్‌దే బాధ్యత అని ప్రకటించవచ్చు ఇరవై ముప్పయి ఏళ్ల క్రితం కృశ్చేవ్ ఇలాగే చేశారు అప్పటికి గోర్బచేవ్ ఉండకపోవచ్చు ఉన్నా సోవియట్ సంప్రదాయ పద్ధతిలో అధికారం నించి తప్పించబడి ఉండవచ్చు అలాంటి వారు కథలు చెప్పలేరు కాబట్టి అంతా దాన్ని విని భారంగా నిశ్వసిస్తారు

చెర్నోబుల్ ప్రమాదంతో ఎందరు మరణించారన్నది మనకి తెలియదు కానీ గోర్బచేవ్ ఏడుగురని చెప్పటం మాత్రం నిజంగా హాస్యాస్పదంగానే ఉన్నది అసలు ఆ ప్రమాదం జరిగిందన్న దానికి అంగీకరించటానికి సోవియట్ అధికారులకి పూర్తిగా రెండు రోజులు పట్టింది యూరోప్ అంతా అణు ధూళి విరజిమ్మబడిన తర్వాతనే వాళ్లు దానిని అంగీకరించారు. ఈ రకమైన ప్రమాదాన్ని ఒప్పుకోటానికి ఒకటికి రెండు సార్లు ఆలోచించే ప్రభుత్వం పరస్పర సహకార ఒప్పందం మరో ప్రభుత్వంతో చేసుకోవటానికి తమ తమ అణుశక్తి సామర్ధ్యాల గురించిన పూర్తి సమాచారం ఒకరికొకరు తెలియజేసుకోటం అవసరం. భోపాల్ సంఖ్యకన్నా అయిదు రెట్లు ఎక్కువ ఉంటుంది చెర్నోబుల్ ప్రమాదానికి బలి అయిన వారి సంఖ్య. 10 వేలమంది చనిపోవటం, లేదా మృత్యువుకి చేరువలో ఉండటమో సంభవించిందంటే నాకు వింతగా ఏమి లేదు. గోర్బచేవ్ లో కానికి ఏమైనా చెప్పవచ్చు.

ప్రధానంగా రెండు రకాల సమాజాలు ఉన్నాయి. తమ ప్రజలని, ఊహలని, సమాచారాన్ని స్వేచ్ఛగా ఉండేందుకు అనుమతించేవి కొన్ని. అనుమతించనివి కొన్ని. ఎన్నో ప్రజాస్వామ్య బద్ధమైన సమాజాలు మొదటి తరహాకి చెందినటువంటివి నియంతృత్వ సమాజాలు రెండవ రకానికి చెందినటువంటివి ప్రతి ఫాసిస్టు లేదా కమ్యూనిస్టు ప్రభుత్వం సమాచారాన్ని బయటికి పొక్కకుండా అణిచి వేస్తుంది ఆ సమాచారం తనకి అనుకూలమైనదైనా సరే ప్రతికూలమైనటువంటిదైనా సరే ఎందుకంటే ఏది తమకి అనుకూలమో కాదో తెలియదు కాబట్టి శ్రీమతి గాంధీ హత్య చేయబడినప్పుడు ఆమె తుపాకి కాల్పులకి గురైన ప్రదేశంలో మరణించారా లేక ఆసుపత్రిలోనా అనే విషయాన్ని నిర్ధారించటానికి ఆమె ప్రభుత్వానికి ఎనిమిది గంటలు పట్టింది అయితే ఆమె తమ ఇంటిలోనే కాల్చి చంపబడ్డారన్న విషయం అప్పటికే అందరికీ తెలుసు అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ తుపాకి కాల్పులకి గురైనప్పుడు అధికార ప్రకటన వెలువడటానికి చాలా ముందుగానే ఆయన వెంటే ఉన్న పత్రికా రచయితలు కెన్నెడీ మరణించారని వెల్లడి చేశారు మూడేళ్ల క్రితం అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని ఒక అణు విద్యుత్ కేంద్రంలో ప్రమాదం సంభవించినప్పుడు అగ్నిమాపక దళాలు రాకముందే అక్కడికి వెళ్ళిన మొట్ట మొదటి వ్యక్తి ఒక స్థానిక పత్రికా విలేఖరి నిమిషాలలో కాకపోయినా కొద్ది గంటలలోనే ఆ వార్త ప్రపంచం అంతా తెలిసిపోయింది అమెరికన్‌లని గురించి మీరు ఏమైనా చెప్పండి కానీ అక్కడ సమాచారానికి సంబంధించినంత వరకూ ఎవరికీ గుత్తాధిపత్యం లేదు ఆ విషయంలో ఇంగ్లాండ్ కంటే అది ఎంతో ప్రజాస్వామిక మైన దేశం అస్పష్టమైన వివాదాస్పదమైన సమాచారం విషయంలో ఒక్కొక్కప్పుడు ఇంగ్లాండ్ ప్రత్యేకంగా వ్యవహరిస్తుంది డ్యూక్ ఆఫ్ విండ్ సర్ ప్రేమ వ్యవహారంలో ఒక సంవత్సరం పాటు బ్రిటిష్ వార్తాపత్రికలు ఆ విషయాన్ని గురించి ఒక్క మాట కూడా రాయలేదు రాచరికానికి సంబంధించిన ఆ వ్యవహారంలో తమ పౌరులలో ఒకరికి సంబంధం ఉండటం అందుకు కారణం అయి ఉండవచ్చు దేశక్షేమం దృష్ట్యానో లేదా మరో కారణంగానో ఒక విషయాన్ని సంవత్సరంపాటు బయటికి తెలియకుండా బ్రిటిష్ పత్రికలు చేసాయన్నది మాత్రం అలాగే ఉండిపోయింది.

భారతీయ పత్రికలలో కూడా సమాచారం బయటికి రాకుండా చెయ్యవచ్చు. తరచుగా అది జరుగుతున్నది కూడా. అర్జున్‌సింగ్ వ్యవహారమే తీసుకోండి. ఆయన తమ స్వంత ఊళ్లో కడుతున్న రు. 50 లక్షల ఇల్లు కొన్నేళ్ళుగా నిర్మాణంలో ఉన్నది. కానీ సారాయి కుంభకోణం కేసులో కోర్టు ఆయనని మందలించే వరకూ ఆ ఇంటిని గురించిన సమాచారం ఏ కాస్త కూడా బయటికి పొక్కలేదు. నేటికి కూడా ఆ ఇంటికి సంబంధించిన వార్తలు కొన్ని పత్రికలకే పరిమితం అయినాయి. నాకు తెలిసినంత వరకూ ఢిల్లీలోని ఏ ఒక్క వార్తాపత్రికా ఆ సమాచారాన్ని ప్రచురించలేదు. విశ్వనాధ ప్రతాప్‌సింగ్ ఎవరో కొందరు ఎంపిక చేసిన వారి మీదే ఆదాయపు పన్ను దాడులు జరిపించినట్లు మనందరికీ తెలుసు అసలు అవి పన్నుల కోసం జరిగిన దాడులు కానే కావు ఆ దాడులతో తమకి సంబంధం లేదని అవన్నీ కింది వర్గంలో ఉన్న ఆ శాఖ ఉద్యోగులే చేస్తున్నారన్న అభిప్రాయాన్ని కలిగించటానికి శ్రీ సింగ్ మొదట ప్రయత్నం చేశారు ఆ దాడుల విషయాలు తమ దాకా రావని కూడా అన్నారటాయన అయినప్పటికీ వాణిజ్యవేత్తలెవరెవరిపై దాడి చెయ్యాలన్నది ఆర్థికమంత్రిత్వ శాఖలో నిర్ణయించబడుతుందని మనందరికీ తెలుసు ఈ వ్యవహారంలో ఆర్థిక మంత్రికీ ప్రధానమంత్రికీ కూడా సంబంధం ఉన్నది నాకు తెలిసినంతవరకూ అసలీ దాడులు ఎలా ఎందుకు జరిపారన్న విషయాన్ని ఏ ఒక్కపత్రికా రచయితా కనిపెట్టలేదు

ప్రణబ్‌ముఖర్జీ కలకత్తాలో రహస్యాలని బయటపెట్టటం ప్రారంభించినట్లు కనిపిస్తున్నది కానీ ఆయన మచ్చలేని వారని నిరూపించుకోవటం అంత తేలికైన విషయం ఏమి కాదు స్వరాజ్‌పాల్ వ్యవహారంలో ఎన్నో విషయాలు ఆయనకి తెలిసి ఉండవచ్చు ఒక్కసారిగా స్వరాజ్‌పాల్‌కి ఇక్కడ పది కోట్ల రూపాయల నగదు ఎలా వచ్చింది ఉన్నట్లుండి ఆ డబ్బుతో ఆయన ఎక్కువ ధరలకి ఎడా పెడా షేర్లు కొనటం ప్రారంభించారు ఇదంతా ఎలా జరిగింది? ఈ విషయంలో తరచు సందేహాలు వ్యక్తం అవుతున్నది ఒక్క మనదేశంలోనే కాదు అసలు ఆ డబ్బు తమదేనని వాదిస్తున్న వారిదేనా అన్న అనుమానం కూడా ఉన్నది ఈ వ్యవహారాన్ని పరిష్కరించటానికి ప్రధానమంత్రి కార్యాలయం చొరవ తీసుకుంటున్నట్లు కొత్తగా వినిపిస్తున్నది అది అంత స్పష్టంగా లేకపోయినా అసలు అలాంటి అప్రధానమైన విషయాలలో ప్రధానమంత్రి వ్యక్తిగతమైన ఆసక్తి ఎందుకు ప్రదర్శించాలి? ఇందులో పైకి కనిపించనిది ఏదైనా ఉన్నదా? అది చెప్పగలిగిన స్థితిలో ఉన్న వ్యక్తి ప్రణబ్‌ముఖర్జీ కానీ చెప్తారా అన్నది సందేహం!

వార్తకి సూక్ష్మంగా వివరణ ఇది సమాచారం అన్న దానిని ఎవరో ఎక్కడో దాచటానికి ప్రయత్నిస్తున్నారు. ఇక మిగతాది అంతా ప్రచారమే. హరారేలో చిన్న పిల్లలు నవ్వుతూ ముగాబేకి తదితరులకి పూలగుత్తులు అందజేస్తున్నట్లు మనం టెలివిషన్‌లో చూస్తాము అలాగే 50 ఏళ్ల క్రితం స్టాలిన్ హిట్లర్‌లు కూడా కనిపించేవారు అయితే స్టాలిన్ హిట్లర్‌లు ఎటువంటి వాళ్లో మనకి తెలుసు గత కొన్ని సంవత్సరాలుగా అంగోలాలో అంతర్యుద్ధం చెలరేగుతున్నది కానీ ఆ ప్రభుత్వ పత్రికా రచయితలు పంపే సమాచారంలో మాత్రం దానిని గురించి ఏమి ఉండదు రాజీవ్‌గాంధీ ఆఫ్రికాలో ఉన్న ఆ ఆరు రోజులలో కొందరు మహిళలతో సహా ఇరవై ముప్పయి మంది చంపబడ్డారు పంజాబ్‌లో కానీ ఆ రాష్ట్రం విషయం ఆలోచించే తీరిక ప్రధానమంత్రికి లేదు ఆయన ఆఫ్రికా పర్యటన ఇక్కడి విషయాల నించి దృష్టిని మరల్చటానికి వాస్తవాలకి దూరంగా మనల్ని తీసుకువెళ్లటానికి చాలా జాగ్రత్తగా రూపొందించిన పథకంలాంటిది అందుకే అది ప్రచారం తప్ప మరేమి కాదు □

# ఆంధ్రసచిత్రవారపత్రిక

ఎప్పటిలాగే ఈ ఏడాది కూడా దీపావళి కథల పోటీని నిర్వహిస్తున్నాము. గత ఏడాదికంటే ఈసారి బహుమతుల మొత్తాన్ని పెంచాము. గతంలో లాగే ఇప్పుడు కూడా సంపాదకుని ఎన్నికలో ఉత్తమంగా వచ్చిన ఆరు కథలని అకారాది క్రమంలో ఆంధ్ర సచిత్ర వార పత్రిక దీపావళి సంచికలో, ఆ తరువాతి సంచికలో ప్రచురిస్తాము. అటు తరువాత పాఠకుల బాలట్ నిర్వహిస్తాము.

**ముగింపు తేదీ : 16 ఆగస్టు 1986**

పోటీలో ఎన్నికైన ఆరు కథలకు ఒక్కొక్క దానికి రు. 700/- చొప్పున బహుమతి లభిస్తుంది. ఆ తరువాత పాఠకుల బాలట్‌లో మొదటి, రెండవ, మూడవ స్థానాలలో వచ్చిన కథలకి వరుసగా రు. 750, రు. 650/- రు. 550/- వంతున అదనపు బహుమతులుగా అందజేస్తాము. మిగిలిన మూడు కథలకీ ఒక్కొక్క దానికీ అదనంగా రు. 350/- చొప్పున ప్రత్యేక బహుమతిగా ఇస్తాము.

## నిబంధనలు

1 కథా వస్తువు తెలుగు వారి సామాజిక జీవితానికి సంబంధించినదై ఉండాలి

2 కథ వ్రాత ప్రతి పన్నెండు అర తావు (ఎక్సర్ సైజు పుస్తకం పేజీకి రెట్టింపు) పేజీలకి మించి ఉండకూడదు కాగితానికి ఒక వైపే ఇంకుతో లేదా బాల్‌పెన్‌తో రాయాలి వ్రాతప్రతిపై 1986 దీపావళి కథల పోటీకి అని మొదటి పేజీ పై భాగంలో స్పష్టంగా రాయాలి

3 అనువాదాలు అనుసరణలు కాపీ కథలు పంపరాదు గతంలో ప్రచురింపబడిన రేడియోలో ప్రసారం అయిన ఇతర పత్రికలకి పరిశీలనకి పంపిన వాటిని పోటీకి పంపరాదు ఈమేరకి రచయిత(త్రు)లు హామీ పత్రం రాసి సంతకం చేసి వ్రాత ప్రతితో పాటు పంపాలి హామీ పత్రం లేని రచనలు పరిశీలింపబడవు ఆంధ్రపత్రిక సంస్థలోని ఉద్యోగులు వారి బంధువులు ఈ పోటీలో పాల్గొనరాదు

4 రచయితలు రచయిత్రులు కలం పేరుతో రాసినా తమ అసలు పేరు పూర్తి చిరునామా వ్రాత ప్రతి మీద స్పష్టంగా రాయాల్సి ఉంటుంది

5 సంపాదకుని ఎన్నికలో బహుమతి పొందిన ఆరు కథలని ఆయా రచయిత(త్రు)ల పేర్లు లేకుండా ప్రచురిస్తాము తరువాత బాలట్ ఫలితాలతో పాటు వారి పరిచయాలని ఫొటోలతో సహా ప్రచురిస్తాము

6. పోటీలో బహుమతి పొందిన కథా రచయిత(త్రు)లు తమ ఫొటో జీవిత విశేషాల ప్రచురణకి అంగీకరించవలసి ఉంటుంది

7 రచనలపై వచ్చే ఎలాంటి పేచీలకైనా ఆయా రచయిత(త్రు)లే బాధ్యత వహించవలసి ఉంటుంది

8 పోటీకి పంపే కథలు 16 ఆగస్టు 1986కి గాని అలోగా కాని మా కార్యాలయానికి చేరేలా పంపాలి ఆ తరువాత అందిన వాటిని పోటీకి పరిశీలించటం జరగదు

9 పోటీకి పంపిన కథలని ఎటువంటి పరిస్థితులలోనూ తిప్పి పంపటం జరగదు కాబట్టి రచయిత(త్రు)లు వాటితో పాటు తపాలా బిళ్ళలు అతికించిన స్వంత చిరునామా కల కవర్లు జతపరచి పంపనవసరం లేదు

10 పోటీలో బహుమతి పొందని కథలలో కొన్నిటిని సాధారణ ప్రచురణకి స్వీకరించి వీలు వెంబడి వాటిని ప్రచురించటం జరుగుతుంది ఆ విషయాన్ని ఆయా రచయిత(త్రు)లకి తెలియ చేస్తాము. ప్రచురణకి స్వీకరించని కథల విషయంలో ఆయా రచయిత(త్రు)లకి తెలియ చెయ్యటం సాధ్యం కాదు వాటి విషయంలో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకి అవకాశం లేదు

11 పోటీకి పంపే కథలని సంపాదకుడు ఆంధ్ర సచిత్ర వార పత్రిక గాంధీనగరం విజయవాడ 520 003 అన్న చిరునామాకి పంపాలి వ్యక్తుల పేర పంపరాదు కవరు పై భాగంలో 1986 దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా రాయాలి

రచయిత(త్రు)లు అందరూ ఉత్సాహంగా ఈ పోటీలో పాల్గొని దీనిని జయప్రదం చేయగలరని ఆశిస్తున్నాము

–సంపాదకుడు



చిరునవ్వుల మురిపాలవెల్లి
సోయగాలు వేసిన పోచంపల్లి
ఆప్కో
చేనేతలు
దాచిన దాగని అందాలు మీ సౌందర్యాలకు వేసిన
బంధాలు పోచంపల్లి చీరలు కట్టుకున్న కళ్లలో
కలవరింతలు రకరకాల డిజైన్ల పలకరింతలు
చూపరుల ఊహల్లో పులకరింతలు పోచంపల్లి చీరలు.
APSHWCSL
ది ఆంధ్రప్రదేశ్
స్టేట్ హేండ్లూం వీవర్సు
కోఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
హైదరాబాద్-500 029
kiron/apco/86

# ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు (1938-1972)
20-26 జూన్ 1986
శ్రీ అక్షయ నామ సం జ్యేష్ఠ శు త్రయోదశి
సంపుటము 78 · సంచిక 41
సంపాదకుడు
శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల రు 2-50
పోస్టులో 6నెలల చందా రు 71 50
పోస్టులో 12నెలల చందా రు 143 00

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధినగరం విజయవాడ-520 003


## విషయానుక్రమణిక






### ఆశ్చర్యం!

పులిగడ్డ విశ్వనాథరావుగారి కలం నుండి జాలువారిన విచిత్ర యదార్థగాథ 'భవిష్యద్రష్ట జీన్ డిక్సన్ ఆశ్చర్యంగొల్పింది

—ఆర్ వి రామపరావు ఒంగోలు

### సీరియల్స్

కొత్తగా ప్రారంభించిన వీరపల్లె వీణావాణి గారి సర్పయాగం' సీరియల్ ఎంతో ఎంతో బాగుంది

—పి రాము గుంటూరు

* * *

నటి సాగరిక ముఖచిత్రంతో వెలువడిన పత్రిక చాలా బాగుంది కాకాని కమల గారి జీవితం చేజారిందా? సీరియల్ ఆసక్తికరంగా సాగుతుంది

— మహ్మద్ సర్దార్ పాష,
నొల్లేటి రాంబాబు ,పుల్లూరు

* * *

'సర్ప యాగం' సీరియల్ ప్రారంభ దశలో నే చాలా బాగుగా ఉన్నది వీరపల్లె వీణా వాణి గారికి నా ధన్యవాదములు

—పంచాగ్నుల నాగరాజ, బొంబాయి

* * *

'వసంతగీతం మొదటి నుంచి చాల బాగా వుంది చదివింప జేసింది ముగింపు నాకు నచ్చినది

—సుదేష్ కుమార్, జంషెడ్‌పూర్

* * *

సీరియల్స్ అన్నీ బాగున్నాయి ముఖ్యంగా సర్పయాగం సబ్జెక్ట్ బాగుంది గిరిజనుల వివాహ పద్ధతులు చదువుతుంటే గమ్మత్తుగా వుంది సీరియల్స్ అన్నీ చదివాక మళ్ళీ పత్రిక ఎప్పుడొస్తుందా అని ఎదురు చూస్తున్నాం ఇంకా ప్రతీ శీర్షికా ఎంతో విజ్ఞాన వంతం గాను, చదవ తగినది గానూ వుంది

—సరోజ, మాధవి, గూడవల్లి

### హైదరాబాద్ నోట్‌బుక్

నటి సాగరిక ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక చాలా ఆకర్షణీయంగా వుంది

హైదరాబాద్ నోట్‌బుక్‌లో తిరుమల రామచంద్ర గారి మైనారిటీలపై వ్యాఖ్యలు చాల బాగున్నాయి

వారన్నట్టుగానే మైనారిటీలకు భారతదేశంలో ఉన్నన్ని సౌకర్యాలు మరే ముస్లిం దేశంలోనూ లేవు వారి దగ్గరున్న కొద్ది పాటి ఓట్లకు కక్కుర్తి పడి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర రాజకీయ పార్టీలు వారికి సౌకర్యాలు సమకూర్చడం చూస్తుంటే భారతదేశం ఇంకా కొన్ని సంవత్సరాలలో నే మైనారిటీల చేతుల్లోకి పోతుందనడంలో సందేహం లేదు (దీనికి ఉదాహరణ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు) అసలు, దేశ విభజన సమయంలోనే భారత దేశాన్ని హిందూ రాజ్యంగా ప్రకటించియుంటే మనకి దుర్గతి పట్టేదికాదు

—కె యస్ గోపాలకృష్ణ, హైదరాబాద్

### కన్నడంలో ఇడ్లీ అంటే .

2–8 మే 1986 సంచికలో శ్రీ రా గం గారు ఇడ్లెన = ఇడ్లీ అనే వ్యాసంలో కన్నడంలో బొగ్గును ఇడ్లి అని అంటారని రాసారు పోతే అనంతపురం నుంచి శ్రీ పాణ్యం రామశేషశాస్త్రి గారు కన్నడంలో బొగ్గును ఇద్దలి అనికానీ ఇజ్జలి అని కానీ అంటారు కాని ఇడ్లి అని అనరని ఉత్తరం రాసారు ఆ మాటకి వస్తే కడప, కర్నూలు జిల్లాలలో స్థిరపడిన మాధ్వులు బొగ్గును కన్నడంలో కూడా బొగ్గనే అంటారు

బళ్లారి పరిసరాలలో బొగ్గును ఇద్దలి అనీ ఇడ్లి అని పిలుస్తూ ఉంటారు ఉడిపి ప్రాంతంలో ఇప్పటికీ ఇద్దలి అనే బొగ్గును పిలుస్తూ ఉంటారు ఇద్దలి ఇజ్జలి శబ్దరూపాల నుంచి వ్యవహారపరంగా తరలి వచ్చిన వికృతశబ్ద రూపం ఇడ్లి అని అనుకోవచ్చు కాబట్టి శ్రీ రా గం గారు సరిగ్గానే రాసారనిపిస్తుంది

ఇకపోతే రామశేషశాస్త్రి గారు కన్నడంలో తినే ఇడ్లీని మాత్రమే ఇడ్లి అని పిలుస్తారని చెప్పారు ఒక్క కన్నడంలో ఏమిటి, అన్ని భారతీయ భాషల్లోనూ ఇడ్లి అనో ఇట్లీ అనో అంటున్నారు సంస్కృతమో, ప్రాకృతమో నికరంగా తేలదు కాని ఇణ్హరి అనే పదం నుంచి ఇడ్డలి వచ్చి ఉండవచ్చునని అనుకోవచ్చు గ్రీక్, ఇటాలియన్, జర్మన్, చీనా తదితర విదేశీ భాషల్లో ఈ పద ప్రయోగం ఉందో లేదో భాషా శాస్త్రవేత్తలే తెలియబరచాలి

డాక్టర్ గుమ్మనూరు రమేష్‌బాబు గుంటూరు

### శ్రద్ధాంజలి

'ఏకీకృత సకల నదీ ప్రవాహం–
సమీకృత భరత జన సేందోహం!'
అందమైన ఊహతో స్ఫుట మనోరథుడు
అయినాడు కెయల్రావు ఆధునిక భగీరథుడు
వారు
జిజ్ఞాస తో తొణికిసలాడే విజ్ఞానదీప్తి,
ఆలోచన ఆచరణలు ఆదర్శంగా మేళవించిన
మూర్తి,
మున్ముందుకు సాగిన విశుద్ధ విధి నిర్వహణార్తి,
సాంకేతిక నిపుణులకు సదా సత్స్ఫూర్తి
వారి జీవితం
సేద్య శాస్త్రానికి అర్వాచీన వ్యాకరణం,
విజయ శిఖరాల ఉన్నత సమారోహణం
మరలింది కదా మరో భారత తేజో కిరణం–
ఇక తీవ్రతరం ప్రగతి పరిశీలనకు గ్రహణం!'

—నారాయణం శ్రీనివాసమూర్తి
గుడ్లవల్లేరు

సీరియల్

# సర్ప యాగం



లక్కవల్లి వీరాజీ

(గత సంచిక తరువాయి)

సాయంత్రం నాలుగు గంటలు దాటింది. పడమటి ఆకాశంలోని సూర్యుడు మంటల్లో పడి తగలబడి పోతున్న మనిషిలా వున్నాడు. పాలకొండ నాగరాజు గారి మామిడి తోటకు ఉత్తరం వేపు ఆయన పొలాలు కూడా వున్నాయి. ఆ పొలంలో ఒక విశాలమైన అరటి తోట కూడా వుంది.

ఆ దేవరకొండ గ్రామంలో పంటల్లో పడి దొంగతనాలు చేసే వాళ్ళు ఎక్కువ. తమలపాకుల తోటల్లో దూరి, అప్పుడప్పుడూ దొంగతనంగా కొందరు తమలపాకులను కోసుకు పోతుంటారు. కూరకాయల తోటలలోనూ, అరటితోటలలోనూ దూరి ... కాయల్ని కొందరు దొంగిలిస్తుంటారు.

అందుకే అరటితోట వేపు కూడా ఓ కన్ను వేసి వుంచమని నాగరాజు వెంకట్రాముడితో చెప్పాడు. రోజుకు నాలుగైదు సార్లు ఆ అరటితోట వేపు వెళ్ళి వస్తుంటాడు వెంకట్రాముడు. ఎవరైనా దొంగతనం చేస్తూ పట్టుపడిపోతే... వాళ్ళను కేవలం మందలించి వదిలేసే వాడు వెంకట్రాముడు.

అంతేగానీ వాళ్ళ మీద నాగరాజుతో ఎప్పుడూ అతడు ఫిర్యాదు చేసేవాడు కాదు. కారణం... దొంగతనం చేసిన వాళ్ళ పట్ల నాగరాజు చాలా క్రూరంగా ప్రవర్తిస్తాడని వెంకట్రాముడికి బాగా తెలుసు. అరటితోట గట్టు మీద మెల్లగా నడుస్తున్న వెంకట్రాముడు ఏవో గుసగుసలు విన్పించడంతో చటుక్కున ఆగిపోయాడు.

ఆ అరటితోటలో ఎవరో కాయలు కోస్తున్నట్టు ఆకులు కదులుతున్నాయి. వెంకట్రాముడు వెంటనే శబ్దం చెయ్యకుండా ... వాళ్ళను పట్టుకోడానికి మెల్లగా తోటలోకి దూరాడు. దగ్గరయ్యే కొద్దీ, అతనికి మాటలు స్పష్టంగా విన్పించసాగాయి. వెంకట్రాముడు చాటుగా నిలబడి ఆ మాటలు వినసాగాడు.

"యెవురన్నా సూస్తారేవో" – ఓ ఆడ గొంతు.

"సూస్తే సూడనీ" – వీర్రాజు గొంతు.

"నాగరాజు గారికి సెప్పేస్తే"....

"సెప్పేస్తే ఆయనేవీ తలకాయ తీసెయ్యడ్లే. అంతగా యెవురన్నా ఆయనో సెప్పి, ఆయన నన్నడిగితే... అరటికాయలు నేనే నీకు కోసిచ్చినానని సెప్తాను. నాకేం భయవా? అసలీ పొలం పంటలన్నీ సూపర్వైజ్ సేసేది నేనే. నాగరాజు గారికి నా మాటంటే శానా గౌరవం"

"అవునా!" – ఆడ గొంతులో ఆశ్చర్యం.

"వొక నాగరాజేంది. నేను అయిద్రాబాద్‌కు పోతే మంత్రులట్టాటోళ్ళే నాకు మరియాధలు సేస్తారు. అది సరే... రాత్రికి కొట్లో నువ్వొక్క దానివే వుంటావా? మీ యత్త లేదు గదా. తలుపు గెడి పెట్టమాక. అద్దరాత్రి కాడ నేనొస్తా" – అంటూ చిలిపిగా ఆమె బుగ్గను గిల్లాడు వీర్రాజు.

"మొగుడు లేని దాన్ని. నాకేదన్నా అయితే... కడుపూ గిడుపూ వొచ్చి"....

"వొసే పిచ్చి మొగమా! రూకలు (డబ్బు) సేతిలో వుంటే రూలింగ్ పార్టీనే పడగొట్టియ్యొచ్చు యీ రోజుల్లో. కడుపు తీసి పారేసేదెంత సేపే? యిదిగో యీ అరిటిపండ్లను అంగట్లో పెట్టి అమ్మకు. సంతలో అమ్ముకో".

"యెందుకని?"

"యెందుకంటే.. మున్నూరు మందిలో కూర్చున్నా ముండను యెవురైనా కనుక్కుంటారు. యీ అరిటిపండ్లను అంగట్లో పెట్టి అమ్మితే... యివి రాజుగారి తోటలోనివని అందరూ సులభంగా తెల్సుకుంటారు. అందుకని......"

వీర్రాజుతో మాట్లాడుతున్న ఆ స్త్రీ పేరు సీత. దేవరకొండలో ఆవిడో చిన్న చిల్లరకొట్టు పెట్టుకుని వుంది. ఆ కొట్లో బీడిలూ, సిగరెట్లూ తినుబండారాలూ దొరుకుతాయి. రసికులకు మాత్రం రహస్యంగా అక్కడ సుఖం కూడా దొరుకుతుంది.

పాతికేళ్ళ వయసులో వివాహమై.. పది నెలలు తిరక్కముందే ఫిరాయింపుదారుల పార్టీలా ముండ మోసింది సీత. అందుకే ఆవిడ ఒంట్లో బిగువులింకా సడల్లేదు. ఆవిడకు పరువు గురించి బాధ లేదు. ఆ వూళ్ళొ చెడిపోయిన మగాళ్ళకు కొరత లేదు.

వెంకట్రాముడిని చూడగానే .. గంపను అందుకుని దౌడు తీసింది సీత. మళ్ళీ గెలుపు మీద ఆవగింజంత నమ్మకం కూడా లేని ఎమ్మెల్యే అసెంబ్లీ రద్దు వార్త విని అవాక్కై పోయినట్టు .. వెంకట్రాముడిని చూడగానే నిర్ఘాంతపోయాడు వీర్రాజు.

వెంకట్రాముడు చూసే ఆ సూటి చూపుకు తాళలేక తల వంచుకున్నాడు వీర్రాజు.


"వొక తప్పు సెయ్యనేల? వొకని ముందు తలొంచుకుని నిలబడనేల? సిగ్గూ సెరం అనేవి బొత్తిగా లేకుండా మనిసి యెన్నేండ్లు బతికినా యేం లాభం? యెద్దుగా యేడాది బతకడం కంటే.. ఆంబోతుగా అర్నెల్లు బతికేది మేలు. థూ" – అని వెంకట్రాముడు వీర్రాజును చూస్తూ నేలపై ఉమ్మేశాడు.

"యెలిక నోట్లో యేనుగు దంతాలు పుట్టని మాట నిజవే. కానీ యానాదోని జాతిలో నీతీ నియమాలుండవనే మాట మాత్రం నిజం గాదు. నీతిమాలినోడు యెవుడనే సంగతిప్పుడు నీకూ తెల్సు, నాకూ తెల్సు. జాతి గొప్పదైతే యేం లాభం? బుద్ధి గూడా గొప్పదిగా వుండాల" – అంటూ వీర్రాజు వేపు అసహ్యంగా చూసి ముందుకు నడిచాడు వెంకట్రాముడు.

**జరిగిన కథ –6:** దేవరకొండ గ్రామంలో ఉన్న యానాది కుటుంబాలు రెండు. ఒకటి వెంకట్రాముడిది, రెండు నర్సయ్యది. వెంకట్రాముడు జాతర జరిగే రోజున మనువుల బండ దగ్గరకి వెళ్ళి గౌరిని భార్యగా వెంట పెట్టుకుని వస్తాడు. గోవిందుడు నాగినిల పెళ్ళి జరిగిపోయింది. పాము కాటు తిన్న భార్యకు సపర్యలు చేస్తున్న వెంకట్రాముడికి ఊళ్ళోని పెద్దల నుంచి వెంటనే భార్యతో కూడ బయలుదేరి రమ్మని కబురు వచ్చింది. పెద్దల సమక్షంలో తన భార్య మొదటి మొగుడు గౌరికి ఇచ్చిన ఓలి, బట్టల ఖర్చు, మిగిలిన అన్ని ఖర్చులు కలిపి నూట పాతిక రూపాయలు తిరిగి అతనికివ్వటానికి ఒప్పుకుని, ఇంటికి వచ్చి డబ్బు తీసుకుని తిరిగి ఊళ్ళోకి వెళ్తాడు వెంకట్రాముడు.

# 8

దేవరకొండ గ్రామానికి పడమటి దిశలో ఊరి పొలిమేరను ఆనుకుని ఒక ఆలయముంది. ఈ దేశంలోని ప్రజాస్వామ్యంలా... ఆ ఆలయం శిథిలావస్థలో



వుంది. ప్రజల సొమ్ము తినమరిగి, తెగబలిసిన రాజకియ నాయకుడిలా .. ఆ గుడి లోపలి భాగంలో ఓ లావుపాటి రాగిమాను వుంది.

ఆ రాగి మాను చుట్టూ ఓ ప్రహరీగోడ వుంది. ఆ గోడ లోపల కూలిపోయిన కొన్ని విగ్రహాలు వున్నాయి. ఆ ఆలయంలోని దేవత పేరు విరూపాక్షమ్మ. ఆ వూరి ప్రజలు ఆ గుడిలోని దేవతైన విరూపాక్షమ్మకు నైవేద్యం పెట్టడం మానేసి... చాలా సంవత్సరాలైపోయింది.

అందుకు కారణం ... ఆ వూళ్లో నాస్తికత్వం అమాంతంగా ప్రబలి పోవడం కాదు 'మానవ సేవే మాధవ సేవ' అనే సూత్రాన్ని వాళ్ళు విశ్వసించడం కాదు. మౌనవ్రతం పూనినట్టు అయిదేళ్ళ కాలంలో ఓ సారైనా పార్లమెంట్‌లో నోరు విప్పని మన-ఎం. పి. ల్లాగే... ఆ దేవత కూడా నోరు మెదపడం పూర్తిగా మానేసి ఎన్నో సంవత్సరాలైపోయింది.

దేవరకొండ గ్రామం చుట్టూ బాగా తిష్ట వేసుకుని గంగమ్మ, నాంచారమ్మ, అంకాలమ్మ, పోతురాజు మొదలైన చిల్లరదేవుళ్ళు ఎ రో నివసిస్తున్నారు. ఆ దేవతలంతా అప్పుడప్పుడూ షుల పైకి పూనకళ్ళు... ఆ గ్రామస్తులను పరామర్శించి పోతుంటారు.

అయితే అందరి దేవుళ్ళా విరూపాక్షమ్మ మనిషి పైకి పూనకం కాదు. మనుషులతో మాట్లాడదు. కారణం ... పూర్వకాలంలో ఎప్పుడో ఒక మహామాంత్రికుడు ఆ దేవతకు నోరు కట్టేశాడని, అందుకే ఆ దేవత మనుషులపై పూని... మాట్లాడ లేకపోతోందని ఆ గ్రామస్థులు కట్టు కథలు చెప్పుకుంటుంటారు.

అంతేకాదు.. యిప్పుడా దేవతకు మళ్ళీ నోరు తెప్పించాలంటే.. చాలా కష్టంతో కూడుకున్న వ్యవహారమని, గొప్ప మహిమలు గల మాంత్రికుడు మాత్రమే యిప్పుడా దేవతకు నోరు తెప్పించగలడని, ఆ వూరి ప్రజల మూఢనమ్మకం. ఆ వూరు అంధ విశ్వాసాలకు పెట్టింది పేరు.

పూనకాల గురించి పల్లెటూరి ప్రజల్లో.. మూఢనమ్మకాలు ముమ్మరంగా 'వున్నాయి. పూనకం వచ్చిన మనిషి అదే పనిగా వూగుతూ, ఆ పని చెయ్యండి ఈ

# సర్పయాగం

ఎని చెయ్యండి పొంగిళ్ళు పెట్టండి అని ఆజ్ఞలు జారీ చేస్తుంటే మిగిలిన వాళ్ళంతా అలాగే తల్లీ అంటూ భక్తితో హామీలు యిచ్చేస్తుంటారు

కానీ పూనకాలు నిజంకాదు అదో భ్రమ వాస్తవికంగా పరిశీలిస్తే పూనకాలు వట్టి భ్రమలేనని తేలిపోతాయి మానసిక బలహీనత వల్ల కొందరు పూనకం వచ్చినట్లు వూగితే మరి కొందరు గౌరవం పొందటానికి పూనకమొచ్చినట్లు నటిస్తారు

ఒక మనిషి ఎంత పనికి మాలిన వాడైనా ఆ మనిషికి దేవుడు పూనకమైతే యిక అతనికి గౌరవం వచ్చేస్తుంది చిత్తశుద్ధి గలవారినే దేవుళ్ళు ఆవహిస్తారని ఆ అమాయకుల నమ్మకం అందుకే పూనకం వచ్చిన వాడిని వూళ్ళో వాళ్ళంతా చాలా గౌరవంగా చూస్తారు ఈ గౌరవం పొందటానికి కొందరు పూనకం వచ్చినట్లు నటిస్తుంటారు

మరో రకం మనుషులున్నారు వీళ్ళు పూజలు చేసేటప్పుడు జాతరలు చేసేటప్పుడు వాటిల్లో పూర్తిగా లీనమైపోయి ఒక రకమైన మానసిక విపరీత స్థితికి చేరుకుంటారు అప్పుడు వీళ్ళు తమను తాము మరచిపోయి పరవశించిపోతారు ఈ స్థితిలో వీళ్ళు తమను దేవత ఆవహిస్తుందనే బలమైన అభిప్రాయంతో వుంటారు

కనుక వీళ్ళు వూగిపోతూ తమను గంగమ్మో అంకాలమ్మో ఆవహించిందని చెబుతుంటారు ఇది ఓ విధమైన మానసిక దౌర్బల్యమే తప్ప నిజంగా దేవుడు పూనడం కాదు ఈ స్థితిలో వున్నప్పుడు వీళ్ళేం మాట్లాడుతారో ఈ స్థితి లోంచి బయటపడ్డాక వీళ్ళకు తెలియదు ఈ మాత్రానికే దేవుడు పూనాడని అనుకుంటే అజ్ఞానమే అవుతుంది

పల్లెటూళ్ళలో కొందరు పెత్తందార్లు ఇలాంటి అమాయకుల మూఢ్యాన్ని డబ్బుగా మార్చుకుంటూ వుంటారు గుడిని బాగు చేయించాలనో జాతర జరిపించాలనో పొంగిళ్ళు పెట్టాలనో ఆ వూళ్ళోని ప్రతి కుటుంబం నుండి చందాలు విదిగా వసూలు చేసి ఆ డబ్బును ఈ పెత్తందార్లు దేవుడి పేరుతో దిగమింగేస్తుంటారు

రాత్రి తొమ్మిది గంటలు దాటుతోంది అది పల్లెటూరు కనుక చాలా మంది అప్పటికే భోజనాలు ముగించుకుని నిద్రలోకి జారుకునే ప్రయత్నాలు చేస్తున్నారు ఊరంతా మాటు మణిగిపోయింది కానీ ఆ వూరి రాముల గుడి వద్ద మాత్రం చాలా మంది గుంపుగా చేరి ఏదో చర్చించుకుంటున్నారు

యింగేవండబ్బా! రావలసినోళ్ళందరూ వొచ్చేసినట్టుండారు యింగ అసలు సంగతి మాట్లాడండి నేను మళ్ళీ కోడిగూసే జావుకే నిద్రలెయ్యాల మొబ్బుతోనే అడ్సులో మడకలు గట్టే పనుండాది నాకు – అన్నాడు శీనయ్య

యింటికో మనిసి లెక్కన అందరూ యీ గుడికాడ సేరుండారు అందరూ నేన్చెప్పేది యినండి మనూళ్ళోని యిరపచ్చమ్మకు (విరూపాక్షమ్మకు) యెప్పుడో పెద్దోళ్ళ కాలంలో మంత్రగాడెవురో నోరు గట్టేసిన సంగతి మీ అందరికీ తెలుసు ఇప్పుడు ఆ తల్లికి నోరు తెప్పించే యేర్పాటు సెయ్యాల – అన్నాడు సారా కొట్టు గురవయ్య

ఆ తల్లికి నోరొస్తే అందరికీ సంతోసవే ఆ నోరు కట్టేసినోడు మావూలు మంత్రగాడు కాదంట యిప్పుడు మనం ఆ నోటి కట్టును యిడిపించాలంటే మనకంత కన్నా బలవయిన మంత్రగాడు కావాల అంత బలవయిన మంత్రగాడు యీ కాలంలో మనకు యాడ దొరకతాడు? – అన్నాడో పెద్దాయన

నేను ఆ మధ్య అయిద్రాబాద్‌కు పోయినప్పుడు అట్టాంటి మంత్రగాన్ని గురించి యల్లే మినిస్టర్‌ను అడిగినాను ఆయన నాకో మంత్రగాని పోవిడి (అచూకీ) సెప్పినాడు – అన్నాడు వీర్రాజు కోతలు కొయ్యడం ప్రారంభిస్తూ

అవునా? ఆ మంత్రగాడు మంచి పనోడేనా? శక్తి పూజలూ అవీ సేసేవోడేనా?

అయిద్రాబాద్ దెగ్గిర అదేదో వొకూళ్ళోని అందరికీ సెరుపులచ్చినం (చేతబడి) జరిగితే యీ మంత్రగాడెళ్ళి ఆ సెరుపు లచ్చినాన్ని ఎటికెలో తిరొగ్గొట్టినాడు యిదే సంగతి యీ మధ్య పేపర్లో పస్టు పేజీలో యడ్‌లైన్లలో పడింది మీరెవురూ పేపర్‌ను సూసుండర్లే – అన్నాడు వీర్రాజు

అయితే ఆ మంత్రగాన్ని మనం ఎలిపిస్తే మనూరికి వొస్తాడంటావా? యిరపచ్చమ్మకు మళ్ళా నోరు తెప్పిస్తాడంటావా? – సందేహంగా అడిగాడు శీనయ్య

ఆ మంత్రగాడు మావూలు మంత్రగాడు కాదు ఎన్నప్పుడే ఆయనొక నేపాల మంత్రగాని దెగ్గిర యెన్నో మంత్రాల్ని విద్యల్ని నేర్చుకున్నాడు అయితే ఆ మంత్రాల్ని ఆయన మంచి పన్లకే వుపయోగిస్తాడు మనం ఎలిపిస్తే ఆయన మనూరికి తప్పని సరిగా వొస్తాడు కానీ దుడ్డు కర్సు శానా అవతాది – అన్నాడు వీర్రాజు

యెంతన్నా కర్సు గానీ దాని గురించి యెన్ని లచ్చలన్నా అయిపోనీ మనకు పని జరిగితే సాలు యిరపచ్చమ్మకు నోరు రావాల్నే గానీ దానికెంత కర్సయితే మాత్రవేమి? – అన్నాడు గుడి వరండాలోని తిన్నెపై కూర్చున్న పాలకొండ నాగరాజు ఆ తిన్నె మీద ఆయన పక్కన మరెవరూ కూర్చోలేదు

ఆ మంత్రగాడు రావడవంటూ జరిగితే యిరపచ్చమ్మ తల్లికి నోరు రాకుండా పోయే కొచ్చినే లేదు మళయాల రాజ్జెంలోని మంత్రగాళ్ళే యీ మంత్రగానికి శానా మరియాదలిస్తారు అసలు ఆయన గానీ తల్సుకుంటే మనుసులను రాళ్ళుగానూ రాళ్ళను మనుసులుగానూ మార్చేస్తాడంట యీ సంగతి నాకు అయిద్రాబాద్లో సెప్పిరి

అయితే ఆ మంత్రగాన్ని మనూరికి ఎలిపించి యిరపచ్చమ్మకు నోరు తెప్పించాల్సిందే కర్సుకు బయపడేది లేదు అంతగా కావాలంటే యింటింటికీ పంపకాలు (చందాలు) యిరవై రూపాయల లెక్కన వొసూలు సేద్దాం – అన్నాడు గురవయ్య

ఆ మాట నువ్వొకడంటే యట్ట? దానికి అందరూ వొప్పుకోవాల గదా అందరూ వొప్పుకుంటేనే యీ పని జరిగేది యింటింటికీ యిరవై రూపాయల సొప్పున యిస్తారో లేదో వొక్కొక్కర్నే అడిగి తెల్సుకోండబ్బా – అన్నాడు నాగరాజు

యిది వొకరి పని కాదు వూళ్ళో అందరికీ సంబంధించిన పని వూరి మంచి కోరి మనం యీ పనికి పూనుకొంటా వుండాం కనుక వొక మంచి గానీ సెడు గానీ కస్టం గానీ నస్టం గానీ అందరూ సవానంగా కలిసే పంచుకోవాల – సామ్యవాదాన్నంతా ఒంట పట్టించుకున్న వాడిలా అన్నాడు వీర్రాజు

యీ పనికి కర్సులు యెక్కువగానే వుంటాయి మనం యీ పనికి మొటుకున్నాక యెవురు గూడా యెనుక తొక్కు తొక్కకూడదు అందుకే అందరూ బాగా యోసించి మీ వుద్దేశాలు సెప్పండి యిరవై రూపాయలిచ్చే దానికి యెవురి కన్నా యిస్టం లేకండా వుంటే యిప్పుడే సెప్పెయ్యండ – అన్నాడు గురవయ్య

ఇంటికో మనిషి చొప్పున ఆ గుడి వరండాలో చేరిన వాళ్ళలో చాలా మందికి ఈ తతంగం ఏ మాత్రమూ యిష్టం లేదు వాళ్ళలో యిరవై రూపాయలు

# సత్ప్రయోగం

చందా యిచ్చుకోలేని వాళ్ళు కూడా వున్నారు అయితే వాళ్ళంతా మౌనం వహించారు తప్ప తమ అభిప్రాయాల్ని నిర్భయంగా బయటపెట్ట లేక పోతున్నారు

అందుకు కారణం తమ అభిప్రాయాలను బయట పెడితే నాగరాజు ఏమనుకుంటాడోనని వాళ్ళందరి బయం నాగరాజు అభిప్రాయంతో ఏకీభవించక పోతే వాళ్ళంతా ఆ వూళ్ళో బ్రతకడం కష్టం ఎందుకంటే వాళ్ళలో చాలా మంది ఆయన భూముల్ని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తూ జీవితం గడుపుతున్నారు వాళ్ళు నాగరాజుతో ఏకీబవించకపోతే ఆ జీవనాధారం కూడా కారిపోతుంది

అంతేగాక మేము యిరవై రూపాయలను యివ్వలేమని చెబితే సాటి కులం మనుషుల ముందు తమ ప్రతిష్ట దెబ్బ తింటుందేమోనని వాళ్ళకు మరో భయం సాటి కులం మనుషుల ముందు చులకనై పోవటం వాళ్ళ కిష్టం లేదు అందుకే యిరవై రూపాయల చందాను యివ్వలేమని వాళ్ళు చెప్పలేకపోయారు

అయ్యా గురవయ్యా! కోడలు మొగబిడ్డను కంటానంటే అత్త వొద్దంటాదా? మనం పదిమందికి పనికొచ్చే పనిని సేస్తా(వంటే యెవురైనా వొద్దంటారా? యీ గుడికాడ సేరుండే అందరికీ యిరవై రూపాయ లిచ్చేందుకు సమ్మత(వే – అందరి అబిప్రాయాలనూ దివ్యదృష్టితో కనుక్కున్న వాడిలా అన్నాడు వీర్రాజు

అందరూ సమ్మతించినట్టే గదా? సరే అయితే నాలుగైదు దినాల్లోపల సొమ్మంతా వొసూలై పోవాల ఆ దుడ్డు వొసూలైపోతే మన(వింక పని మొదులెట్టొచ్చు అందుకని నాలుగైదు దినాల్లోగా యింటికి యిరవై రూపాయలు సొప్పున మన నాగరాజు గారి దెగ్గిర అందురూ యిచ్చెయ్యాల – గురవయ్య అన్నాడు

అది సరే మంత్రగాన్ని తీస్కొనొచ్చేదానికి యెవురు బోతారబ్బా? – శీనయ్య అడిగాడు

యెవురు బోతే యే(వుందిలే యెవురికి తీరికుంటే వోళ్ళు బోతారు అయితే కొంచెం బయట సంగతులన్నీ బాగా తెల్సినోన్ని పంపిస్తే బాగుంటాది వీర్రాజును పంపిద్దాంలే

నేనా? నాకు వీలు పడతాదో లేదో మరి రేపు వారం మద్రాస్ హయికోరుట్లో కొంచెం పనుండాది మనకు తెల్సిన నాయరొకడు నన్ను రమ్మన్నెప్పనాడు నాయర్ కేసొకటి హయికోరుట్లో నడస్తా వుందిలే దాని గురించి వొకిల్‌తో మాట్లాడాల రమ్మన్నాడు సర్లే ఆ కేసు సంగతి మళ్ళి సూసుకుంటాన్లే – అన్నాడు వీర్రాజు అడగ్గానే ఒప్పుకుంటే అంత బాగుండదని

వారం రోజులు గడిచిపోయాయి ఓ రోజు ఉదయం పది గంటలు దాటుతున్న సమయంలో ఇద్దరు వ్యక్తుల్ని వెంటబెట్టుకుని దేవరకొండలోకి ప్రవేశించాడు వీర్రాజు అతని వెంట వచ్చిన ఆ యిద్దరి వ్యక్తుల్లో ఒకడు చాలా బయంకరంగా ఎల్లలు చూస్తే జడుసుకునే లా వున్నాడు అతడి పేరు భైరవస్వామి

అతడు మోకాళ్ళ క్రింది బాగం వరకు ఒక కాషాయి రంగు వస్త్రాన్ని చుట్టుకున్నాడు దుప్పటి లాంటి వెడల్పయిన ఎర్రని శాలువాను ఒంటి చుట్టూ కప్పుకున్నాడు నుదుటిపై సింధూరం నామం పెట్టుకున్నాడు అతడి తల వెంట్రుకలు జిమ్మరించుకుని తాటి పీచులా వున్నాయి లావుపాటి ఉగ్ర మీసాలున్నాయి

అతడి ఎడం చేతి మణికట్టుకు ఓ పెద్ద కంకణముంది కుడిచేతిలో పసుపు కుంకుమలు రాయబడిన నల్లటి బెత్తముంది సపోటాకాయలంతటి సైజున్న రుద్రాక్షలు గల మాల అతడి మెడలో వ్రేలాడుతోంది అతడి చెవులకు సన్నని బంగారు పోగులున్నాయి


భైరవస్వామితో పాటు వచ్చిన వాడు అతని శిష్యుడు పేరు వీరాస్వామి అతడు గళ్ళలుంగి కట్టుకున్నాడు వొంటిపై నల్లని బనియన్ వేసుకున్నాడు అతడి మెడలో తాయెత్తు వ్రేలాడుతోంది అతడి ఎడం చేతికి కడిమి వుంది తన నెత్తి మీద ఏదో చిన్నమూట పెట్టుకున్నాడు వీరాస్వామి


భైరవస్వామినీ వీరాస్వామినీ వెంటబెట్టుకుని వీర్రాజు వూళ్ళోని ఆ రాములు గుడి వద్దకు వచ్చేసరికే అతడు మంత్రగాడిని తీసుకొస్తున్నాడనే విషయం వూరంతా విద్యుత్తులా అల్లుకుపోయింది మంత్రగాన్ని చూడడానికి అప్పుడే వూళ్ళో వుండే జనమంతా వచ్చి గుడి వద్ద గుంపు చేరిపోయారు

భైరవస్వామి యొక్క ఆ బయానకమయిన రూపాన్ని చూడగానే బడిఎల్లలు జడుసుకుని దూరంగా పరుగుతీశారు ఆడవాళ్ళంతా అతడి వేపు బెదురు బెదురుగా చూశారు అప్పటికే గురవయ్య శీనయ్య మొదలైన పెద్దలందరూ గుడి వద్ద కొచ్చి భైరవస్వామికి నమస్కారాలు చేశారు ప్రతి నమస్కారంగా ఆయన తల కొద్దిగా వంచాడు

వీరే భయిరవసా(వి గారు పెక్కా(స (ప్రసిద్ధి) గాంచిన మాంత్రికులు ఎసాచులూ దయ్యాలూ వీరు పిలిస్తే పలకతాయి మంత్రిస్తే మానులు గూడా మనుషులు మాదిరిగా నడస్తాయి మనం ఎలవగానే యెన్నో పనులున్నా మన మీద దయతల్చి మనూరు కొచ్చినారు – అంటూ వీర్రాజు భైరవస్వామిని అందరికీ పరిచయం చేశాడు

ఆ గుంపులో చివరగా వున్న వెంకట్రాముడు మెల్లగా భైరవస్వామి దగ్గరి కొచ్చి నిలబడి పరిశీలనగా చూశాడు వెంటనే భైరవస్వామి దగ్గరి నుండి సారా వాసన గుప్పున వచ్చింది వెంకట్రాముడికి దయ్యాల్నీ దేవుళ్నీ మంత్రాల్నీ మహిమల్నీ నమ్మే అలవాటు లేని అతడికి భైరవస్వామి మీద పెద్ద అనుమానం



వచ్చింది

మళయాల మంత్రగాళ్ళే యీయనకు సలాములు సేస్తారంట - ఆశ్చర్యపోయింది ఒకామె

దెయ్యం బట్టిన మనిసిని యీయన దగ్గరకు తీస్కొనిబోతే సాలంట యెంత మొండి దెయ్యమైనా మనిసిని యిడ్సేసి పుడాయిస్తాదంట - బుగ్గ నొక్కుకుంది ఒకామె

సూస్తా వుంటనే తెలస్తా వుంది యీ మనిస యెంత గెట్టి మంత్రగాడో - మనస్తత్వ శాస్త్రాన్ని సమగ్రంగా చదివిన దానిలా అంది మరోకామె

అయితే మన యిరపచ్చమ్మకు నోటి కట్టు వూడిపోయి మాట లొచ్చేది కాయంవన్న మాట

పూజలిప్పుడు మొదులు పెడ్తాడంట?

రేపు తెల్లారి రావుకాలం పొయినాకంట

ఆ పక్క నుండే ఎల్లొడెవురంట?

యీ మంత్రగానికి పని మనిసంట

యేవూరంట?

శానా దూరంవంట దచ్చిన రాజ్జెంలో అయిద్రాబాద్ కాడ యెందో వూరంట

ఆ నెత్తి మీది మూట యెందంట?

యేవో మనకెట్ట తెల్సు? మంత్రాలకు సంబంధించిన కొరముట్లు (వస్తువులు) దాన్లో వుండొచ్చు

రాములు గుడి ముందు గుమికూడి వున్న అమ్మలక్కలంతా గుసగుసలాడుకుంటూ తొక్కుకుంటూ తోసుకుంటూ ఎగబడి చూడసాగారు ఆడవాళ్ళ గుంపులో జారిపోయిన పైట కొంగును కూడా పట్టించుకోకుండా ఎగబడి చూస్తున్న చిల్లరకొట్టు సీత వేపు భైరవస్వామిగారు అర్థ నిమీలిత నేత్రాలతో చూడసాగారు

మా యింటికి దయసెయ్యండి సాంవి పయానంలో తంవరు అల్సిపోయుంటారు యింటికొచ్చి అలుపు తీర్చుకోండి - అన్నాడు పాలకొండ నాగరాజు కొంచెం ముందు కొచ్చి

భైరవస్వామి బదులు మాట్లాడకుండా తన శిష్యుడి వేపు ఓ చూపు చూశాడు


మా గురువుగారు నిమ్మకాయ కోస శక్తి పూజ చేసిన తరువాతే ఎవరింటికైనా వచ్చేది కనుక యిప్పుడు శక్తి పూజ చెయ్యాలి ఎవరి దగ్గరైనా చిన్న చాకు వుంటే యివ్వండి - అన్నాడు వీరాస్వామి అతడలా అనగానే శీనయ్య తన మొలత్రాటికి కట్టుకున్న చాకును తీసి వీరాస్వామికి యిచ్చాడు

వీరాస్వామి ఆ చాకును భైరవస్వామికి అందివ్వబోయాడు అయితే ఆ చాకు చేతిలోంచి జారి పడిపోయింది నేలపై పడిన దానిని అందుకునేందుకు వీరాస్వామి వంగబోయాడు ఇంతలో హూ- అంటూ హూంకరించి భైరవస్వామి దూరంగా వెళ్ళమన్నట్టు చేతో సైగ చెయ్యడంతో వీరాస్వామి దూరంగా జరిగాడు

తన భుజానికి తగిలించుకున్న ఓ సంచిలోంచి భైరవస్వామి ఓ వస్తువును బయటకు తీశాడు అది అతడి పిడికిలికి సరిపోయింది ఆ వస్తువును పిడికిట్లో గట్టిగా పట్టుకుని మెల్లగా వంగి నేల మీది చాకు వద్దకు తన పిడికిలిని పోనిచ్చాడు భైరవస్వామి హఠాత్తుగా ఆ చాకు దానంతకదే ప్రాణం వున్న జీవిలా కదిలి అతడి పిడికిలికి అతుక్కుపోయింది

ఆ తతంగాన్ని కన్నార్పకుండా చూస్తున్న జనం మేక తోదేలు గొంతును కొరికే దృశ్యం చూసిన వాళ్ళలా చాలా ఆశ్చర్యపోయారు ఓవో అహ అంటూ ఆడవాళ్ళంతా అర్జెంటుగా ముక్కులపై వేళ్ళేసుకున్నారు

కనీసం హైస్కూల్లో సైన్సును చదువుకున్న వాడెవడైనా ఆ అమాయకుల గుంపులో వున్నట్లయితే భైరవస్వామి యిప్పుడు తన పిడికిట్లో పట్టుకున్నది అయస్కాంతమనీ ఆ చాకు యినుముతో చెయ్యబడినది గనుక అతడి పిడికిట్లోని అయస్కాంతానికి అతుక్కుపోయిందని సులభంగా గ్రహించగలిగేవాడు



# డాక్టర్ సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

టి జె ఆర్ - ఆర్ పాడు

నాకు షైమోసిస్ ఉంది అంటే లింగం చివరి బాగంలోని తోలు వెనక్కి రావటంలేదు మీరు చిన్న శస్త్రచికిత్స చాలన్నారు ఎవరి దగ్గర చేయించుకోవాలి?

**శస్త్రచికిత్స చేసేవారందరూ ఈ లక్షణానికి ఆపరేషన్ చేస్తారు దీనికి పెద్ద ఆపరేషన్ థియేటర్ అవసరంలేదు**

జి వి ఎస్ ఆర్ కడప

నాకు మూత్రం సరిగా రాని కారణంగా మూడుసార్లు డైలటేషన్ చేయించుకున్నాను మరల ఇప్పుడు దార సన్నగా వస్తున్నది మరల డైలటేషన్ చేయించుకోవచ్చునా? ఇలా ఎన్నిసార్లు చేయించుకున్నా పర్వాలేదా? నేను వివాహం చేసుకోవచ్చా? నా వయస్సు 23 సంవత్సరములు రక్తము మూత్రాలలో ఏమి తేడా లేదు వి డి ఆర్ ఎల్ టెస్టు నెగటివ్‌గా వచ్చింది

**శస్త్రచికిత్స నిపుణులు చెప్పిన ప్రకారం అప్పుడప్పుడూ డైలటేషన్ చేయించుకోవటం మంచిది**

**వివాహానికి ఇది ఆటంకం కాకూడదు అంటే పిల్లలను కనటానికి ఇది ఆటంకం కాదు ఇహ నైతికంగా ఆలోచించి కాబోయే బార్యతో ఈ విషయం ముందుగా తెలియజేసి వివాహం చేసుకోవటం మంచిది**

ఎ ఎస్ ఎ – బీమవరం

బుడ ఉన్నవాళ్ళు ఎక్సర్‌సైజు చెయ్యవచ్చా? ఇది తగ్గాలంటే ఏమందు వాడాలి?

**తప్పకుండా – అలా చెయ్యటానికి అవరోదం లేకపోతే – చెయ్యవచ్చును**

**హైడ్రోసీల్‌కి శస్త్ర చికిత్స ఉత్తమం**

ఎస్ ఎమ్ ఎ – నల్గొండ

నా వయస్సు 30 సంవత్సరములు మాది మేనరికం ముగ్గురు ఎల్లలు 5 సంవత్సరముల క్రితం ట్యూబెక్టమి ఆపరేషన్ చేయించు కున్నాను 84లో గుండె నెప్పి వస్తే మందులు వాడాను పలితము కన్పించ లేదు చెస్ట్ స్పెషలిస్టుకి చూపిస్తే బ్రెస్ట్ కాన్సర్ అని కుడి స్తనం ఆపరేషన్ చేసారు 85వ సంవత్సరములో కడుపులో నెప్పి రావటం వల్ల కడుపు దగ్గర ఆపరేషన్ చేసి నెల నెల మెన్సస్ కాదని చెప్పారు ఇప్పుడు నడుములో విపరీతమైన నొప్పితో బాదపడు తున్నాను దినివలన మా దాంపత్య జీవితానికి ఏమైనా ప్రమాదమా?

**నడుము నెప్పికి కారణం ఆర్థోపీడిక్ వైద్యులు పరీక్ష చేసి నిర్ణయం చేస్తారు నడుము నెప్పి ఉన్నంత మాత్రాన ధాంపత్య జీవితానికి ఆటంక మేమీ లేదు గర్భ సంచి ఆపరేషన్ చేసిన డాక్టర్‌ని బ్రెస్ట్ కేన్సర్‌కి చికిత్స చేసిన డాక్టర్‌ని తప్పకుండా వెంటనే కలవండి** □

# సర్పయాగం

బజానికి తగిలించుకున్న ఆ సంచి లోంచి ఓ నిమ్మకాయను వెలుపలికి తీశాడు భైరవస్వామి కన్ను ఆర్పితే ఏ మహత్తర సంఘటన తప్పిపోతుందో అన్నట్టుగా అందరూ అదే పనిగా భైరవస్వామి వైపే చూస్తున్నారు

కుడిచేత్తో చాకునూ ఎడంచేత్తో నిమ్మకాయనూ పట్టుకుని తన చుట్టూ నిలబడి వున్న మగాళ్ళందరి వేపూ చూసి ఆ గుంపులోని మల్లయ్యను ఇలారా అన్నట్టు భైరవస్వామి తన కళ్ళతో సైగ చేశాడు కాని మల్లయ్య ముందుకు రాకుండా బయంతో రెండడుగులు వెనక్కు వేశాడు

ఎందుకయ్యా అలాబయపడిపోతావు? నీకేమి కాదులే గురువుగారి చేతిలోని నిమ్మకాయను తీసుకుని నాల్గు ముక్కలుగా కొయ్యి అని వీరాస్వామి ధైర్యం చెప్పడంతో మల్లయ్య ముందుకొచ్చి భైరవస్వామి చేతిలోని నిమ్మకాయనూ చాకునూ తన చేతుల్లోకి తీసుకున్నాడు

ఊ కానీ అన్నట్టుగా మల్లయ్యవేపు చూశాడు భైరవస్వామి వెంటనే మల్లయ్య ఆ నిమ్మకాయను చాకుతో కొయ్యసాగాడు అంతే మల్లయ్య చేతులు ఎర్రని ద్రవంతో తడిసిపోయాయి అయ్యో నెత్తురు నెత్తురు అంటూ మల్లయ్య గట్టిగా అరిచాడు అతడి చేతులు వణుకుతున్నాయి

అవును నెత్తురే అనుమానంలేదు

నిమ్మకాయలోంచి నెత్తురు రావడం యిదెందో శానా యిచిత్రంగా వుందే

అది ఆయన మంత్రాల మహిమ

మంత్రగాడు శానా గెట్టోడే అంటూ ఒకాయన అప్పుడే యోగ్యతా పత్రం కూడా యిచ్చేశాడు

పల్లంలోకి ప్రవహించవలసిన నీళ్ళు పల్లంలోంచి మిట్ట బాగానికి ప్రవహిస్తుండటం చూసిన వాళ్ళలా నిమ్మకాయలోంచి ఎర్రటి ద్రవం రావడం చూసి అందరూ అవాక్కైపోయారు కొంతమంది ఈగలు దూరేలా నోళ్ళు వెళ్ళబెట్టుకుని అలాగే శిలా ప్రతిమల్లా నిలబడిపోయారు

సిరంజి ద్వారా ఎర్ర సిరాను లోపలికి ఎక్కించిన నిమ్మకాయను కోసినట్లయితే అందులోంచి నిమ్మరసానికి బదులు ఎర్రటి ద్రవం వస్తుందని అది కేవలం చిన్న కిటుకేగాని మంత్రాలూ మహిమలూ కావని ఏమాత్రం ప్రపంచజ్ఞానం తెలిసిన వాడైనా సులభంగా గ్రహించగలడు

మల్లయ్య చేతిలోని నిమ్మకాయ ముక్కల్ని అందుకుని నాలుగు దిక్కులకూ ఒక్కో ముక్కను విసరి పారేశాడు భైరవస్వామి తర్వాత ఏవో మంత్రాల్ని చదువుతున్నట్లుగా కాసేపు నోట్లోనే గొనుక్కున్నాడు ఇక అయిపోయింది అన్నట్టు శిష్యుడి వేపు చూశాడు భైరవస్వామి

గురువుగారు శక్తి చెయ్యడం అయిపోయింది యిక పదండి అందరివేపు చూస్తూ అన్నాడు వీరాస్వామి

అందరూ దూరంగా పోండి ఆడంగులకు యేం వొచ్చిందో యిరగబడి సూస్తా వుండారే యీడేవన్నా జంగాలపల్లి జాతర జరగతా వుందా యట్ట? దూరంగా బోతారా మెట్లతో కొట్టాల్నా? యేం జరిగినా యీ ఆడంగుల్నిపట్టేదానికి సాద్దిపడదబ్బా అంటూ ఆడవాళ్ళ గుంపుపై విరుచుకుపడ్డాడు శీనయ్య

అక్కడి నుండి అందరూ నడకసాగించారు భైరవస్వామికి వీరాస్వామికి నాగరాజు యింట్లోనే బస ఏర్పాటు చెయ్యబడింది

గుంపు చివర నడుస్తున్న వెంకట్రాముడికి భైరవస్వామిపై నమ్మకం కలగకపోయినా అతడు యిందాకా చేసిన చిట్కాలు ఆశ్చర్యాన్ని కల్గించింది ఆ చిట్కాల వివరాలు తెలియక పోయినా తనకేదో గొప్ప శక్తి వుందని అందర్ని నమ్మించడానికే భైరవస్వామి ఆ చిట్కాలు చేశాడని వెంకట్రాముడి అనుమానం

(ఇంకా ఉంది)

# విచిత్ర యధార్థ గాథలు —పులిగడ్డ విశ్వనాథరావు

# అద్భుత శస్త్ర చికిత్సకుడు

అతడు సర్జన్ కాదు డాక్టరు కూడా కాదు పోనీ చదువుకున్నవాడా అంటే అతడు నామ మాత్రంగా అనగా నాలుగవ తరగతి వరకే చదువుకున్నాడు కాని అతడు శస్త్ర చికిత్స చేసి క్యాన్సర్ ట్యూమర్ వ్యాధులు తీవ్ర కళ్ళ రోగాలను నయం చేసేవాడు శస్త్ర చికిత్స చేసిన చోట రక్తం చిమ్మేది కాదు అది పుండుగా కాని గాయంగా కాని మారకుండా దాని మానాన్ని అదే మానిపోయేది చిత్రమేమిటంటే అతడు ఈ శస్త్ర చికిత్సలు మామూలు పండ్లు కూరగాయలు కోసే చాకుతో చేసేవాడు

వైద్య శాస్త్రజ్ఞులు ఇతర శాస్త్రజ్ఞులు అతడు శస్త్ర చికిత్స చేస్తున్నప్పుడు నిరీక్షించారు శస్త్ర చికిత్స చేయించుకున్న రోగులను తనిఖీ చేశారు ఆధునిక యంత్ర సాదనాలను వాడి అతడి శస్త్ర చికిత్సను నిశితంగా అద్యయనం చేశారు వీడియోలు తీశారు కాని అతడు ఎటువంటి సాంకేతిక పరికరాలు మందులు స్పృహ తప్పించే సాదనాలు వాడకుండా కుట్లు కూడా వేయకుండా ఎలా శస్త్ర చికిత్స చేయగలిగేవాడో అర్థం చేసుకోలేక పోయారు అతడు రోగులను హిప్నటైజ్ చేయడం లేదని కూడా ధృవపరుచుకున్నారు

ఈ అద్భుత శస్త్ర చికిత్సకుడి పేరు అరిగో అతడు రైతుబిడ్డ బ్రాజిల్‌లో సుమారు 50 ఏళ్ళ క్రితం కొంగోన్ హాస్ అనే పట్నంలో ఉండేవాడు

అరిగో శస్త్ర చికిత్సా పద్ధతిని అధ్యయనం చేసే బృందంలో డా హెన్రీ అంద్రీ జా పుహారిచ్ అనే అమెరికన్ వైద్య శాస్త్రజ్ఞుడు ఉన్నాడు అతడి మోచేతిలో ట్యూమర్ ఉండేది దాన్ని తొలగించమని అతడు అరిగోను కోరగా అరిగో తన దగ్గరగా ఉన్న రోగులలో ఒక రోగి వద్ద నుంచి చిన్న చాకు తీసుకుని నిలుచున్న పాళంగా పుహారిచ్ మోచేతిపై చిన్న గాటు పెట్టి ఐదు క్షణాలలో ట్యూమర్‌ను బైటకు తీసి అతడి చేతిలో పెట్టాడు గాటుపై అరిగో ఏ మందూ పూయలేదు కుట్లు వేయలేదు పుహారిచ్ కూడా చూద్దాం ఏమవుతుందో అని గాటుపై కనీసం క్రిమి నిరోదక మందును కూడా పూయలేదు గాటు దాని మానాన అదే మానిపోయింది

ఈ విచిత్ర చికిత్సకుడు రోగ నిర్ధారణ చేసి మందుల జాబితా కూడ రాసి ఇచ్చేవాడు అతడికి జర్మన్ బాషరాదు కాని రోగి జర్మన్‌లో మాట్లాడితే జర్మన్‌లోనే బదులు చెప్పేవాడు శాస్త్రజ్ఞుల అద్యాయన బృందం అరిగో రోగ నిర్ధారణ పద్ధతిని అద్యయనం చేసింది అతడు చేసిన విధానాలను రోగుల వైద్య రికార్డులతో పోలిస్తే 95 శాతం రోగుల విషయంలో అవి ఖచ్చితంగా ఉన్నట్లు తేలింది

మీ రోగ విదానం ఇంత సరిగ్గా వుండటానికి కారణం ఏమిటి? అని అరిగోని ప్రశ్నించగా ఏం లేదు నా చెవిలో డా ఫ్రిజ్ ఏది చెబితే అదే వత్తి వేస్తాను అని బదులు చెప్పాడు మరి ఈ డా ఫ్రిజ్ ఎవరు?

డా ఎడాల్ఫ్ ఫ్రిజ్ జర్మన్ దేశస్థుడట అతడు మొదటి ప్రపంచ యుద్ధంలో చనిపోయాడు అతడు అరిగోకి కలలో కనబడి నీకు తోటి మానవుల యందు దయాభిమానాలు ఉన్నాయి కాబట్టి నేను పూర్తి చేయలేకపోయిన పనిని నువ్వు పూర్తి చేయాలి అని ఆదేశించాడట

అరిగో అక్టోబర్ 18 1918 తేదిన జన్మించాడు అతడికి పాతికేళ్ళ వయస్సులో వివాహం జరిగింది అతడు ముందు వ్యవసాయం చేసేవాడు కాని తర్వాత ఆ వృత్తి విడిచిపెట్టి దగ్గరగా ఉన్న ఇనుప గనిలో పని చేస్తూ అక్కడ కార్మికుల సంఘానికి అధ్యక్షుడయ్యాడు ఒకసారి అతడి నాయకత్వంలో సమ్మె జరిగింది యజమానులకు కోపం వచ్చి అతణ్ని ఉద్యోగంలోంచి తీసివేశారు నిరుద్యోగి అయిన అరిగో సారాయి అంగడి పెట్టుకుని జీవితం వెళ్ళబుచ్చసాగాడు అప్పుడే అతడికి కలలో ఆపరేషన్ థియేటర్‌లో లావుపాటి బట్టతలాయన కనబడ్డాడు తర్వాత అతడికి తరచు ఈ కల రాసాగింది త్వరలోనే ఆ లావుపాటాయన తాను డా ఫ్రిజ్‌నని అరిగోకి తెలియజేసి తాను అసంపూర్ణంగా వదిలివేసిన పనిని పూర్తి చేయమని ఆదేశించాడు

ఒక రోజు ఎన్నికల సందర్భంలో బిట్టెన్ కోర్ట్ అనే ఆయన కొంగోన్‌హాస్ వచ్చాడు అతడు బ్రాజిల్ సెనేట్ సభ్యుడు అతడికి ఊపిరి తిత్తులో కాన్సర్ ఉండేది అరిగో కార్మిక నాయకుడిగా పలుకుబడి గల వాడు కాబట్టి అతణ్ని బిట్టెన్ కోర్ట్ పొరుగూరు ఐన



పండ్లు కోసే కత్తితో శస్త్ర చికిత్స చేస్తున్న అరిగో

బెల్‌హారిజోంట్‌లో ఏర్పాటు చెయబోయే ఎన్నికల సభకు కార్మికులను తీసుకురావలసిందని కోరాడు అరిగో కార్మికులతో సహా వెళ్లాడు కాని సభ వాయిదా పడింది బిట్టెన్ కోర్ట్ అరిగో అక్కడ ఒక హోటల్లో బస చేశారు

ఆ రాత్రి బిట్టెన్‌కోర్ట్ బాదతో పడక మీద దొర్లుతూండగా తలుపు తెరుచుకుని అరిగో వచ్చాడు అతడి చేతిలో మంగలి కత్తి ఉంది అతడు జర్మన్ యాసతో ఆపరేషను చేయాలని అన్నాడు వెంటనే బిట్టెన్ కోర్ట్ తెలివి తప్పాడు

పై వారమే ప్రారంభం!

సుప్రసిద్ధ రచయిత్రి

రావినూతల సువర్ణా కన్నన్

కొత్త సీరియల్ నవల

# కరిగిన శిల

త్వరలో ప్రారంభం!

ప్రఖ్యాత రచయిత

డా. కొత్త రవీంద్రబాబు

సరికొత్త సీరియల్

# సంకెళ్ళు వరికి ?

తెలివి వచ్చాక అతడి శరీరంపై శస్త్ర చికిత్సవలన కలిగిన గాటు ఉంది అతడువెంటనే బ్రాజిల్ రాజదాని రియోదె జనీరోకి వెళ్ళి తన డాక్టరుకి తాను అపరేషను చేయించుకున్నట్టుచెప్పాడు డాక్టర్ ఎక్స్‌రే తీసి సంతోషంతో ఆపరేషను విజయవంత మైందని వెల్లడించాడు అరిగోకి మాత్రం తాను ఆపరేషను చేసినట్టు గుర్తులేదట

ఒకసారి అరిగో బార్యతో సహా గర్భకోశ క్యాన్సర్‌తో చనిపోతున్న ఒక స్త్రీని చూడటానికి వెళ్లాడు ఆమె వారి పరిచయస్థురాలు అరిగో ఏదో పూనకం వచ్చినట్టు వంటింట్లోంచి పెద్ద కత్తి తీసుకు వచ్చి ఆ స్త్రీకి అపరేషను చేసి ట్యూమర్‌ను బైటకు తీసేశాడు డాక్టరు వచ్చి తనిఖీ చేయగా రోగిణికి రక్తస్రావం కలుగలేదని తేలింది ఆమె క్రమంగా కోలుకుని ఆరోగ్యవంతురాలైంది ఈ సంఘటనతో అరిగో పేరు పట్నమంతా మారుమ్రోగింది ఆ తర్వాత రోగులు తండోపతండాలుగా అరిగో ఇంటికి రాసారు అతడు రోజుకు దాదాపు 300 మంది రోగులకు చికిత్స చేసేవాడు ఐతే అతడు ప్రతిఫలంగా రుసుముకాని కానుకలు కాని స్వీకరించినట్టు సాక్ష్యాదారాలు లేవు చికిత్స చేస్తున్నప్పుడు తాను ఏమి చేస్తున్నది అరిగోకి తెలిసేది కాదు

ఒకసారి ఉదర క్యాన్సర్ బక్కచిక్కిన ఒక స్త్రీ అరిగో వద్దకు వచ్చింది ఆమెకు ఇది వరకు అనేక అపరేషన్లు జరిగాయి డాక్టర్లు ఆమె రెండు నెలల కంటే ఎక్కువ బ్రతకదనే నిర్ణయానికి వచ్చారు ఆమె శరీర బరువు 32 కిలోలు మాత్రమే మిగిలింది అరిగో ఏదో ప్రిస్క్రిప్షను రాసి ఇచ్చాడు దాంట్లో రాసిన మందుల పేర్లు అత్యాదునికమైనవి సరి అయినవీ ఎటొచ్చి వాటి మోతాదులను మాత్రం అరిగో రెట్టించి సిఫారసు చేశాడు అరిగో విచిత్ర చికిత్సా విదానం గురించి తెలుసు కాబట్టి ఆమె మందులు పుచ్చుకుంది ఆరు వారాలలో ఆమె బరువు పెరిగి సామాన్యమైంది రెండవసారి అరిగో

## విచిత్ర యధార్థ గాథలు

రెండు ప్రిస్క్రిప్షన్ రాసి ఇచ్చాడు మూడవసారి మరో వ్యాదికి ఆపరేషన్ చేయించుకోమన్నాడు ఆ ఆపరేషను మరో సర్జన్ చేశాడు ఈ ఆపరేషను చేస్తున్నప్పుడు సర్జన్‌కు ఆమె కడుపులో ఏ క్యాన్సర్ అవశేషాలు కనబడలేదు పదకొండు నెలల తర్వాత ఆమెకు పూర్తిగా నయం అయింది

బ్రాజిల్ క్రైస్తవ మతాదికారులు పూనకాలన్నా దెయ్యాలన్నా మండి పడేవారు అరిగో ప్రాక్టీసు మాని వేయాలని వారు తీర్మానించారు దీనికి తోడు వైద్యశాస్త్ర సంఘాలు అరిగో చట్ట విరుద్ధమైన ప్రాక్టీసు చేస్తున్నట్టు కోర్టులో దావా వేశాయి కోర్టు అరిగోకి 15 నెలల కారాగార శిక్ష విదించింది పై కోర్టు మాత్రం సత్ప్రవర్తన హామీపై విడిచి పెట్టింది కాని అతడు ప్రాక్టీసు చేయడానికి వీలు లేదని ఆదేశించింది ఐనా అరిగో ఉండబట్టలేక చికిత్స చేసేవాడు పోలీసులు కూడా చూసీ చూడనట్టు ఊరుకునేవారు అరిగో చికిత్స చేస్తుండగా బ్రాజిల్ అధ్యక్షుడు క్యూబిషెక్ స్వయంగా చూసి అతడి యందు నమ్మకం కుదిరి ప్రాక్టీసు చేసుకునేందుకు వీలుగా రక్షణ కల్పించారు

1961లో క్యూబిషెక్ హయాం ముగిసింది దాంతో మతాధికారులు వైద్య శాస్త్ర సంఘాలు మరల అరిగో పని పట్టించాలని నిర్ణయించి కోర్టులో

> **జీవితం**
>
> ఉలి దెబ్బలు తింటేనే
> శిల శిల్పమౌతుంది
> విధి లీలలకు తట్టుకుంటేనే
> జీవితం రసవంతమౌతుంది
>
> —పి. వి. నరసింహదాస్

అతడు చేతపడులు చేస్తున్నట్టు దావా వేశాయి కోర్టు అరిగోకి 16 నెలల శిక్ష విదించింది

కారాగారంలో అరిగో తోటి ఖైదిలకు బైట నుంచి వచ్చిన రోగులకు చికిత్స చేసేవాడు ఇదివరకు అరిగో చికిత్సావిదానాన్ని పరిశోదించిన డా॥ పుహరిచ్ ఇది తెలుసుకుని బ్రాజిల్ ప్రదానన్యాయమూర్తి పెలిప్ ఇమేసిని అరిగో నేరాన్ని క్షమా బావంతో విచారించమని వేడుకున్నాడు ఇమేసి స్వయంగా కారాగారానికి వచ్చి అరిగో మామూలు కత్తెరతో ఒక స్త్రీ కంటి పువ్వులను నొప్పి లేకుండా తొలగించడం గమనించాడు ఆయనకు అరిగో అద్భుత శక్తుల పట్ల నమ్మకం కుదిరింది ఐతే ఆయన శిక్షావ్యవధిని కొద్ది నెలలు మాత్రం తగ్గించగలిగాడు నవంబర్ 1965 తేదిన అరిగో విడుదలయాడు విడుదలయాక అరిగో నిరాఘాటంగా ప్రాక్టీసు సాగించాడు జనవరి 1971లో అతడు ఒక కారు దుర్ఘటనలో కన్నుమూశాడు ఆ విదంగా ఈ అద్భుత వ్యక్తి జీవితం ముగిసింది

ఈ సి జి ఈ ఈ సి ఎక్స్‌రే మైక్రోస్కోప్ కేమెరా బ్లడ్ టైపింగ్ అక్విప్‌మెంట్ బ్యాక్టీరియాలజికల్ స్లయిడ్స్ మొదలగు అత్యాధునిక యంత్రాల సహాయంతో అరిగో చికిత్సా విదానాలను అతడు చికిత్స చేసిన రోగులను శాస్త్రజ్ఞులు విస్తృతంగా నిశితంగా పరిశోదించారు వీడియోలు తీసి పరిశీలించారు కాని ఏ నిర్ణయానికి రాలేకపోయారు ఐతే శస్త్ర చికిత్స చేస్తున్నప్పుడు అరిగో ముఖకవళికలు పూర్తిగా మారిపోతాయని అతడు ఎప్పైపు చూస్తున్నా అతడి వేళ్ళు మాత్రం అద్భుత నైపుణ్యంతో తీవ్ర గతిలో పని చేస్తాయని అతను పెట్టిన గాట్లు వాటి మానాన్ని అవే అంటుకు పోతాయని అతడు చేసిన శస్త్ర చికిత్సలు ఆరితేరిన శస్త్ర చికిత్సకులు సైతం చేయలేరని వారు వెల్లడించారు

అరిగోలాంటి చికిత్సకుడు చాలా చాలా అరుదని మనం గుర్తు ఉంచుకోవాలి □

# ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయం,

## హైదరాబాద్

## ప్రవేశ నోటిఫికేషన్

## B.A, B.Com & B.Sc. కోర్సులు 1986-87.

(1) ఎవరైతే ఇంటర్మీడియెట్ పరీక్ష లేక దానికి సరి సమానమైనది పాసైన వారందరి నుండి, వయస్సు నియమము లేకుండా మరియు (2) 1984 మరియు 1985 (ఎవరైతే ఆ సరైన సంవత్సరంలో ప్రవేశము ఏదో ఒక కారణంచే పొందలేక పోయినవో) మరియు AP ఓపెన్ యూనివర్సిటీచే నిర్వహింపబడిన అర్హత టెస్ట్ పాసైన అభ్యర్థులనుండి, నేరుగా BA, BCom మరియు BSc కోర్సులలోనికి ప్రవేశించుటకు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విశ్వవిద్యాలయము దరఖాస్తులు కోరుచున్నది త్వరలో 1986 మే లో అర్హత టెస్టుకు హాజరైన అభ్యర్థుల ఫలితాలు వారికి వ్యక్తిగతముగా తెలియజేయబడును

మోడ్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్ విశ్వవిద్యాలయం ముద్రించిన మెటీరియల్ (విశ్వవిద్యాలయముచే తయారుచేయబడినది) సరఫరాచేస్తూ, బహు-మీడియా విధానము అవలంభించును అనగా రేడియో పాఠములను ప్రసారముచేయుట, ఆడియో కేసెట్లు లభించునట్లు చేయుటవలన, మరియు వీడియో పాఠములు, మరియు ఆదివారములలో కాంటాక్టు మరియు కౌన్సలింగ్ కార్యక్రమములు ఏర్పాటుచేయుటవలన, మరియు అధ్యయనా కేంద్రములవద్ద ఇతర రోజులలో సాయంకాలములలో ఆఫీసులకు, ఫ్యాక్టరీలకు పోవువారికి వీలు కల్పించునట్లుగా, గృహిణులు మొదలగువారికి ఏర్పాటుచేయబడినది అభ్యర్థులు ఈ దిగువ సూచించిన విధంగా అధ్యయనా కేంద్రముల (Study Centres)లో రాష్ట్రములోని ప్రతి జిల్లాలో ఉన్నదానిలో, మరియు జంటనగరాలైన హైదరాబాద్ మరియు సికింద్రాబాద్‌లలో ప్రవేశపెట్టబడుదురు

<u>కేంద్రముల జాబితా</u>

A <u>జంటనగరాలు</u> (హైదరాబాద్ & సికింద్రాబాద్)

1 గవర్నమెంట్ సిటీకాలేజ్, 2 ప్రగతి మహావిద్యాలయ కాలేజ్, 3 సర్దార్ పటేల్ కాలేజ్ 4 రైల్వే డిగ్రీ కాలేజ్ 5 డి బి పి ఎస్ డిగ్రీకాలేజ్ (కీస్ హైస్కూల్ ఆవరణలో), 6 గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ బేగంపేట, 7 న్యూ గవర్నమెంట్ డిగ్రీకాలేజ్, ఖైరతాబాద్ మరియు 8 గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, కాచిగూడ

B <u>జిల్లాలు</u>

9 ఆదిలాబాద్ 10 సిర్పూర్‌కాగజ్‌నగర్ (ఆదిలాబాద్ జిల్లా), 11 అనంతపూర్, 12 హిందూపూర్ (అనంతపూర్ జిల్లా), 13 కడప 14 ఏలూరు, 15 పోలవరం (పశ్చిమ గోదావరి జిల్లా) 16 గుంటూర్ 17 కరీంనగర్ 18 పెద్దపల్లి, (కరీంనగర్ జిల్లా) 19 గోదావరిఖని (కరీంనగర్ జిల్లా), 20 ఖమ్మం 21 కొత్తగూడెం, (ఖమ్మం జిల్లా) 22 కర్నూలు, 23 మహబూబ్‌నగర్, 24 షాద్‌నగర్, (మహబూబ్‌నగర్ జిల్లా), 25 నల్గొండ, 26 ఆలేర్, (నల్గొండ జిల్లా), 27 నెల్లూరు 28 కావలి, (నెల్లూరు జిల్లా), 29 నిజామాబాద్, 30 బాన్స్‌వాడ, (నిజామాబాద్ జిల్లా), 31 ఒంగోలు 32 రాజమండ్రి, 33 పిఠాపురం (తూర్పు గోదావరి జిల్లా), 34 కాకినాడ, 35 సిద్దిపేట 36 సంగారెడ్డి, (మెదక్ జిల్లా), 37 శ్రీకాకుళం, 38 చిత్తూరు, 39 తిరుపతి, 40 కుప్పం, (చిత్తూరు జిల్లా), 41 సత్యవేడు, (చిత్తూరు జిల్లా), 42 విజయవాడ, 43 మచిలీపట్నం, (క్రిష్ణా జిల్లా) 44 విశాఖపట్నం, 45 యలమంచిలి, (విశాఖపట్నం జిల్లా), 46 విజయనగరం, 47 వరంగల్, 48 ములుగు, (వరంగల్ జిల్లా) మరియు 49 వికారాబాద్, (రంగారెడ్డిజిల్లా)

<u>దరఖాస్తు ఫారము ఎట్లు పొందవచ్చును</u> —

1) <u>స్వయంగా</u> — దరఖాస్తుఫారం మరియు ప్రాస్పెక్టస్ సేల్స్‌కౌంటర్, ఆఫీస్ ఆఫ్ ది డైరెక్టర్, స్టూడెంట్ సర్వీస్, ఎ పి ఓపెన్ యూనివర్సిటీ 8–3–952/10/827 శ్రీనగర్ కాలనీ రోడ్, పంజగుట్ట, హైదరాబాద్ – 500 016 స్వయంగా, రిజి స్ట్రా, ఎ పి ఓపెన్ యూనివర్సిటీ వారి పేరిట రు 5/–లకు SBH, బెల్లావిస్టా, హైదరాబాద్‌లో చెల్లింపబడునట్టి క్రాస్‌చేయబడిన డిమాండ్ డ్రాఫ్ట్ లేక పోస్టల్ ఆర్డరు సమర్పించి పొందవచ్చును

2) పోస్టుద్వారా— ఒక డిమాండ్ డ్రాఫ్ట్‌గాని, పోస్టల్ ఆర్డర్‌గాని మొత్తం రు 10/– (పదిరూపాయలు మాత్రమే) (రు 5/– దరఖాస్తు ఖరీదుకుగాను మరియు రు 5/– పోస్టల్ ఛార్జీలకుగాను) వ్రాత పూర్వకంగా వ్రాసిన కోరుచున్నట్టి లేఖ ద్వారా కవరుపై "Application for Direct Admission into I Year B A/B Com /B Sc, Course 1986)' వ్రాసినది పై (1)లో ఇవ్వబడిన చిరునామాకు పంపవలెను ఇందులకుగాను చేరిన IPOలు గాని/DDలు గాని 1–7–1986 తేది తర్వాత చేరినవి అంగీకరించబడవు చెక్కులు మరియు మనియార్డర్లు అంగీకరింపబడవు

| | |
|---|---|
| * స్వయంగాగాని పోస్టుద్వారా గాని దరఖాస్తుఫారం | 10–6–1986 నుండి |
| మరియు ప్రాస్పెక్టస్ పొందుటకు | 7–7–1986 వరకు |
| * నిర్ణయింపబడిన ఫీతో భర్తీచేయబడిన దరఖాస్తుఫారములు | <u>7–7–1986వ తేదీని</u> |
| స్వీకరించుటకు ఆఖరు తేదీ | గాని అంతకు ముందుగాని |

**సం: రిజిస్ట్రార్.**

# చెదిరిన మబ్బులు

## డాక్టర్ బి.జి.వి. నరసింహారావు

రోజూ నవ్వుతూ ఎదురొచ్చే రాధ ఆనాడు ఎదురు రాకపోగా రుసరుస లాడుతూండటం సుబ్బారావుకి కొంచెం మనసులో అదోలా వున్నా బాధతోనే బయలుదేరాడు కాలేజీకి

రెండు మూడు రోజుల నుంచి రాధ ప్రవర్తనలో మరి మార్పు కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది కోపంతో వున్నప్పుడు తన అందం గూర్చి పుట్టింటివారి ఆస్తిపాస్తులను గూర్చి పదేపదే చెప్పటం అవకాశ మున్నప్పుడల్లా తనపై విసుర్లు విసరటం భర్తగా సహించ లేక పోతున్నాడు మంచి మనసున్న సుబ్బారావు రాధ మనసు నొప్పించటం ఇష్టం లేక ఏదోలా సరిపెట్టు కుంటున్నాడు

స్కూటరు నడుపుతున్నాడే గాని- ఇవే ఆలోచనలు ఆమె ప్రతీ కదలికలోని బావాలు వద్దనుకున్నా జ్ఞాపకం వస్తున్నాయి నిజమే- తను అంత అందగాడు కాక పోయినా అందహీనుడు మాత్రం కాదు తనతో పోలిస్తే రాధ వో చక్కని చుక్కే అనటంలో అతిశయోక్తి లేదు ఎన్నోసార్లు మిత్రులు కూడా నిజంగా నివ్వు అదృష్టవంతుడివిరా సుబ్బారావు అంటే- కాలరెత్తి సరదాపడేవాడు ఆ మాట చాలా సార్లు రాధతో చెప్పాడు కూడా-

తన అందాన్ని గూర్చి రాధ అస్తమానం గొప్ప చెప్పు తున్నప్పుడు - అంత అందమైన రాధ తనకు దక్కిందే అని సంతోష పడినా ఎందుకో ఈ రోజు మాత్రం ఆమె తికమక మాటలలో స్వచ్ఛత ఏమాత్రం కనిపించలేదు

తనకు ఎంతో అన్యాయం జరిగి పోయిందని ఏ డాక్టరునో ఇంజనీరునో చేసుకోదగ్గ, కొనుక్కో దగ్గ స్తోమత వుండి కూడా చివరకు- తల్లి తండ్రులు కూడా తనకి తీరని అన్యాయం చేసారన్న భావన ఆమె ప్రతీ చేష్టలోను ప్రతీ మాటలోను ధ్వనిస్తూ, వద్దనుకున్నా ప్రతిధ్వనిస్తున్నాయి ఆ ఇంటిలో

ప్రత్యక్షంగా తనను కించపరచక పోయినా తననే ఎత్తి పొడుస్తున్నట్టు అనిపిస్తుంది

ఏం జరిగినా తనకు రాధంటే పంచప్రాణాలు రాధ లేకపోతే ఒక్క నిముషం బ్రతక లేనన్న సంగతి రాధకు తెలుసు

రాద మాటలో కరటు తనం కన్పించినా ఆమె మనసు విశాలమైంది నిర్మలమైంది

ఆమెలో ఇటీవల కనిపించే మార్పుకి కారణం ఎంత ఆలోచించినా అంతు చిక్కటం లేదు సుబ్బారావుకి

ఆమె ఎందుకిలా ప్రవర్తిస్తుంది

ఆలోచించే కొలది మనసు బారమవుతుంది-

ఆలోచనల సుడి గుండంలో ముఖం పీక్కుపోయి నాలుగు రోజుల నుండి నిద్రాహారాలు లేనట్టు నీరసంగా తయారయాడు

కాలేజీ ఆఫీసులోనికి అడుగు పెట్టాడు

నమస్కారం సార్,

అచేతనంగానే నమస్తే! నమస్తే! అంటూ ముందుకు పోతున్నాడు

ఏ పలకరింపు వినిపించటం లేదు

వినిపించు కోవాలన్న తలంపు లేదు తనకి- తన తలంపంతా రాధలోని మార్పును గూర్చే

స్టాపు రూములో కుర్చిలో కూలబడ్డాడు ఎంత టైమయిందో తెలియదు ఇంతలో సార్! మీ క్లాసుంది సార్! అన్న పిలుపుకి మెలకువ వచ్చి-

అప్పుడే 11 గంటలయిందా! ఆశ్చర్యంగా వాచీ చూచుకొని ఇప్పుడే వస్తాను - మీరు నడవండి అంటూ-

రెండు చాక్ పీసులు, డస్టరు తీసుకొని క్లాసువైపు నడిచాడు క్లాసుకు వెళ్ళాడే గాని మనసు మనసులో లేదు ఏదో వెలితి కనిపిస్తుందతనిలో ఎంతో ఉషారుగా, అందర్ని నవ్విస్తూ, నవ్వుతూ పాఠం చెప్పే సుబ్బారావుని చూచి మాష్టారు ఏదో బాధలో వున్నట్టున్నారు-అనుమానం కలిగింది విద్యార్థు లందరిలో -

అటెండన్స్ పిలచే తీరులోనే అర్థమయింది అందరికి మాష్టారు మనసు బాగులేదని ముఖ కవలికలలో ఎంత మార్పు - అనుకున్నారు అందరూ

క్లాసులో 72 మంది వుంటే - సివెన్టీ త్రీ, ఫోర్ ఫైవ్ ఎయిట్టీ అనిపిలుచుకు పోతుంటే అంతా ఆశ్చర్యంతో అలాగే నిశ్చేష్ఠులైనారు

ఎవరూ పలకక పోయే సరికి తలెత్తి చూచి- పొరపాటును తెల్సుకొని- అయామ్ సారీ! మనసు బాగోలేదు అంటూ - సెలవు చీటి క్లాసులోనే వ్రాసి ప్రిన్సిపాల్ గారికి పంపించాడు విద్యార్థితో

* * *

రాద మనసు బాహ్య సౌందర్యానికి అంకితమై నట్టు -పైకి కనిపించే అందపు మత్తులో మునిగి తేలుతుంది ఎవరన్నా అందంగా కనిపిస్తే ఆ అందాన్ని ఆశ్వాదిస్తూ తనకా అదృష్టం లేనందుకు మదన పడుతూ రానురాను భర్తపట్ల నిర్లక్ష భావనతో అనురాగం తగ్గుతూ అందరి మీద ఏహ్యాబావాన్ని తనకు తెలియకుండానే పెళ్ళి విషయంలో అన్యాయం చేశారని- తన జీవితాన్ని పాడు చేశారని ఇలా ఏవేవో ఆలోచనలు - అనుక్షణం ఆలోచనలతోనే సతమత మవుతుంది రాధ కిటికీ దగ్గర కూర్చొని శూన్యం లోనికి చూస్తుంది వారం రోజుల క్రితం ఎదురింటిలో దిగిన- చక్రీ- అబ్బ ఎంత చక్కటి పేరు.. ఎంత అందగాడు ఆ ఇంటి పైనే తన మనసు దృష్టి లగ్నమైనాయి గతాన్ని జ్ఞాపకం చేసుకుంటుంది-

ఎదురింటిలో కొత్తగా ఎవరో దిగినట్టున్నారు లారినిండా సామాన్లు, పూలకుండీలు- బాగా డబ్బున్న వారిలా ఉన్నారు ఇంతలో- గాడ్రేజ్ బీరువాలు, టి వి - తప్పక స్థితి మంతులే అనచ్చు తను కిటికీ దగ్గర కూర్చుంటే రోడ్డు మీదున్న వారికి తను కనిపించదు గాని తనకు మాత్రం అందరూ కనిపిస్తారు రోజూ తీరిక సమయాలలో తను చేసే పనిఇదే

ఇంతలో రిక్షానుంచి - ఒక్కసారి ఎంత అందగాడు - అంత అందగాడిని తనెప్పుడూ చూడలేదు తన-కళ్ళను తానే నమ్మలేక పోతుంది అతనితో పాటు దిగిన ఆవిడ ఛామన ఛాయతో వుంది అతనినే చూస్తూ అలాగే వుండి పోయింది ఆక్షణం మనసుపరిపరి విధాల పోయింది కాలేజిలో చదువు కుంటున్నప్పుడు తను కలలు కనేది- ఇలాంటి అందగాడిని చేసుకోవాలని కాని తనకా అదృష్టం కలగలేదు తన కలలన్నీ కరిగి పోయాయి తను మాత్రం ఆ ఆనందాన్ని ఇతరులకెందుకు దక్క నివ్వాలి తన ఛీ ఛీ తను వివాహితనని కూడా మర్చిపోయి తప్పు చెయ్యటం లేదుగా చెడుగా ఆలోచించటం లేదుగా- మరో భావన మనసులో చిగురించింది వెంటనే - ఏం! అందంగా వున్నాడు, అటువంటి వాడు భర్తగా దొరకటం అదృష్టమనుకోవటం తప్పా- తనను తానే సముదాయించుకుంది ఆ రోజంతా తన మనసు ఆలోచనలు ఎదురింటిని గూర్చే ఎంత తొందరగా వెళ్ళి వాళ్ళతో పరిచయం చేసుకుందామా అని ఉవ్విళ్ళూరుతుంది

సాయంత్రమైంది ఎదురింటి ఆయన సంచితో బయటకు బయలు దేరాడు బజారుకేమో ఇదే సమయమని వెళ్ళి ఇంటి తలుపు తట్టింది తలుపు తెరచిన ఆమె రాదను చూచి

మీరు

ఆ! ఎదురిల్లే మాది! మిమ్మల్ని చూద్దామని

రాదను కూర్చోబెట్టి – కాఫీ తెస్తా నుండండి అంటూ లోపలకు వెళ్ళబోయిందామె

ఇల్లింకా సర్దినట్టు లేదు అబ్బే! వద్దులెండి మరోసారి వస్తానని లేచింది

నేను కూడా ఇంకా కాఫీ త్రాగలేదు – రెండు నిముషాలలో తయారు చేస్తా కూర్చోండక్కయ్యా అందామె

ఎంత కలుపుగోరుతనం – అబ్బ ఎంతలో వరసకలిపింది – వరస కూడా బాగానే వుంది– చాలా సంతోషించింది రాద

కాఫీ కప్పు అందిస్తూ నాపేరు రాదిక అక్కా

నాపేరు రాద

పేర్లు కలిసాయి మనసులు కూడా కలుస్తాయి తప్పక అనుకున్నా రిద్దరూ మనసులోనే

రాదికే చెప్పుకుపోతుంది ఆయన ఇంజనీరని పేరు చక్రి

ఎంత ముద్దు పేరో – తన భర్త పేరు వుంది సుబ్బారావు సుబ్బారావు అని గొణుక్కుంది తనలోనే రాద–

మాటల్లో పడి ఎంత టైమయిందో ఇద్దరి మధ్య ఆత్మీయత పెరిగి పోయింది

ఇంతలో బజారునుంచి వచ్చిన చక్రిని చూడగానే వస్తానంటూ లేచింది రాద

పరవాలేదక్కా కూర్చోండి అంటూ భర్తను పరిచయం చేసింది రాదకు

నమస్కారమండి

ఎంత శ్రావ్యకంఠమో – నమస్కారమండి గాబరాపడుతూనే అంది

ఆనంద పరవశంతో బయట కొచ్చింది

తనింట్లో కాలు పెడుతూనే ఎంత దారుణం – తనకు చదువు, ఆస్తి అంతస్తూ వుండి కూడ అందమైన వాడిని భర్తగా పొందలేక పోయానే కాలేజీ బ్యూటీగాపేరు పొందిన తను చివరకు

ఛీ ఛీ అంటూనే ఇంట్లో ప్రవేశించింది అప్పటి నుండి అందరి మీద ఏదో తెలియని కసి

జానకమ్మ పిలుపుతో ఈ లోకంలోని కొచ్చింది రాధ ఏమిటీ పగటి కల కంటున్నానా పాత జ్ఞాపకాలు గుర్తుకు వచ్చి మనసు మరి వికలమైంది ఎంత అందగాడు అందంతో పాటు ఆ శ్రావ్యకంఠం మత్తెక్కించే ఆ చిలిపి చూపులు – ఎదైనా అదృష్టం వుండాలి తనకు తెలియ కుండానే తన మనసు ఆలోచిస్తుంది ఈ ఆలోచనలతో మనసు మరి కలుషితమై అందరి మీద ఏహ్యాభావం నెమ్మ నెమ్మదిగా చోటు చేసుకోవటం మొదలైంది

రోజూ ఎదురింటికి వెళ్ళడం ఇంచు మించు రోజంతా అక్కడే కబుర్లతో గడపటం జానకమ్మగారికి ఎందుకో నచ్చలేదు అయితే కోడలిని మందలించగల శక్తి వున్నా మనసు కష్ట పెట్టటం ఇష్టంలేక నోరు విప్పలేక పోయింది ఇంట్లో ఏ కారణం లేకుండానే వాతావరణం కలుషితమైంది ఏదో వున్నాం – ఉన్నందుకు తింటున్నాం – అన్నట్లు ఇంట్లోని వారంతా తిరుగుతున్నారు

* * *

సుబ్బారావు సందు చివరలో నున్నప్పుడే స్కూటరు హారను విని ఏ స్థితిలో నున్నా అలాగే గుమ్మం దగ్గర కొచ్చే రాద గుమ్మం ముందు తను ఎన్నిసార్లు హారను కొట్టినా కనిపించలేదు

రాదేమోలే అనుకొని స్కూటరు స్టాండు వేసి గేటు తీసి లోపలకు తీసుకొచ్చాడు స్కూటరుని

ఇంటి వాతావరణం ప్రశాంతంగానే వుంది మనుషుల మనసులు మాత్రం అశాంతితో నిండుకొన్నాయి

కాలింగ్ బెల్ నొక్కాడు

శ్రావ్యమైన పిట్ట అరుపు ఎలుపులా వినిపించింది– మరోసారి నొక్కాడు

– – – – కొంత సేపటికి తలుపు తెరచుకుంది

ఇంత సేపటి నుంచి కాలింగ్ బెల్ నొక్కినా ఎవరికి వినిపించటం లేదా గట్టిగానే కోపంగానే అన్నాడు–



రాదతో కాదు, ఎదురుగా నున్న తల్లి జానకమ్మతో –

అదికాదురా! రాద తలనొప్పంటూ పడుకుంది లోపల – పెరట్లో నుంచి రావటం లేటయింది –

ఉదయం బాగానే వుంది ' – సరిగ్గా ఇంటి కొచ్చేసరికి తలనొప్పా సరే అని సరాసరి బెడ్ రూములో నికి వెళ్ళాడు –

ఏం ' రాధా ఎలా వుంది?

జవాబు లేదు

నిన్నే – వంట్లో బాగాలేదా? తలనొప్పా?

ఏడుపు వెక్కి వెక్కి ఏడుస్తుంది! గట్టిగా కొప్పడటానికి వచ్చిన సుబ్బారావు నీరు కారిపోయాడు రాద ముఖం చూచి

ప్రక్కలో కూర్చొని బుజ్జగించబోయాడు – చేతిని విదిలించి కొట్టింది

మరి దగ్గరగా కూర్చున్నాడు – పట్టుదలతో

కోపంగా చేతితో ప్రక్కకి తోసింది

కోపానికి కారణం తెలీదు సుబ్బారావుకి

తనెందుకిలా కొన్ని రోజుల నుంచి ముభావంగా వుంటూ, పరధ్యానంతో ఉంటుందో

సారిడాన్ మాత్ర వేసుకుంటావా?

'నాకు తెలుసు' మీరేం చెప్పవలసిన అవసరం లేదన్నట్టు ముఖ కవలికలు చెబుతున్నాయి

ఏమిటో ! ఆడవారి మనస్తత్వం ఎప్పుడు, ఎందుకు, ఎలా ప్రవర్తిస్తారో అర్ధంకాదు – పెరట్లోకి వెళ్ళాడు

పెరట్లో నున్న జానకమ్మగారు ఏరా! ఎందుకు దాన్నలా ఏడిపిస్తావు ఇంటి లక్ష్మి ఏడుపు ఇంటికి మంచిది కాదు వెళ్ళి సముదాయించు అంటూ కోపంగా వార్నింగ్ ఇచ్చింది కొడుక్కి

తనేదో తప్పుచేసిన వాడిలా ఫీలయాడు సుబ్బారావు

అసలు ఆమె ఏడుపుకి కారణం నాకు తెలిసి చేస్తేగా తను బుజ్జగించడానికి తనకు తెలిసినంతవరకూ తనెప్పుడూ రాధ మనసు కష్టపెట్టలేదే తనను గురించిగాని, తన పుట్టింటిని గూర్చి గాని నోరు జారలేదే ఏమిటో - ఎటూ, ఏమి తేల్చుకోలేక పోయాడు

చూడు రాధా! ఎందుకిలా వున్నావు?

నీ మనసు కష్టపెట్టానా - ఏమన్నా అన్నానా అంటే క్షమించు

జవాబు లేదు

ఎంత ధబ్బున్నదయితే మాత్రం భర్తకు జావాబు చెప్పాలన్న ఇంగిత జ్ఞానం కూడా లేని మనస్తత్వమా దబ్బున్న వారంతా ఇలాగే ప్రవర్తిస్తున్నారా - తనలో నున్న పురుషత్వం ప్రేరణ చెందింది మాట్లాడకుండా పైకి వెళ్ళిపోయాడు కోపంతో అతనిలో నున్న ఆవేశం అంతా అతని నడక, అడుగుల చప్పుడులలో నే ప్రతిధ్వనించింది

* * * * *

భర్త ఇంటిలో వున్నప్పుడు ఎదురింటికి వెళ్ళి వాళ్ళతో అంత చనువుగా నవ్వుతూ ఉండటం

# ఆలోచన

జలజలపారే
సెలయేర్లు
ఇంకి పోతున్నాయ్
గలగలపారే
గోదారి
కావేరి
పినాకిని
కృష్ణవేణి
బాధతో
కృంగిపోతున్నాయ్ –
కాలం
మారి పోతుంది
మనిషిలో
స్వార్థం
పెరిగి పోతుంది
అందుకే
ప్రకృతి మాతలు
తన బిడ్డలపై
అలిగి అలిగి
కుమిలి కుమిలి
నలిగి నలిగి
పోతున్నాయ్
బిడ్డల్ని దప్పికతో
శిక్షించాలా?
దాహం తీర్చి
రక్షించాలా? అని
ఇంకా, అవి
ఆలోచిస్తూనే వున్నాయ్

– ప్రేతాత్మ

# చెదిరిన మబ్బులు

బాధగానే అనిపించింది చదువుకున్న స్త్రీ, పూర్తి స్వతంత్రురాలు ఎన్నో అభ్యుదయ బావాలున్న రాధతో ఎలా చెప్పాలో, ఏం చెప్పాలో తట్టలేదు ఏం చెప్పినా మనస్పర్ధలకు అవకాశమిచ్చినట్లే అవుతుందని చూచీ చూడనట్లు ఊరు కొంటున్నాడు సుబ్బారావు - కాలమే నిర్ణయించాలి -

* * * * *

నిశ్శబ్ద వాతావరణంలో రోజులు గడచిపోతున్నాయి జానకమ్మగారు భర్తతో కలసి కూతురు ఇంటికి వెళ్ళటంతో ఇంట్లో రాధ సుబ్బారావులు ఇద్దే భార్యాభర్తలు మాత్రమే మిగిలారు గతంలో అయితే ఎంత సంతోషించే వాడో ఇలాంటి అవకాశం దొరికినందుకు

సుబ్బారావు రాత్రిపూట ఎప్పుడొస్తున్నాడో ఏం తింటున్నాడో పట్టించుకొనే వారే లేరు మరి రాత్రి పూట రావటంతో నిలదిసి భర్తను అడగాలనుకుంది రాధ ధైర్యం చాలలేదు కావాలనే తనే అతనిని దూరం చేసుకుంటుంది తనే తప్పు

చేస్తుందేమోనన్న తలంపు రాకపోలేదు కాని అహం అడ్డు వచ్చి పోతే పోనీ నాకేం నాకు మాత్రం అన్యాయం జరగలేదా అని తన మొండి ఆలోచనతో సముదాయించుకుంది

రాత్రి గడియారం టంగు టంగుమని 12 సార్లు కొట్టిందేమో అలిసిపోయి మరింక అన్ని గంటలు కొట్టలేనన్నట్టు నిద్రలోకి జారుకుంది తనకు నిద్ర పట్టటంలేదు అయినా మంచం మీద దొర్లుతూనే వుంది

వీది గుమ్మంలో రిక్షాగంట అలికిడికి పైకి చూచింది రాధ ఎదురింటి రాధిక ఇంట్లో లైటు వెలుగుతూనే వుంది రిక్షా నుంచి ఇద్దరు దిగారు గది తలుపు తీయలేదేమో మసక చీకటిలో ఎవరా అని నిశితంగా చూచింది రాధ రిక్షా దిగిన ఇద్దరూ తూలుతూ రిక్షా చుట్టూ దొంగాట ఆడినట్టు ఆడుతున్నారు

ఇంతలో తలుపు తెరచుకుంది

లైటు కాంతిలో చక్రి స్పష్టంగా కనిపించాడు

రాధిక అటూ యిటూ చూచి చక్రిని పట్టుకుంది

చక్రి - రాధిక భుజంపై వాలి నడవలేక నడుస్తూన్నాడు రిక్షావాని సహాయంతో గదిలోనికి తీసుకువెళ్ళింది రాధిక

తలుపు మూసుకుంది

ఏమిటి! చక్రి త్రాగుబోతా! తను ఎంతో ఉన్నతంగా ఊహించుకుందే - చ - చక్రి కాకపోవచ్చు - తనుసరిగ్గా చూచినట్టు లేదు ఎంతో 'సౌమ్యుడనుకొన్న అతనిలో ఈ అవలక్షణమా - అది చక్రి కాకపోతే బాగున్ననిపించింది రాధకు

ఇలా ఆలోచిస్తూ ఎంతసేపు ఆ ఇంటి వైపు చూస్తుండిపోయిందో తెలియదు. మానసికంగా బాగా అలసిపోయింది

తన భర్త కూడా కొంప తీసి ఈ అలవాటుకి బానిస కాలేదు కదా! ఏమో! తన అలక్ష్యణా బావం అతనిపై ఎటువంటి ప్రబావం కల్గించిదో అని తలంచేసరికి 'బయంతో వొణికిపోయింది

రాత్రిపూట రావటం తను పట్టించుకోవటం లేదు తను కూడా త్రాగుతూ వస్తున్నారా? తను ఎంత పొరపాటు చేసింది ఎంత ప్రయత్నించినా నిద్రపట్టంలేదు పట్టినా కలత నిద్రే - అన్నీ పీడ కలలే

అమృత హృదయంతో ప్రేమించే భర్తను తను మోసగించటం లేదు కదా - అంతరాత్మ ఆక్రోశించింది ఏవేవో ఆలోచనలు, ఈ ఆలోచన వలయంలో మనసు సంఘర్షణకు లోనై ఎప్పుడు నిద్రలోకి జారుకుందో తెలియదు

* * * * *

సూర్యోదయమయింది పాలవాడి పిలుపుతో పని మనిషి కేకతో మెలకువ వచ్చింది రాధకు రాత్రి భర్త ఇంటికి వచ్చినట్టు లేదు ఇంటికి కాలేజి నుంచి గంట ఆలశ్యంగా తనకు సంజాయిషీ చెప్పే భర్త రాత్రి తనను వంటరిగా వొదిలే స్థితికి వచ్చారా అనుకుంది కారణం కొరకు ఆలోచించలేదు

ఏం మగాళ్ళు అంటూనే ఇంటి పనులలో పడింది అత్తగారున్నప్పుడే నయం తన చేత ఏ పని

చేయించరు ఆవిడ లేని లోటు ఇప్పుడు తెలుస్తోంది.

తొమ్మిది గంటలకు సుబ్బారావు ఇంటికి వచ్చి హడావిడిగా రాధతో ఏం మాట్లాడకుండానే డ్రెస్ వేసుకొని పైకి వెళ్ళిపోయాడు హడావిడిగా. ఈసారి భర్త మీద నిజంగా కోపమొచ్చింది రాధకు.

రాత్రి వంటరిగా విడిచి పెట్టినందుకు నన్ను క్షమించవా రాధా అని ప్రాధేయపడతారని ఊహించిన రాధకు నిరాశే ఎదురైంది

మంచం మీద కూర్చొని కిటికీ వైపు చూచింది ఎదురింట్లో రాధికనవ్వుతూ కనిపించింది - రాత్రి జరిగిన సంఘటన ఆమె పూర్తిగా మరచిపోయిందా, ఇలా రోజూ జరిగే తతంగమా ఏమిటో ఇలాంటి స్త్రీలు ఉండబట్టే స్త్రీలకు విలువలేకుండా పోయింది. అదే తనైతేనా అనుకుంది.

సుబ్బారావుగారూ! అన్న పోస్టుమేన్ కేకకి గుమ్మం వైపు నడిచింది. తను వస్తున్నట్టు చూచి కూడా స్పీడుగా గదిలోకి విసిరాడు వుత్తరాన్ని.

ఉత్తరం చూచింది - అది తన భర్తకే.

ఎక్కడ నుంచి వచ్చిందో అడ్రసు లేదు

వ్రాత కూడా అపరిచితమే. ఎవరో స్త్రీ వ్రాసినట్టుంది. అటు ఇటు చూచి గదిలోనికి వెళ్ళి కవరుని చింపింది. తనకు తెలిసినంతవరకు పెళ్ళయిన తరువాత ఆ దస్తూరితో వుత్తరం ఎప్పుడూ వచ్చినట్టు లేదు.

మరొకరికి వచ్చిన వుత్తరం చదవటం సంస్కార విరుద్ధమని తెలిసినా అందులో ఏముందోనన్న ఆతృతతో తన భర్తకు ఉత్తరం వ్రాసే స్త్రీ ఎవరా అన్న ఆసక్తితో చదవటం ప్రారంభించింది

ప్రియా ...

ఏమిటీ సంబోధన సిగ్గు లేకపోతే సరి -

మీ ఆవిడ ఇతరుల ఉత్తరాలు చదివేటంత సంస్కారం లేనిది కాదన్న ధీమాతో ఈ వుత్తరం ఇంటి అడ్రసుకు వ్రాస్తున్నాను -

వివాహితునికి ప్రేమలేఖ వ్రాయటం ఈమె సంస్కారమేమో - అనుకుంది రాధ

ఇదివరలో కాలేజీ అడ్రసుకు నా ఆవేదన అనురాగాన్ని తెలుపుతూ ఎన్ని వుత్తరాలు వ్రాసిన మీ నుంచి వో తియ్యటి ప్రేమలేఖ కోసం పరితపించే నాకు చివరకు నిరాశే కలిగింది. మీరు రోజూ స్కూటరుపై కాలేజీకి వెళ్ళే సమయానికి ఇంటి గుమ్మం దగ్గర నిలబడి చిరునవ్వుతో స్వాగతం పలికే నేను ఈ మధ్య మీరు ఇటు రాకపోవటంతో, మీ గురించి కాలేజీకి వెళ్ళినా అక్కడికి రావటం లేదని తెలిసింది.

మీ మీద ప్రేమతో మీ ఆరోగ్యం ఎలా వుందో తెలుసుకోవాలన్న ఆతృతే నన్ను ఈ వుత్తరం వ్రాయడానికి ప్రోత్సహించింది.

ఏమిటి, ఈయనకు ఆరోగ్యం సరిగ్గా లేదా. కొద్ది రోజులుగా అతనిని, అతని సుఖాలను పట్టించుకోలేదే - తను నిజంగా - ఉత్తరం చదవటం ...

మీరే నా దైవం, మీతోనే నా జీవితం వివాహితునితో ఏమిటీ ప్రేమ అని ఆశ్చర్యపడవద్దు. మీ పాద దాసిగా వుండటానికి అవకాశం కల్పించండి. మీ ప్రేమాభిమానంతో వ్రాసే మీ జవాబు కొరకు ఎదురు చూసే మీ ప్రేమ దాసి -

ఉత్తరం చదువుతుందేగాని మనసు తన అదుపులో లేదు. ఏమిటీ ఈయన్ని ప్రేమించే వాళ్ళున్నారా పాపం ఈమెకు ఇంతకన్నా అందమైన వాడు దొరకలేదేమో కోపంగానే అనుకుంది. ఇంతలో అమ్మగారూ అన్న పిలుపుకి వెంటనే వుత్తరాన్ని తలగడ క్రింద దాచేసింది

మనసు అస్తవ్యస్తంగా వుందేమో ఏమీ తోచక ఎదురింటి రాధికతో కాలక్షేపానికి బయలుదేరింది తలుపు తాళం వేసి

తలుపు తట్టడంతోనే తలుపు తెరచుకుంది. తన కోసమే ఎదురు చూస్తున్నట్టు.

ఆ! రండి, రండి అంటూ ఆహ్వానించాడు చక్రి

'పరవాలేదులెండి మళ్ళీ వస్తాను వెనుతిరిగింది వెళ్ళాలని ఇష్టం లేకపోయినా.

రాధిక లోపల వుంది, పిలుస్తాను కూర్చోండి.

ఈసారి ఎదురు చెప్పలేకపోయింది రాధ

కుర్చీలో కూర్చుంది

'ఏమిటీ మధ్య కలలో కూడా కనిపించటం లేదే?' అటూ ఇటూ చూసింది ఎవరిని ఉద్దేశించి మాట్లాడుతున్నారోనని -

"మిమ్మల్నే"

ఆ! నన్నా! అనుకుంది - అనలేకపోయింది పైకి

ఏమిటో! ఆలోచిస్తున్నట్టున్నారు ఈ పత్రిక చూస్తుండండి బోరు కొడుతుందేమో అని పత్రికను అందించాడు

పత్రికను అందుకుంటున్న చేతిని గట్టిగా పట్టుకున్నాడు చక్రి

ఈ హఠాత్పరిణామానికి రాధ గాభరాపడింది

'చేతులను విదిలించుకోబోయింది.'-

ఎంత ప్రయత్నించినా చేతులను తీసుకోలేకపోయింది- చేతి వేళ్ళను ముద్దు పెట్టుకున్నాడు చక్రీ -

ఛీ . నీచుడా - ఏమిటీ పని ... తడబడుతూన్న కంఠంతో నెమ్మదిగా అంది.

చెమటలు పట్టాయి; నోట మాట తడబడుతుంది. గొంతు బొంగరు పోయింది.

ధైర్యం చేసి వెర్రి ఆవేశంతో ముందుకు త్రోసింది బలంగా -

తలుపు తీసే సమయానికి అడ్డు వచ్చి -

తలుపు మూసాడు 'గట్టిగా పట్టుకున్నాడేమో ఎంత పెనుగులాడినా లాభం లేకపోయింది

తను ఎంత పొరపాటు చేసింది. వెంటనే టేబులు పైనున్న ఇత్తడి ఫ్లవర్‌వైజుని పైకెత్తి అడ్డుతొలగండి ముందుకు అడుగు వేసారా! గట్టిగా అరచి గొడవ చేస్తాను బొంగరు పోయిన కంఠంతో హెచ్చరించింది.

వికటంగా నవ్వుతూ అరవండి, నాకేం, నా ఇంట్లో నా భార్య లేని సమయంలో నన్ను మీరే బలవంతం చేస్తున్నారని నేను గొడవ చేస్తా ధీమాగా చెప్పాడు.

అతని గొంతుకలో తను ఊహించిన శ్రావ్య సంగీతం వినిపించలేదు, కర్కశంగా వుంది.


రండి - మర్యాదగా - నా కోరిక తీర్చండి దగ్గరకు జరిగాడు

మూర్ఖుడా - సౌశీల్యమూర్తిగా ఆరాధించిన నీలో ఇంత నీచ గుణముందా? నువ్వింత కుసంస్కారివా - తనెందుకిలా బాహ్య అందానికి మోజుపడింది.


ఏం చేయాలో, ఏం జరుగుతుందో చెప్పలేని నిస్సహాయ స్థితిలో ఉంది రాధ.

"ఈ రోజు నా నుండి తప్పించుకోలేవు!" అంటూ గట్టిగా చెయ్యి పట్టుకున్నాడు

ఎంత విదిలించినా లాభం లేకపోతుంది. త్రాగున్నాడేమో వాసన భరించలేకుండా వుంది. తన నిస్సహాయతకు కళ్ళ వెంట కన్నీరు కారింది. తనేమి సహాయపడలేనన్నట్టు భౌతికంగా, మానసికంగా అలసిపోతుంది, నిస్సత్తువుగా వుందేమో -రొప్పుతూ 'గిజ గిజ లాడుతుంది అతని పట్టు నుంచి



# ఇ·వేమన·పద్యాలు




తప్పించుకోలేక పోతుంది

జరగగూడనిది ఏమైనా జరిగితే - ఈ ఆలోచనతో బోరున ఏడ్చింది

ఇంతలో బాత్ రూము నుంచి వచ్చిన రాధిక బలంగా చక్రిని వెనక్కి నెట్టింది పట్టు విడిచిన వెంటనే తల వంచుకొని, ఏడుస్తూ బయటకు వెళ్ళింది రాధ

ఇంటి తాళం ఎలా తీసిందో తనకే తెలియదు ఏదో తప్పు చేసిన దానిలా ఇంట్లోకి నెమ్మదిగా భయంతో, దడతో బెడ్ రూములోనికి వెళ్ళి మంచంపైపడి వెక్కి వెక్కి ఏడ్చింది వోదార్చడానికి ఎవరూ లేరు అలా ఏడుస్తూ ఏడుస్తూ

## చెదిరిన మబ్బులు

మానసికంగా కృంగిపోయి తనకు తెలియకుండానే మూర్ఛపోయింది

మధ్యాహ్నం ఒంటి గంటకు సుబ్బారావు వచ్చి తలుపులన్నీ తీసి ఉండటంతో భయపడి లోనికి పరిగెత్తాడు మంచంపైనున్న రాధను చూసాడు

రాధ మంచంపై బోర్లా పడుకుని వుంది

ఆప్యాయంగా అనురాగపూరితంగా -

రాధా! రాధా! లేపాడు.

రాధ లేచింది - 'ముఖమంతా వాచిపోయి వుంది కన్నీరు ముఖంపై ఎండిపోయి దారులు ఏర్పరచాయి ఎంతసేపు ఏడ్చిందో ఏమో! దీనికంతకూ తనే కారణం రాధ ముఖంలో ఇదివరకటి అహపు ఛ్ఛాయలు ఏమి కనిపించటంలేదు ఎంతో ప్రశాంతంగా, నిర్మలంగా వుంది ముఖం భర్తను చూడగానే బోరున ఏడ్చింది

'రాదా' నీ మనసు బాగున్నట్లులేదు మార్పుకోసం కొన్ని రోజులు మీ అమ్మ దగ్గర వుంటే బాగుంటుంది ఆలోచించు సాయంత్రం నిన్ను దిగబెడతాను - ప్రేమతో తల నిమురుతూ అన్నాడు

రాధ ముఖాన్ని దగ్గరకు తీసుకొని నుదిటిపై ముద్దు పెట్టాడు

ఏం - అభ్యంతరం చెప్పలేదు

ఆశ్చర్యం - మరోసారి ముద్దుపెట్టాడు సుబ్బారావు

లేదండి - నేనెక్కడికి వెళ్ళను - నా జీవితమంతా మీ పాదాల దగ్గరే -నన్ను క్షమించండి క్షమించండి - అంటూ భర్త వొడిలో ముఖాన్ని వుంచి పసిదానిలా వెక్కి వెక్కి ఏడ్వటం

ఇందులో నీ తప్పేముంది - ఇదంతా వో పీడ కలలా మర్చిపోదాం

ఇంకా వెక్కి వెక్కి ఏడుస్తుంది

ఎంతసేపు ఏడ్చిందో ఏమో కన్నీరు పూర్తిగా ఇంకిపోయింది ఇక రక్తమే కారుతాదన్నట్లు కళ్ళు రెండు చింతనిప్పులలా తయారైనాయి

వోదార్చలేక పోతున్నాడు సుబ్బారావు

నన్ను క్షమించండి' ఇన్నాళ్ళు నా మూర్ఖత్వం వలన విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయి ఏది మంచో, ఏది చెడో తెలుసుకోలేని అజ్ఞానంలో మిమ్మల్ని బాధపెట్టాను కించపరచాను ఇన్నాళ్లకు నా కళ్ళు తెరచుకున్నాయి

**మీరే నాకు కావాలి, మీరే నా జీవితం, మీరే నా సర్వస్వము అంటూ భర్తను గట్టిగా పట్టుకొని బోరున ఏడుస్తుంది.**


**ఎంత వోదార్చిన లాభం లేకపోతుంధి - చూడు రాధా! నన్ను నివ్వేం బాధపెట్టలేదు ... అయినా మనమధ్య అరమరలెందుకు. ఇదంతా వో పీడ కల అన్నాగా. మర్చిపో- లే! ముఖం కడుక్కో**

**నువ్వంటే నా పంచ ప్రాణాలని నీకు తెలుసు. నా మాట నమ్ము. ప్రకృతి స్త్రీపురుషు లిద్దరికీ సమాన ధర్మాన్ని నిర్దేశించింది స్త్రీ పదార్థమైననాడు పురుషుడు చైతన్యమేగా - ఊరుకో - ఏం జరిగినా భార్యాభర్త లిద్దరూ కారకులే. వోదార్చాడు. రాధ ముఖంలో ఇదివరకటి విషాద ఛాయలు, నిక్షిప్తమై ఉన్న దుఃఖం కట్టలు తెంచుకుని ప్రవహించి పోయిందేమో నిర్మలంగా కనిపించింది సుబ్బారావుకి.**

**ఈసారి రాధ ముఖంలోకి సూటిగా చూసాడు. తను వ్రాయించిన ఉత్తరానికి ఇంత ప్రభావముందా అని తన తెలివికి తానే సంబరపడి గట్టిగాహృదయానికి హత్తుకున్నాడు రాధను - కాని ఎదురింటిలో జరిగిన సంఘటన ఈ స్థితికి కారణమని తెలియదు పాపం సుబ్బారావుకి. తెలియకపోవటమే మంచిదేమో -** □

# సెక్స్ ఎడ్యుకేషన్ అవసరమా? – చర్చ


## సమాజ శ్రేయస్సుకి అవసరం



నేటి మన సమాజ శ్రేయస్సు దృష్ట్యా యువతీ యువకుల బవిష్యత్తు దృష్ట్యా ఆలోచించినా సెక్స్ ఎడ్యుకేషన్ అవసరం ఎంతైనా ఉందని ప్రతిఒక్కరికి తెలుస్తుంది సెక్స్ విషయంలో తగినంత విజ్ఞానం అవగాహన లేక ఎంతో మంది యువతీ యువకులు పతన మవుతున్నారు వీరేగాక ఎంతో మంది వివాహితులైనవారు కూడా అనేక అనుమాన బయాందోళనలకు గురి అవుతున్నారు దీనికి కారణం సెక్స్ గురించి వారికి సంపూర్ణ అవగాహన విజ్ఞానం లేకపోవడం అందుకే కళాశాల స్థాయిలో సెక్స్‌ను గురించి పాఠ్యాంశాలుగా బోదిస్తే అపుడు యువతీ యువకులకు విద్యార్థి దశలోనే సెక్స్ గురించి ఒక సరియైన అవగాహన ఏర్పడి, తద్వారా వారి బవిష్యత్తు సుగమం కావటానికి దోహదమవుతుంది

— బి మదుసూదనరావు, నిజామాబాద్

## ఇంటర్ స్థాయినించి ఉండాలి



మనిషికి జీవించడానికి తిండి ఉండటానికి ఇల్లు కట్టుకోడానికి బట్ట ఎంత అవసరమొ సెక్స్ కూడా అంతే అవసరము అంత అవసరమైన సెక్స్ విజ్ఞానాన్ని ఎంతో రహస్యంగా ఉంచడం నిజంగా యువతరాన్ని మోసం జేయడమేనని అనిపిస్తుంది.


ప్రస్తుతం ఈ సెక్స్ విషయం మిద సరైన అవగాహన లేక అనేకమంది యువతి యువకులు తమ తమ అమూల్యమైన సమయాన్ని నష్టపరుచుకుంటున్నారు ఈనాడు పెళ్ళి చెసుకోడానికి సిద్ధంగా ఉన్న యువతీ యువకులకు కూడా సెక్స్ అంటే ఎమిటో సరిగ్గా తెలియదు (మిడి మిడి జ్ఞానం)

ముఖ్యంగా యువతుల విషయం చూస్తే వాళ్ళు రజస్వల అయ్యేవరకు సెక్స్‌పరంగా ఎ మాత్రం అవగాహనను కలిగి యుండరు అందువల్ల వాళ్ళు సంబోగం గర్భదారణ ప్రసవం వంటివి ఎదుర్కొన్నప్పుడు బయాందోళనలకు గురి అవుతున్నారు ఇక యువకుల విషయాని కొస్తే వాళ్ళకు సెక్సు విజ్ఞానాన్ని పెద్దలు చెప్పరు అంతేకాదు ఎవరినైనా అడిగితే అదోలా చూస్తారు అందువలన ఎ సర్టిఫికెట్ సినిమాలు చూసి శృంగారపరంగా రెచ్చగొట్టే పుస్తకాలను చదివి కోరీకలతో రెచ్చిపోయి వేశ్యల దగ్గరకు వెళ్ళి సుఖవ్యాదులను తగిలించు కోవడం బంగారం వంటి బవిష్యత్తును నాశనం చేసుకోవడం జరుగుతుంది

కాబట్టి ఈ సెక్స్ ఎడ్యుకేషన్ ఇంటర్మీడియట్ స్థాయి నుంచి ఒక బాగంగా వుంచితే ఆ వయస్సు నుంచే యువతలో సెక్స్ గురించి సరైన అవగాహన కలుగుతుంది అది ఆరోగ్యానికి బవిష్యత్తుకు కూడా ఎంతో ఉపయోగపడుతుంది

– పి రాము, రైలుపేట గుంటూరు

## బోధకులు జాగ్రత్త వహించాలి



మన మెంతో విచారించాల్సిన విషయమేమిటంటే సగటు మానవుడికి సెక్స్ గురించి తెలియక పోవడమే! తమకు తెలిసింది తక్కువయని తెలియక పోవడం మరింత విచారకరం.

అంతే కాదు ఈ సెక్స్ గురించి తెలియక ఎన్నో కుటుంబాలు నాశనం అవుతున్నాయి ఉన్న మిడిమిడి జ్ఞానంతో బార్యాబర్తలు ఒకరి నొకరు అనుమానించుకొని ఎంతో అర్థవంతం కావాల్సిన ఈ జీవితాల్ని చేజేతులారా పాడు చేసుకుంటున్నారు ఇదంతా జరగడానికి కారణం కేవలం సెక్స్ పరంగా జ్ఞానం లేకపోవడమే'

దీనిని కళాశాల స్థాయి నుండి ప్రవేశపెడితేనే ఉత్తమం అదే యవ్వన సమయం ఆ సమయంలో వాటిని కంట్రోలు చేయగలిగితే కొంతవరకు ఫలితం సాధించినట్లే

దీనిని బోదించే బోదకులు కొద్దిగా జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉంది చెప్పాల్సిన దగ్గర విడమర్చి నొక్కి నొక్కి చెప్పాలి కొన్ని విషయాలు తగు మాత్రంగానే చెప్పాలి దానివల్ల క్లాసులు విఫలం అయ్యే ప్రమాదముంది దీనికి కారణం ఉంది మనది వేడిదేశం సెక్స్ పరమైన విషయాలు లోతుగా మాట్లాడితే విద్యార్థులు, విద్యార్థినులు తొందరగా ఇరిటేట్ కావచ్చు..... అసభ్యంగా ప్రవర్తించవచ్చు ఇదో వాదన. ఎవరికైనా డౌట్‌వస్తే ఆ ఉపాధ్యాయుడిని వ్యక్తిగతంగా సంప్రదించే అవకాశం కల్పించాలి.

ఓ కవి గారనట్లు ఇది మర్మస్థానంకాదు.... నీ జన్మస్థానం అన్నట్లుగానే బోధన ఉండాలి. అపుడు తప్పకుండా అనుకున్న ఫలితం సాధించవచ్చును.

వెంటూరి సత్య వెంకట రాధాకృష్ణ,
రాజమండ్రి

## హైస్కూల్ స్థాయినించే ఉండాలి



అవసరమే సెక్స్ అనే మాట వింటేనే అది పాపమన్నట్లుగా బయపడేవారు కొందరైతే ఆ పదానికి విపరీతార్థాలు తీసి వెకిలిగా ప్రవర్తించేవారు మరి కొందరు ఎంతో మంది విద్యాధికుల్లో కూడా లైంగిక విజ్ఞానం శూన్యమంటే ఆశ్చర్యపడ నక్కరలేదు

మనం ఇంతవరకు పెరిగిన పరిసరాల ప్రబావం అటువంటిది ఎంతో మంది సెక్స్ పట్ల సరైన అవగాహన లేక అనేకమైన ఇబ్బందులకి గురి అవుతున్నారు బార్యా బర్తలిద్దర్లో కనీసం ఒక్కరికి లైంగిక అవగాహన వుంటే వారి జీవితం పూలబాట అవుతుంది క్షణికమైన ఉద్రేకంతో దేశానికి చేయూత కావలసినవారు, తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. మాదక ద్రవ్యాలు వ్యబిచారం వంటి బయంకరమైన దుర్వ్యసనాలకు బానిసలై రోగాలూ రొష్ఠులతో కొట్టుకు పోతున్నారు

ఇది చూస్తుంటే దేశం ఎమై పోతుందోనని ఎవరికైనా ఆందోళన కలుగుతుంది ఇదంతా తరచి చూస్తే ప్రజల్లో సెక్స్ విజ్ఞానం లోపించడమే బలమైన ప్రాదమిక కారణంగా కనబడుతుంది

అన్ని సబ్జెక్టుల లాగే సెక్స్‌ని కూడా (ఎ మాత్రం ప్రత్యేకత నివ్వకుండా) ఒక సబ్జెక్టుగా ప్రవేశపెట్టాలి ఒక్కసారిగా కళాశాల స్థాయిలో ప్రవేశపెడితే విద్యార్థులు జీర్ణించుకోలేక పోగా చెడు పరిణామాలకు దారితీయవచ్చు అందువల్ల సెక్స్‌ఎడ్యుకేషన్ హైస్కూలు స్థాయిలో ప్రవేశపెట్టాలి దానివల్ల ఎంతో ప్రయోజనముంటుందని నా అబిప్రాయం

–ఐరేని శ్రీనివాస్‌గౌడ్, రామాయంపేట
మెదక్ □

# సీరియల్
# కాల్‌గర్ల్
## దూరి వెంకటరావు

(గత సంచిక తరువాయి)

## 6

ఉద్యోగం దొరకనంత కాలం ఎప్పుడుద్యోగమౌతుందా అని కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూసింది తీరా ఉద్యోగం దొరికాకా ఆ ఆఫీసులో పనిచేయటం ఒక సమస్య అయిపోయింది స్టాఫ్ అసభ్య ప్రవర్తనవల్ల ఆఫీసు పనంటేనే రోత పుట్టింది పోనీ ఉద్యోగం మానేద్దామనుకుంటే ఆర్థికంగా చితికిపోయిన తన కుటుంబం రోడ్ను మీద పడుతుంది ఆ తలంపు రావడంతో ఆమె హృదయం ఒక క్షణం ఆగి కొట్టుకో నారంభించింది ఉద్యోగానికి రిజైను చేయలేక ఆఫీసులో పని చేయలేక సతమతమౌతూ ఎంతో నిగ్రహంతో రోజులు నెట్టుకొస్తోంది

తను పనిచేసేది ప్రవేటు కంపెనీలో అందునా టింపరరి మేనేజరు దయాధర్మాల మీద తన ఉద్యోగం ఆధారపడి వుంది అతడికిష్టం లేకుంటే ఏ రోజైనా తనను టర్మినేటు చేసేయవచ్చు ఇక స్టాఫ్ విషయానికొస్తే వారితో ఫ్రీగా మెలగలేకపోతోంది వాళ్ళుగాని మేనేజరుతో తనపై ఉన్నవి లేనివి చెబితే ఈ మాత్రం ఉపాధి కూడ మృగ్యమౌతుంది అప్పుడింకెన్ని సమస్యలెదుర్కోవాలో? బయంతో ఆమె గుండెలు వేగంగా కొట్టుకోసాగాయి

ఆ ఆఫీసులోనే మరో సెక్షన్‌లో పనిచేస్తున్న రాధతో స్నేహమయ్యాకా సరోజకు కాస్త మెంటల్ రిలీఫ్ లభించింది

రాధ చాలా తెలివైన ఎల్లని చూడగానే పసిగట్టింది ఆమె సౌమ్య గుణం ఎదుటివాళ్ళ నర్ధం చేసుకోగల మనస్తత్వం సరోజను బాగా ఆకర్షించాయి వారి పరిచయం దినదిన ప్రవర్ధమానమై స్నేహంగా మారడానికి ఎంతో కాలం పట్టలేదు లీజరు దొరికినప్పుడల్లా వాళ్ళు ఒక దగ్గర చేరి ఒకరి కష్టసుఖాలు మరొకరితో చెప్పుకోసాగారు

రాధ కూడా మధ్యతరగతి కుటుంబానికి చెందిందే వాళ్ళ నాన్న తాలూకా ఆఫీసులో గుమస్తా తనకి ఏడుగురు చెల్లెళ్ళున్నారు తండ్రికి కొడుకులైనా కూతుళ్ళైనా అంతా వాళ్ళే ఇంతపెద్ద కుటుంబం ఈదవడానికి అతని సంపాదన చాలకపోవటంతో పెద్దకూతురైన రాధ తల్లికేమాత్రం ఇష్టంలేక పోయినా ఉద్యోగంలో చేరింది

ఒకనాడు లంచ్ బ్రేక్‌లో రాధ తన సీటు దగ్గరకొచ్చి పలకరించింది లెటరేదో టైపు చేద్దామని మిషిన్‌లో ఎక్కించిన కాగితాన్ని తీసేసి కూర్చో అన్నది సరోజ నవ్వుతూ

వామనరావు జోగినాధం తదితర స్టాఫ్ అంతా మేత కోసం కేంటీనుకు వెళ్ళిపోయారు

నువ్వీ ఆఫీసులో ఎలా నెగ్గుకొస్తున్నావో గాని నాకు మాత్రం రోజుకో యుగంలా వుంది రాధా అన్నది సరోజ బాదగా

మరేం ఫర్వాలేదు కొన్నాళ్ళకదే అలవాటైపోతుంది డోంట్ టేక్ ఎవ్విరిథింగ్ సీరియస్‌లీ

ఏమో రాధా నేనిక్కడ ఎన్నాళ్ళో ఉద్యోగం చేయలేనేమోననిపిస్తోంది

ఉద్యోగమొచ్చిన తొలి రోజులలో నేనూ ఈ సెక్షనులోనే పనిచేసేదాన్ని నువ్వన్న ఈ వామనరావే నన్ను టీజ్ చెయ్యాలని అవసరమైతే నన్ను లొంగదీసుకోవాలని ప్రయత్నించాడు కాని వాడి ఆటలు నా దగ్గర సాగలేదు ఇలాంటి ప్రోబ్లమ్స్ మగవాళ్ళ మధ్య పనిచేసే ఆడవాళ్ళందరికీ కామనే ఇవి మనం మరొకరితో చెప్పుకోలేనివి అందువల్ల మనకు మనమే పరిష్కరించుకోవాలి అంది రాధ ఎంతో ఙ్ఞానిలా

వాడి ఆట కట్టించడానికి నువ్వేం చేసేదానివి? అడిగింది సరోజ ఎంతో ఆదుర్దాగా ఇప్పుడామెకు తను ఎదుర్కొంటున్న సమస్యలకి సొల్యూషను కావాలి

ఆమె అంతర్యాన్ని అర్థం చేసుకున్న రాద తన అనుబవాలు చెప్పసాగింది

నేను నీ అంత అందంగా వుండను అందుకే నువ్వు ఫేస్ చేస్తున్న ప్రోబ్లమ్స్ నాకెదురవలేదు ఐనా వామనరావు మాత్రం నన్ను ట్రాప్ చెయ్యడానికి ప్రయత్నించాడు

ఒక రోజు పార్కుకి రమ్మన్నాడు కాదనకుండా వెళ్ళాను మరోనాడు సినిమాకు రమ్మనమని ఆహ్వానించాడు ఊ ఆ అనకుండా అతనితో వెళ్ళాను ఇంకో రోజు హోటలుకి రమ్మనమని పిలిచాడు కాదనకుండా వాడితో వెళ్ళి వాడి చేత పాతిక రూపాయల బిల్లు ఇప్పించాను

ఒక రోజు ఇద్దరం సినిమాకు వెళ్ళాము పిక్చరు చాలా ఇంటరస్టింగ్‌గా వుండడం వలన అందులో పూర్తిగా లీనమైపోయాను అతడు నా చెవిలో నోరు పెట్టి ఐ లౌ యు రాదా అన్నాడు ఐ టూ అన్నాను నిన్ను తప్పకుండా పెళ్ళి చేసుకుంటానని వాగ్దానం చేసాడు వెంటనే నేనూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసాను

అటూ ఇటూ చూసి మెల్లగా నా బుజం మీద చెయ్యి వేసాడు నెమ్మదిగా ప్రక్కకు తప్పించాను

నీతో ఆ మాత్రం చనువుగా వుండకూడదా? చెవిలో గొణిగాడు

పెళ్ళయేదాకా వంటి మీద చెయ్యి వేయడానికి వీల్లేదు సీరియస్‌గా వార్నింగిచ్చాను

దాంతో దెబ్బతిన్నట్టయిపోయాడు అంతే మరునాడు నుండి ఆపీసులో సహితం ముఖం చాటేసుకుని తిరగడం ప్రారంబించాడు తేరగా దొరికితే ఆడపిల్లల్ని పాడు చెయ్యాలనుకునే అతడి నైజం నేను ముందే కనిపెట్టేసాను చివరకి అలాగే అయింది

నేనూ వాడికి అలాగే బుద్ధి చెప్పమంటావా? అడిగింది సరోజ

నీకూ నాకూ చాలా తేడా వుంది నువ్వు నాకంటే ఎంతో అందంగావుంటావు ఇందులో అతిశయోక్తి ఏమాత్రం లేదు అందువల్ల వాడు నిన్ను పెళ్ళి చేసుకోడానికి కూడా సిద్ధపడొచ్చు దానికి నువ్వు ప్రపేరయితే ప్రాబ్లం వుండదు

ఛ వాడితో నాకు పెళ్ళా వాడంటేనే నాకసహ్యం వాడి మీద కసి తీర్చుకోడానికే ఉపాయం ఆలోచిస్తున్నాను అంతేగాని రాజీపడటం కలలో మాట సమయం వచ్చింది గనుక చెప్తున్నాను నా ఎదలో మరో వ్యక్తి ఏనాడో చోటు చేసుకున్నాడు

అలాంటప్పుడు నువ్వు మరి సెన్సిటివ్‌గా వుండకూడదు కాలమే నీ పరిస్థితిని చక్కబెడుతుంది తొందరపడి ఏ నిర్ణయం తీసుకోకు సలహా ఇచ్చింది రాధ

కాఫీలు టిఫిన్లు ముగించుకుని స్టాఫ్ ఒక్కొక్కరూ రావడంతో వారి సంబాషణ అక్కడితో ఆగిపోయింది

* * * * *

నువ్వు తప్పకుండా పెళ్ళికి రావాలి వెడ్డింగు చేతికిచ్చింది రాధ

జరిగినకథ —3: కాల్‌గర్ల్‌గా మారిన సరోజను ఒక ఫైవ్ స్టార్ హోటల్లో కలుస్తారు వామనరావు మధు వామనరావుని చూసి అసహ్యించుకుంటుంది సరోజ మధు సరోజ గతం గురించి చెప్పమని అడుగుతాడు మొదట నిరాకరించినా తుదకు తన కథ మధుకి చెప్పసాగింది సరోజ సరోజ రవి ప్రేమించుకున్నారు సరోజ తండ్రి క్షయతో బాధపడుతూ ఉంటాడు తమ్ముడు పసివాడు వారిద్దరి బాధ్యత తనపై ఉండటం వల్ల సరోజ రవితో హాయిగా తిరగలేకపోతుంది సరోజకు టైపిస్టుగా ఉద్యోగం వస్తుంది ఆమె పని చేసే ఆఫీసులోని జోగినాధం వామనరావ్ కళ్ళన్నీ సరోజపైనే

పెళ్ళి ఎవరికి? ఆశ్చర్యపోతూ అడిగింది సరోజ

ఎవరికేమిటి నాకో అన్నది రాధ చిరునవ్వుతో

అలాగా! కంగ్రాట్యులేషన్స్ నువ్వు చాలా అదృష్టవంతురాలివి ఇంతకూ తమకు కాబోయే సోదుని గురించి చెప్పావు కాదు రాధ చక్కిలి నొక్కుతూ అంది సరోజ చిలిపిగా

అతని పేరు కృష్ణ అన్నది తల వంచుకుని సిగ్గు నబినయిస్తూ

రాధా కృష్ణ ముచ్చటగా వుంది జంట

ఇంతకూ అతనెవరనుకుంటున్నావ్?

తెలీదన్నట్టు ముఖం పెట్టింది సరోజ


రాజబహద్దూర్ రంగారావుగారబ్బాయి అనుకోకుండా మాకి సంబంధం తారసపడింది

తండ్రి పరిస్థితి ఏమి బాగులేక పోవడంవల్ల రాధ పెళ్ళికి వెళ్ళలేకపోయింది సరోజ ఐతే ఆ మరునాడు ఏర్పాటు చేసిన విందుకు రాధ కబుర్ల మీద కబుర్లు పెట్టడంతో బయలుదేరక తప్పలేదు

ఇలాంటి సందర్భాలకి వెళ్ళేటప్పుడు కట్టుకోవలసినంత మంచి చీరలు తనకేమి లేవు కనీసం విందుకైనా వెళ్ళకపోతే రాధ బాధపడుతుందని ఉన్న వాటిలో కాస్త శుభ్రమైన చీర వుతుక్కుని కట్టుకుంది

రాధమ్మ పెళ్ళి విందు ఊరంత ఆర్భాటంగా జరుగుతోంది ఎందరో ఆడవాళ్ళు ఖరీదైన పట్టుచీరలు కట్టుకుని మోయలేనన్ని ఆభరణాలు ధరించి విలువైన ఎహుమతులతో విందుకొస్తూ వుంటే సాదా వాయిల్ చీరతో ఆ ప్రాంగణంలో అడుగుపెట్టడానికి తనకెంతో సిగ్గేసింది

ఐనా రాధ కోసం తను లోపలకి వెళ్ళక తప్పదు ఒక నిర్ణయానికి వచ్చినదై ముందుకు సాగింది



ఐతే వారి ఎస్టేటుకి రాణీగారు కాబోతున్నారన్న మాట ఇక మీదట ఉద్యోగం చేయవలసిన అవసరముండదే చాలా శుభవార్త చెప్పావు రాధా! చెమర్చిన కళ్ళను వత్తుకుంది సరోజ

ఎట్టి పరిస్థితులలోను నువ్వు పెళ్ళికి మిస్ అవకూడదు సుమా

నో నాట్ ఎట్ ఆల్ నేను లేకుండా నీ పెళ్ళి జరగదమా! నెవర్ ఇమాజిన్

మరి నేను వెళ్ళొస్తాను అని చెప్పి ఆఫీసులో స్టాఫ్ అందరికీ ఇన్విటేషన్లు ఇవ్వడంలో లీనమైంది రాధ

* * * * *

తనను చూడగానే ఎంతో అభిమానంగా కౌగలించుకుని లోపలకు ఆహ్వానించింది రాధ

ఆమె అనురాగాప్యాయతలకు సరోజ కళ్ళు చమర్చాయి

సరోజ తను తెచ్చిన చిన్న రాధాకృష్ణుల ప్రతిమ కానుకగా ఇవ్వగానే ఉప్పొంగిపోయింది రాధ

నీ తాహతుకు తగ్గట్టు నేనేమి బహుమతులు తేలేకపోయినా

# కాల్ గర్ల్

రాధాకృష్ణుల ప్రేమలాగే మీ ఉభయులూ జీవితాంతం అన్యోన్యంగా వుండాలని ఈ చిట్టి కానుక పట్టుకొచ్చాను" అన్నది సరోజ చెక్కిలిపై జారిన ఆనందభాష్పాల్ని చీర చెంగుతో వత్తుకుంటూ.

"నువ్వు రావడమే నాకు చాల సంతోషంగా వుంది. ఎందరో వస్తారు. ఎన్నెన్నో బహుమతులు తెస్తారు. కాని నీలాంటి స్నేహితురాలి ఆదరాభిమానాలెలా వస్తాయి చెప్పు" అంది రాధ ఆమె రాకకు ఎంతగానో సంతోషిస్తూ.

"ఇంతకూ మీ ఆయన్ని పరిచయం చేసావుకాదు" అన్నది సరోజ కాస్త నిష్ఠూరంగా"

"సారీ, ఆ సంగతే మరచిపోయాను." అంటూ "ఏమండీ!" అని గట్టిగా పిలిచింది

ఆ పిలుపుకు ఒకతను చేతికర్రతో కొద్దిగా తడుముకుంటూ ఆమె వద్దకొచ్చాడు. కళ్లకు నల్లటి గాగుల్సు, ఖరీదైన వులెన్ సూటు, మెడలో బంగారు చైను, నాలుగువేళ్లకూ నాలుగు రాళ్ల వుంగరాలూ ... చూడ్డానికి జమిందారు బిడ్డలాగే వున్నాడు.

అతనిని నఖసిక పర్యంతం పరిక్షిస్తూ 'నమస్కారం' అంది రెండు చేతులూ జోడిస్తూ.

అతను కూడా ఎంతో వినయంగా ప్రతి నమస్కారం చేసాడు.

అతనిని చూడగానే సరోజకేదో అనుమానం రావడంతో భృకుటి ముడచింది.

"మా వారికి పుట్టు గుడ్డి" అంది రాధ ఆమె అనుమానాన్ని నివృత్తి చేస్తున్నట్లుగా.

అంతలో రాధ మామగారు అక్కడకొచ్చి ఎవరికో పరిచయం చేసే మిషతో కొడుకును తీసుకుపోయారు.

"అదేం రాధా, ఇలాంటి నిర్ణయం తీసుకున్నావేం?" బాధాతప్త హృదయంతో బరువుగా అన్నది సరోజ.

"అతనికి గుడ్డైనంత మాత్రాన ఏమయింది? మనిషి మంచివాడు. బోలెడంత ఆస్తి ఉంది. మా నాన్న ఎలానూ నాకు కట్నాలిచ్చి పెళ్లి చేయలేడు. ఎల్లకాలం అతనికి భారమై, జీవితాంతం కన్యగా వుండిపోయేకంటే ఒక మంచి వ్యక్తికి వాడు గుడ్డివాడైనా, అవిటివాడైనా భార్యనై ముత్తైదుననిపించుకుంటేనే జీవితానికి పరిపూర్ణత, బ్రతుక్కో సార్ధకత సిద్ధిస్తుంది " అంది రాధ వేదాంతిలా.

రాధ దొడ్డ హృదయానికి అత్యంత అచ్చెరువొందింది సరోజ.

"పోనీలే, నీకు నచ్చిన సంబంధం చేసుకున్నావు. అంతేకాదు. ఒక మంచి వ్యక్తికి జీవితాన్నిచ్చావు. నువ్వు మామూలు మనిషివి కాదు దేవతవు రాధా" అంది ఆమె వ్యక్తిత్వాన్ని స్తుతిస్తూ.

వామనరావు, జోగినాధం అక్కడికి రావడంతో వారి సంభాషణ ఆగిపోయింది. సరోజను కూర్చోమని చెప్పి ఎటో వెళ్లింది రాధ.

"ఏమండి సరోజగారూ, రాధ పెళ్లికి రాలేదేం?" పలకరించాడు వామనరావు.

విధిలేనట్లు పెదిమలు విరిచి 'లేదు' అన్నది సరోజ.

"ఆఖరికి రాధ ఒక గుడ్డివాణ్ణి చేసుకోవలసి వస్తుందని నేను ఎన్నడూ అనుకోలేదు."

అతడి పలుకులలో ఎగతాళి ధ్వనిస్తోంది.

"ఆమె తన ఇష్టప్రకారం తనకు నచ్చినవాణ్ణి చేసుకుంది. ఇందులో మనమెవరం సానుభూతిచూపనవసరం లేదు"

"ఆలస్యం అవుతున్నకొద్దీ ఆడదానికి మంచి సంబంధం రావడం గగనమైపోతుంది. చివరకి ఏదో ఒకదానితో సరిపెట్టుకోవాలి."

వామనరావు మాటలు వింటుంటే ఎంతో అసహ్యమేసింది సరోజకు.. నన్ను కాదని కాలయాపన చేస్తే నీ బ్రతుకూ ఇంతే అవుతుందన్న అర్థం స్ఫురిస్తోంది.

"మీరన్న సూత్రం మగవారికి కూడా వర్తిస్తుందన్న సంగతి మరచిపోయినట్లున్నారు" అంది కోపంగా.

"అదేమిటో యే అలా అంటావు. రాధ వెర్రిదేమి కాదు. లక్షలకి వారసురాలు కావచ్చునని ఈ నిర్ణయం తీసుకుంది. డబ్బు, హోదా వున్నప్పుడు సరదాలు తీర్చుకోడానికి ఎవర్ని పిలుస్తే రారు?" అన్నాడు జోగినాధం.

"ముసలి నక్క. వీడి బుద్ధి పుడకల్లో పెట్టే వరకు పోదు." కసిగా మనసులో అనుకుంది సరోజ.

విందు పూర్తయిన వెంటనే రాధ దగ్గర శలవు తీసుకుని ఇంటిముఖం పట్టింది సరోజ.

రాధ ఒక గ్రుడ్డివాణ్ణి తన జీవిత భాగస్వామిగా ఎందుకెంచుకుందో ఎంత ఆలోచించినా ఒక పట్టాన సమాధానం దొరక లేదామెకు. ఆలోచిస్తూ, ఆలోచిస్తూ నిద్రాదేవి వొడిలో వొరిగిపోయింది.

"హల్లో సరోజగారూ, హవ్ డుయుడు?" ఆఫీసులో అడుగు పెడుతూనే పలకరించాడు వామనరావు.

వాడిని చూడ్డంతో నే వళ్లు మండిపోయింది సరోజకి.

"ఫైన్" అంది పెదిమలపై బలవంతంగా చిరునవ్వు తెచ్చుకుంటూ.

"మీ కోసం అరగంటబట్టి వెయిట్ చేస్తున్నానంటే నమ్మండి"

ఎందుకన్నట్లు చిరాగ్గాముఖంపెట్టింది సరోజ.

"అబ్బే మరేం లేదండి 'సంగమ్'లో సరిక్రొత్త పక్చరు రిలీజైంది. మనిద్దరి కోసం రెండు టిక్కట్లు రిజర్వు చేయించాను." అన్నాడు ఆమె ముఖకవళికలను జాగ్రత్తగా పరిశీలిస్తూ.

"అలాంటి అలవాటు లేదు" అందామె నిర్లిప్తంగా.

"అలవాటుకేముందండి. ఒకే ఆఫీసులో పనిచేస్తున్నాం. కాస్త ఫ్రెండ్లీగా మూవ్ అవమంటున్నాను."

"అలాంటి పొరపాటు ఆలోచనలు మొదడులోనికి రానీయకండి" చెంపదెబ్బ కొట్టినట్లు చెప్పి చకచకా వెళ్లి తన సీట్లోకెళ్లి కూర్చుంది సరోజ.

"పోనీలెండి. మీరొస్తారేమోనని ఎంతో ఆశపడ్డాను." సణుగుతూ అక్కడ నుండి చల్లగా జారుకున్నాడు వామనరావు.

ఒక సీనియర్ క్లార్కు వామనరావు పాటి చేయలేడు కాబోలు. వాడంటేపడి ఛస్తుంది. నేనంటేనే మండిపడుతుంది". ఆమెకు వినిపించేలా గట్టిగా అన్నాడు జోగినాధం.


ఏ ~ ~సింది సరోజ.

ఆ ~ ~పులకు తట్టు ~ ~ ~ ~కుంటూ ఫైల్లోకి తలదూర్చాడు జోగినాధం.

అప్పుడే సెక్షన్ హెడ్ దగ్గర నుండి కబురు రావడంతో లేచి అతని వద్దకు వెళ్లింది సరోజ.

కొంప తీసి తనమీద కంప్లైంటు చేస్తుందేమోనని కంగారుపడ్డాడు జోగినాధం. అంతలోనే, ఇన్నేళ్ళ సర్వీసున్న తను ఆమాత్రం ఆడకూతురి మాటలకు సమర్ధించుకోలేడా?" అనుకుని స్థిమితపడ్డాడు.

"మిస్ సరోజా, అర్జంటుగా టైపు చేయమనిచ్చిన కాగితాలైపోయాయా" అధికార ధోరణిలో అడిగాడు సెక్షన్ హెడ్ రామస్వామి.



"ఐపో వచ్చాయి సార్. కొద్దిగా వర్కుంది. అరగంటలో మీకు పంపిస్తాను." అన్నది సరోజ నమ్రతగా.

"గుడ్ ... తొందరగా కాని. మన సెక్షన్‌లో ఎప్పటి పని అప్పుడే అయిపోవాలి. పెండింగులో వుండటానికి వీల్లేదు. ఏజ్ ఎ సెక్షన్ హెడ్‌గా నీకిచ్చే ఎడ్వైజ్ ఇదే"

"ఐ విల్ సెర్టన్లీ ఫాలో యువర్ ఇన్‌స్ట్రక్షన్స్. బట్ వన్ థింగ్ సార్ ...."

ఏమిటన్నట్టు చూసాడు రామస్వామి.

ఓ క్షణం తటాపటాయించి, "అమ్మాయిల్ని అల్లరిపెట్టడమే ధ్యేయంగా పెట్టుకున్న మీ స్టాఫ్‌లో మాలాంటి ఆడవాళ్ళు పనిచేయడం కష్టం" ఉండబట్టలేక ఫిర్యాదు చేసింది సరోజ.

"ఎవర్ని గురించి నువ్వనేది? అడిగాడు రామస్వామి.

"ఎవరేమిటి అంతా అలాంటివారే. మీరు పర్టిక్యులర్‌గా పేరు అడుగుతున్నారు కాబట్టి చెప్తున్నాను. ఆ జోగినాధంగారి ప్రవర్తన నాకేం నచ్చలేదు. అడుగడుగునా అసభ్యంగా మాట్లాడుతూ నన్ను ఇన్‌సల్టు చేయడానికి ప్రయత్నిస్తున్నారు."

"ఐ. సీ. అర్థమయిందిప్పుడు. అమ్మా! నువ్వేమి అనుకోనంటే నేనో సలహా ఇవ్వనా?" అన్నాడు రామస్వామి చూస్తున్న ఫైలు ఆపి.

"చెప్పండి" అందామె.

"మరేంలేదు. ఒక సంస్థలో ఆడా మగా కలిసి పనిచేసేటప్పుడు ఇటువంటివి కామన్. గట్టిగా పట్టించుకోకూడదు. ఎవరైనా ఏదైనా కామెంటు పాస్ చేస్తే వినీ విన్నట్టు వూరుకోవాలి. అనుభవం లేక అలా మాట్లాడుతున్నావు. అందమయిన అమ్మాయిని చూస్తే మగాళ్ళ మనసులు వూరుకుంటాయా?"

"మీరిచ్చే సలహా ఇదేనా?" కోపంగా అడిగింది సరోజ.

"కాక మరేం చేయమంటావ్. వాళ్ళంతా గత పదేళ్ళుగా పని చేస్తున్న పెర్మనెంట్ స్టాఫ్. నువ్వు ... నిన్న కాక మొన్న వచ్చిన టెంపరరీ టైపిస్టువి. నువ్వు కంప్లైంటు చేసావు కదా అని ఈ రోజు జోగినాధాన్ని, రేపు వామనరావుని ... ఇలా నీ కోసం ఎంతమంది మీద యాక్షను తీసుకోమంటావ్?"

"మీ సలహాకు థాంక్స్"

"ఇదిగో అమ్మాయ్, నువ్వు అబలవని, ఏ ఆధారం లేనిదానివని కనికరించి ఆఫీసులో పోస్టు క్రియేటు చేసి ఉద్యోగమివ్వడం జరిగింది. తలబిరుసుగా వుంటే ఎన్నాళ్ళో పనిచేయలేవిక్కడ. మైండ్ ఇట్, ఎండ్ డు యువర్ డ్యూటీ. గో ఎవే."

రామస్వామి మాటలకి ఖిన్నురాలైంది సరోజ. ఈ మగాళ్ళంతా వొక్కటే. రోలొచ్చి మద్దెలతో మొరపెట్టుకున్నట్టయింది తన అవస్థ.

మరి మారు మాట్లాడకుండా తన సీట్లోకొచ్చి కూర్చుంది. ఏ పనిచేయడానికి మనసు పోవడంలేదు. రామస్వామితో అనవసరంగా ఫిర్యాదు చేసానేమోనని మధనపడింది. తలపట్టుకుని దిగాలుగా కూర్చుంది.

"వోయ్ వామన్‌రావ్" పిలిచాడు జోగినాధం

"సార్"

"మనమంటే ఏమిటో ఇప్పుడర్థమై తల తిరిగినట్టుంది" అన్నాడు ఆమెను వుడికిస్తున్నట్టుగా.

సరోజ మింగేసేట్టు చూసింది వారిద్దరి వైపు.

"పోనీ కేంటీనుకైనా రండి. కలిసి కాఫీయైనా పుచ్చుకుందాం" అన్నాడు వామనరావు సరోజను వోర కంటితో చూస్తూ.

"యూ ... బ్లడీ" పళ్ళు కొరికింది సరోజ.

"సారీ మేడమ్" అంటూ లేచాడు వామనరావు.

"పదవోయ్ వామనరావ్, కాస్త వేడి వేడిగా టీ పుచ్చుకుందాం. కలిసి త్రాగడానికైనా అదృష్టముండాలి" అంటూ వామనరావుని తీసుకుని వెళ్ళిపోయాడు జోగినాధం.

లంచ్ అవర్ కావటంతో ఆఫీసులోని స్టాఫంతా టీలకని, టిఫిన్లకని ఒక్కొక్కరూ వెళ్ళిపోయారు.

(ఇంకా ఉంది)

# వ్యక్తిగతం



కుమారి చంద్రికా కెనియా మహారాష్ట్ర విద్య, న్యాయ, ఉపాధికల్పన శాఖల సహాయ మంత్రి. ఈమె 1976లో క్రికెట్ ఆడటం ప్రారంభించి రెండేళ్ల తర్వాత మనదేశం తరపున ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లతో ఆడి ఆ ఆట నించి విరమించుకున్నారు. ఈమె తొలి మహిళా క్రికెట్ వ్యాఖ్యాత కూడా. భారతదేశానికి ఆస్ట్రేలియాకీ జరిగిన ఒక పోటీకి ఈమె వ్యాఖ్యాతగా వ్యవహరించారు. మధ్య బొంబాయిలోని డోంగ్రిలో ఈమె జన్మించారు. రాజకీయాలలో ప్రవేశించి జనతాపార్టీ అభ్యర్థిగా 1978లో పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం ఆమె యువజన కాంగ్రెసు న్యాయ సహాయ విభాగంలో చేరారు. మహారాష్ట్రలో అతి చిన్నది, 92 వేల మంది ఓటర్లు మాత్రమే గల (బొంబాయిలోని) ఉమర్‌ఖాదీ నియోజక వర్గానికి ఈమె ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మాతృభాష గుజరాతీ తో పాటు ఈమెకి హిందీ, మరాఠీ, ఇంగ్లీషు భాషలు కూడా వచ్చు ... □



కుమారి ప్రీతి దక్షిణ భారతదేశంలో విమాన చోదకురాలిగా లైసెన్స్ పొందిన తొలి మహిళ భారతదేశంలోని మహిళా పైలట్‌లలో ఎనిమిదవ వారు. 26 ఏళ్ల వయసు గల ఈమె మద్రాసులో ఎం. ఎ. చదువుతున్నారు. మార్చి మొదటి వారంలో ఈమే పైలట్‌గా అర్హత సంపాదించటానికి అవసరమైన 250 గంటలకన్నా 26 గంటలు ఎక్కువే విమానాన్ని నడిపారు. 1981లోనే ఈమె విమానాలు నడపడంలో శిక్షణ పొందటం ప్రారంభించారు. ఎం. ఎ. పరీక్షలు కాగానే ఇండియన్ ఎయిర్‌లైన్స్‌లో పైలట్‌గా ఉద్యోగంలో చేరాలనుకుంటున్నారిమె. విమానాలు నడపాలన్న తమ చిన్ననాటి కల నిజమైందని, అందుకు తమ తల్లిదండ్రులు ప్రోత్సాహమే కారణమని ఈమె వివరించారు. ఈమె తండ్రి శ్రీ సుందర్‌రామ్ బెంగుళూరులోని ఐ. టి. ఐ. లో అధికారిగా ఉన్నారు. ఈమె సోదరులిద్దరూ టెన్నిస్ క్రీడాకారులు. □

# వారఫలం

**20-6-1986 శుక్రవారం నుండి 26-6-1986 గురువారం వరకు**

★ **మేషం :** అన్ని రంగాలలో ఉత్తమ ఫలదాయక వారమని గ్రహించాలి. 'కృషితో నాస్తి దుర్భిక్షమ్' గదా! వ్యాపారమందు యింకా కృషి అవసరం. నూతన ప్రయోగాలు అవసరం. ఏ విధంగా ధన లోపం ఏర్పడదు. అధిక శ్రమకరమైనా లాభించే వారమే. స్త్రీలకు: ధనలబ్ధికి, ఆరోగ్య రీత్యా పెంపునకు అనుకూల వారమే.

★ **వృషభం :** ఒకటి రెండు వ్యవహారాలలో వెనుకబడినాము అని బెంగపడకండి, ఒకటి రెండు సమయాలలో అపజయం కలిగినంత మాత్రాన మునిగిపోయేది ఉండదు, పట్టుదలతో కాలక్షేపం. పెద్దలవలన జరుగవలసిన పనులుంటే సుకరంగా నెరవేరుతాయి. స్త్రీలకు: క్రొత్త వస్తువులు సేకరించుకొనుటకు, ఒకవేళ కొందరు వాహనం సేకరించుకొనుటకు అనువైన వారం.

★ **మిధునం :** అన్ని విధాలా అనుకూల వారంగా, శుక్రవారమే గ్రహింపగలుగుతారు. మిత్ర సంపదకు లోటు లేదు. కళారంగాన సదవకాశాలు లభ్యమగుటలో ఆక్షేపణ లేదు. ప్రసిద్ధుల మైత్రికి కొదువలేదు. అయినా ఓర్పుతో సంచరించి కార్య రంగాన అనుకూలత సాధించుట మేలు. స్త్రీలకు: అధిక విద్యార్జనకు, దూరపు ప్రయాణమునకు అనుకూల వారం.

★ **కర్కాటకం :** చుట్టు ప్రక్కల వారితోగాని, పరిచితులతో గాని జాగ్రత్తగా సంచరించాలి. అధికారులతో మాట పడకుండా చూచుకోవాలి. వ్యవహారం ఏదయినా ఉంటే సానుకూలం కాగల వారం. ఆందోళన పడకండి. స్త్రీలకు: నూతన వ్యక్తుల పరిచయం, బంధు గోష్ఠి, శుభవార్తా శ్రవణం. గ్రహించండి.

★ **సింహం :** వ్యక్తిగతంగా మీరు గావించే పనులు శ్లాఘించ తగినవే, పరోపకార పారీణత అభినందింప తగినదే. అయినా, వ్యక్తులంతా ఒక్క రీతిగా నుండరు గనుక వెనుక ముందులాలోచించి మెలగాలి. వృత్తి యందు పెంపు, రాజకీయంగా ఉత్తేజకరం. స్త్రీలకు: ఆ పనీ, ఈ పనీ చేసికొని ఎంతో పొగొట్టుకున్నారు. తొందరపడకండి. వారఫలం ఉత్తమం గాదు.

★ **కన్య :** మీ పద్ధతి యందే క్రమంగా సాగి పొండి. మీ ఆలోచనలనే అమలులో పెట్టండి. లాభదాయకంగా అన్ని రంగాలలో పరిణమించినదని గ్రహిస్తారు. ఉద్యోగ రీత్యా కొందరకు 'ప్రమోషన్లు' అందుతాయి. స్త్రీలకు: నాట్య నాటక, కళా రంగాన సర్వానుకూలత, ధనలబ్ధికి అవకాశంగల వారం. గ్రహించాలి.

★ **తుల :** ఎవరు మంచివారో, ఎవరు కారో, అంతా పరిచితులే గదా! తెలిసికోలేక పోతారు. వ్యాపారం చేసేలాగైతే పెద్దగా ప్రోత్సాహకరమైన వారంగాదు. రాజకీయంగా మరీ మేలుగాదు. జాగ్రత్తగా కాలక్షేపం చేయటం శ్రేయం. స్త్రీలకు: వస్తు సేకరణ, ఉద్యోగ రీత్యా పెంపు, బంధు సమాగమం.

★ **వృశ్చికం :** గ్రహానుకూలత లేదు. పరిశ్రమించవలె గాని దిగజారిపోవటం తగదు, నిరుత్సాహతనందరాదు. రాబడిలో లోపం చెప్పక తప్పదు. వ్యాపారాన అధిక లాభార్జనకు అవకాశం లేదు. 'దుర్వార్తా శ్రవణం' కొందరకు తప్పదు. స్థితి యందు స్వల్పంగా పెంపు చెప్పవచ్చు. స్త్రీలకు: ఇంట దొంగతనమో, సాటి వారి మోసమో కొందరకు చెప్పనైన వారం.

★ **ధనుస్సు :** భిన్న భిన్న మార్గాలలో ఖర్చులు ఎదురవుతాయి. అధిక వ్యయం చేయవలసిన వారంగా కనిపిస్తుంది. రాజకీయ మిత్రుల ఆదరణ లభ్యమవుతుంది. విలువైన వస్తువులు సేకరించుటకు అవకాశమేర్పడుతుంది. స్త్రీలకు: ఆభరణ ప్రాప్తి, ఆరోగ్యమందు వృద్ధి, ప్రజాసేవకు దిగవలసిన పరిస్థితి కొందరకు చెప్పవచ్చు.

★ **మకరం :** ఉత్సాహ జనకమైన వారం. మాటకు విలువ పెంపొందిందని గ్రహింపగలుగ తారు. ఆరోగ్యమందు, ఆదాయమందు కొంత పెంపు చేకూరుతుంది. విద్యావంతుల పరిచయం ఏర్పడుతుంది, తద్వారా మేలున్నది. స్త్రీలకు: వ్యవహార విజయం, ఆరోగ్యమందు పెంపు, నూతన మిత్ర కలయిక, బంధు సమాగమానికి అనుకూలమైన వారం


★ **కుంభం :** చేసే వ్యాపారంలో చికాకులు రానున్నవి. కొందరు ప్రభుత్వ పరంగా యిబ్బందులకు గురి కావలసి రావచ్చు. కొందరు తీవ్రమయిన విమర్శలకు గురి కాగలరు. 'ప్రమోషన్' లభ్యం కాగలదనే శుభవార్త వింటారు. సాహితీ రీత్యా కొందరకు చక్కని అవకాశాలు లభ్యం కాగలవు స్త్రీలకు: ఆరోగ్య రీత్యా, ధన రీత్యా మేలైన వారం.

★ **మీనం :** ఏ వ్యవహారమయినా, సానుకూలం గావించుకోవాలంటే, వెనుకు ముందులాలోచించి మెలగండి. వృధాగా డబ్బు వ్యయించటం క్షేమంగాదు. సమయానికి అక్కరకు వచ్చే వారు ఒక్కరు ఉండరు గ్రహించాలి. శుభ కార్యాలు అతి శ్రమ మీద నెరవేర్చగలుగుతారు. స్త్రీలకు: ప్రయాణాలుంటాయి. అందు లాభం పొందుటకు బదులు, వస్తువులో, డబ్బో, రికార్డో పోగొట్టుకొంటారేమో జాగ్రత్త. ఇంతకు మతి మరుపే కారణం.

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

# గుడ్డివాడు

## మాడుగుల కృష్ణకుమారి



"ఇదిగో ఓసారిలా వస్తావు" వంట గది బయట నుండే భార్యను పిలిచాడు బలరామయ్య.

"ఏమిటి?" అంటూ బయటకు వచ్చింది పార్వతమ్మ చేస్తున్న వంట సగంలో వదిలి.

"ఉత్తరం వచ్చింది" ముభావంగా చెప్పాడు.

"ఎక్కడ్నుంచో చెప్పనిదే నాకెలా తెలుస్తుందండీ" అందావిడ.

"అదే చెఱుకువాడ వాళ్ళు రాశారు. మనమ్మాయి నచ్చిందిట. జాతకాలు కూడ బాగున్నాయిట. ఈ నెల 20న తాంబూలాలు పుచ్చుకుందాం, మీకు కూడా అంగీకారమయితే తెలియ చెయ్యమని రాశారు." అన్నాడాయన ఉత్తరంలోని సంగతులు భార్యకు చెపుతూ.

"అయ్యో, మీ ఇల్లు బంగారంకాను. సంతోషం కల్గించే ఈ శుభవార్తను ఇలాగేనా చెప్పటం?"

"ఏడుకొండల వాడా, తండ్రీ ఇన్నాళ్ళకి నా మొర ఆలకించావా" అని దేముడి గది వైపు తిరిగి దణ్ణం పెట్టిందావిడ ఆనందంగా.

"ఆ దణ్ణాలు తర్వాత కానీ, ముందు నే చెప్పేది విను. కట్నం ఇరవై వేలు, పై ఖర్చు ఓ పదిహేను వేలు, కలిసి ముప్పై అయిదు వేలు అవుతుంది. వున్న క్షణాన అంత డబ్బు – మాట పూర్తి చెయ్యలేక ఆగిపొయ్యాడు.

"ఎందుకండీ అలా డీలా పడిపోతారు. మన డబ్బు పెద్దాడి దగ్గర ఉందిగా, ఎప్పుడు అవసరం వస్తే అప్పుడు అడగండి, ఇస్తాను అన్నాడా లేదా?

"అన్నాడనుకో. కానీ ఈ మధ్య ఒకటి రెండుసార్లు ఈ విషయం గురించే రాశాను. మళ్ళీ వాడి దగ్గర్నుంచి జవాబే లేదింతవరకు."

"ఆ, వుద్యోగాల హడావిడిలో పొద్దున్న పోయి రాత్రికి వస్తాడు. వాడికి తీరుబడి వుండక రాసి వుండడు. దుర్గ పెళ్ళి కుదిరిందని వివరంగా రాయండి. వాడే డబ్బు పట్టుకుని చక్కా వస్తాడు.

భార్య ఆలోచన ఆయనకు నచ్చినట్లుగా లేదు.

"పోనీ ఓసారి స్వయంగా వెళ్ళొస్తే బాగుంటుందేమో" అన్నాడు సలహా కోసం భార్య ముఖం వైపు చూస్తూ.

"మహరాజల్లే వుంటుంది. తాంబూలాలకి కూడా ఆట్టే టైము లేదు. ఈ ఉత్తరాలకన్నా మనిషి వెళ్ళటమే నయం."

"అయితే వడ్డించెయ్యి మరి. రెండు గంటలకు బస్సుంది" అన్నాడు దణ్ణెం మీది తువ్వాలు అందుకుంటూ.

"నాదెంత మీరు స్నానం చెయ్యటమే తరువాయి" అంది వంట గదిలోకి వెడుతూ.

* * *

రిక్షా దిగుతున్న తండ్రిని చూసి తెల్లబోతూ "ఏమిటి నాన్నా హఠాత్తుగా ఇలా వచ్చారు?" అన్నాడు సత్యం.

"పనుండి వచ్చాను లేరా. అవును పిల్లలు కోడలు ఏరి కనపడరే?" అన్నాడాయన చెప్పులు వదులుతూనే.

"విమల లోపల వుంది. పిల్లలింకా కాలేజి నుంచి రాలేదు."

"ఏం మామయ్యా కులాసాగా వున్నారా?" అని ప్రశ్నిస్తూనే మంచి నీళ్ళు అందించింది కోడలు.

ఆఁ ఆఁ అంటూనే మంచినీళ్ళు అందుకున్నాడు.

త్రాగటం పూర్తి చేసి కండువాతో ముఖం తుడుచుకుని "దుర్గ పెళ్ళి కుదిరిందమ్మా" అన్నాడాయ.

"అలాగా చాలా సంతోషం" అంది విమల.

"తండ్రి ఎందుకు వచ్చాడన్న విషయం పూర్తిగా అర్థం అయింది సత్యానికి.

"విమలా నాకూ, మా నాన్నగార్కి కాఫీ ఇచ్చి త్వరగా వంట చెయ్యి అన్నాడు భార్యని.

కాఫీ త్రాగుతూనే కబుర్లు చెపుతున్నాడుసత్యం.

ముసుగులో గుద్దులాట అనవసరం అనుకున్న బలరామయ్య తను వచ్చిన విషయం బయట పెట్టాడు.

"ఇంత త్వరలో చెల్లాయి పెళ్ళి కుదురుతుందని అనుకోలేదు నాన్నా, అందుకే ఆ డబ్బుతో పైన ఓ రెండు గదులు వేయిద్దామని నిన్ననే ఐరన్ సిమెంటు తెప్పించాను. పెద్దగా పిల్లలకు నేనేం పెట్టలేక పోయినా, చెరో వాటాగా వుంటే, భవిష్యత్తులో వాళ్ళకి ఆసరాగా వుంటుందని నా అభిప్రాయం. ఆ డబ్బు ఇవ్వనని మాత్రం మీరు అనుకోవద్దు. ఎప్పటి కయినా ఇచ్చేస్తాను. ఇప్పుడు మాత్రం నన్నిబ్బంది పెట్టకండి."

చావు కబురు చల్లగా చెప్పాడు.

ఇప్పుడున్న అవసరానికి ఎప్పుడో డబ్బిస్తానంటు న్నాడు కొడుకు.

ఆ మాటలు వింటున్న బలరామయ్యకు నోట మాటే రాలేదు.

చేష్టలుడిగిన వ్యక్తిలా వుండిపోయాడు.

సత్యం కొడుకులిద్దరూ కాలేజి నుంచి వస్తూనే కాఫీ త్రాగి హడావిడిగా తయారయి మళ్ళీ బయటకు వెళ్ళిపోయారు.

"ఎక్కడికిరా? అన్నాడాయన కొడుకుని.

"షార్టు హ్యాండుకి నాన్నా. టైపు, షార్టు హ్యాండు వుంటే భవిష్యత్తులో ఉద్యోగాలకి అట్టే శ్రమపడ నక్కర్లేదు."

"అవునులే" అన్నాడాయన ఏదో ఆలోచిస్తూ.

అన్యమనస్కంగానే భోజనం ముగించాడు.

పడుకున్నాడన్న మాటేగానీ నిద్ర రాకపోగా ఆలోచనలు గతం వైపు మళ్ళాయి.

## ఆడపిల్ల

ప్రతి
ఆడపిల్ల
ఓ స్వాతి
చినుకు!
మంచి
మగవాడనే
ఆల్చిప్పలో
ఆ చినుకు
పడినపుడే
ఆమె జీవితం
మంచి ముత్యమై
భాసిస్తుంది.

—గిడుగు లక్ష్మీదత్

## గుడ్డివాడు

ముగ్గురు ఆడ పిల్లలు, ఇద్దరు మగ పిల్లలతో ముచ్చటయిన సంసారం బలరామయ్యది. చదువులు పూర్తవగానే ఉద్యోగాలతో పాటే పెళ్ళిళ్ళు కూడా చేసుకుని చెరో వూరు వెళ్ళిపోయారు కొడుకులిద్దరూ.

సర్వీసులో వుండగానే ఇద్దరి ఆడపిల్లల పెళ్ళిళ్ళు చేశాడు.

మిగిలింది మూడవ కూతురు దుర్గ.

ఆ పిల్ల డిగ్రీ పూర్తవటము, బలరామయ్య రిటైర్ కావటము ఏక కాలంలో జరిగినాయి.

సర్వీసు పూర్తి అయినందుకు మొత్తంగా ఓ యాభై వేలు చేతికి వచ్చాయి.

పది వేల రూపాయలు ఖర్చు పెట్టి ఇంటి మీద పెంకు మార్పించి మైనర్ రిపేర్లు చేయించాడు.

మిగిలింది కూతురి పెళ్ళి నిమిత్తం బ్యాంకిలో వేశాడు.

పాతిక వేలు కూతురి పెళ్ళికి ఖర్చయినా, మిగిలిన దాంట్లో తనకే అక్కర వచ్చినా కొడుకులను అడక్కుండా జీవితం గడపాలన్నది ఆయన నిర్ణయం.

తన అనంతరం ఇల్లు కొడుకులకి వచ్చేలా విల్లు కూడా రాయాలనుకున్నాడు. హఠాత్తుగా ఓ రోజు వచ్చిన సత్యం-

"ఇల్లు కట్టుకోవటాన్కి మా ఆఫీసు వాళ్ళు లోను ఇస్తారు, కానీ ఆ డబ్బు చేతికి వచ్చేసరికి ఓ పది రోజులైనా పడుతుంది. మార్కెటులో కలప రేటు రేపట్నుంచి పెరిగిపోతోంది. అర్జంటుగా కలప కొనాలి. ఓ యాభై వేలు సర్దండి నాన్నా లోను రాగానే ఇచ్చేస్తాను" అని జాలిగా అడిగాడు.

కొడుకలా అడుగుతాడని వూహించని బలరామయ్యకు ఏం చెప్పాలో తెలియక-

"అది దుర్గ పెళ్ళికని వేసిన డబ్బురా సత్యం" అన్నాడు.

"నాకా సంగతి తెలుసు నాన్నా లోను డబ్బు చేతికి రావటం తరువాయి మీ డబ్బు మీకిచ్చేస్తాను. సరేనా" అన్నాడు నమ్మకంగా.

ఇంకేం మాట్లాడలేక అప్పటికప్పుడు బ్యాంకికి వెళ్ళి నలభై వేలు డ్రా చేసి తీసుకువచ్చి కొడుక్కిచ్చాడు.

త్వరలోనే డబ్బు తప్పకుండా ఇచ్చేస్తానని చెప్పి వెళ్ళిన కొడుకు మళ్ళీ ఆ వూరి ముఖం కూడ చూడలేదు.


దుర్గకి సంబంధాలు చూడడం మొదలు పెట్టాడు బలరామయ్య.

ఆ మిషతోనే ఒకటి, రెండుసార్లు సత్యానికి వుత్తరాలు రాస్తే-

పెళ్ళి కుదరగానే చెప్పండి డబ్బు ఇచ్చేస్తాను అని బదులు రాశాడు.

ఒకటి నచ్చితే మరొకటి నచ్చక మూడేళ్ళ తరువాత ఈ సంబంధం ఖాయం అయ్యింది. ఏ మనిషికయినా పుచ్చుకునేటప్పుడున్న, ఆందోళన ఇచ్చేటప్పుడు వుండదని కొడుకు ద్వారా మరోసారి



# భారతి

సాహిత్యాభిమానులకు ★ చక్కటి అవకాశం!

## చందాదారుగా చేరండి!

## ఆదా చేయండి రు 11 దాకా!

ఏజంటు ద్వారా భారతి సంవత్సరం చందా రు. 48.

పోస్టు ద్వారా అయితే భారతి సంవత్సరం చందా రు. 51.

కాని మీరు రు 40 ముందుగా ఒకేసారి చెల్లిస్తే మీకు ఒక సంవత్సరం పాటు భారతి అందుతుంది!

★ అంటే రు. 11 దాకా ఆదా చేసుకో వచ్చునన్న మాట!

రు. 40 చందా మొత్తాన్ని "ఆంధ్రపత్రిక" (గాంధీనగర్, విజయవాడ)కి మని ఆర్డరు ద్వారాగాని, డిమాండు డ్రాఫ్టు ద్వారాగాని పంప ప్రార్దన. ఏజెంటుకి గాని ఇతరులకి గాని చెల్లించ వద్దని మనవి.

ఈ క్రింది కూపనుని నింపి డిమాండు డ్రాఫ్టుతో గాని, మనీ ఆర్డరుతో గాని జతపరచి పంపాలని మనవి.

★ మీరు ఉన్నచోట ఏజెంటు ఉంటే ఏజెంటు ద్వారా భారతి సరఫరా చెయ్యబడు తుంది.

★ ఏజెంటు లేకపోతే భారతి మీకు పోస్టులో అందుతుంది!

★ చందా మొత్తాన్ని ఇతరులకి ఇవ్వరాదు! నేరుగా ఆంధ్రపత్రికకే చెల్లించాలి!




---

నేను "భారతి" మాస పత్రికకు చందాదారునిగా చేరదలుచు కున్నాను. చందా పైకము రు. 40 డి. డి./ ఎం. ఒ. ద్వారా పంపుతున్నాను.

పేరు : ______________________

చిరునామా : ______________________

______________________

చందాదారుని సంతకం

# సంస్కృతంలో హరికథాగానం చేసే కుమారి ఉమామహేశ్వరి

కుమారి దాలిపర్తి ఉమామహేశ్వరి సంస్కృతంలో హరికథాగానం చేసి పేరు తెచ్చుకున్న పాతికేళ్ళ యువతి. గత నవంబరులో ఉజ్జయినిలో జరిగిన అఖిల భారత కాళిదాస ఉత్సవాలలో సంస్కృతంలో 'కుమార సంభవం' హరికథాగానం చేసి ప్రశంసలని అందుకున్నారు.

మచిలీపట్నానికి చెందిన కుమారి ఉమామహేశ్వరి తమ 12వ ఏటనే హరికథాగానం చెయ్యటం మొదలు పెట్టారు. కర్నాటక సంగీతంపై ఆమెకిగల అభిరుచే హరికథాగానంపై ఆసక్తి కలిగించింది. అనంతరం ఆమె రాజ మహేంద్రవరం సమీపానగల కపిలేశ్వర-పురంలోని హరికథా పాఠశాలలో చేరి నాలుగేళ్ళు అధ్యయనం చేసారు. హరికథాగానంలో పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమా పొందారు. సంస్కృత, తెలుగు భాషలలో 16 హరికథలు చెప్పగల ప్రజ్ఞాశాలి ఈమె.

ఆంధ్రప్రదేశ్‌లోని దాదాపు అన్ని ముఖ్యమైన దేవస్థానాలలో హరికథాగానం చేశారు. ఆకాశవాణి, దూరదర్శన్ కార్యక్రమాలలో ఈమె అనేకసార్లు కథాగానం చేసారు. విదేశాలలో పర్యటించారు. కౌలాలంపూర్‌లో జరిగిన ద్వితీయ ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొన్నారు.

కుమారి ఉమామహేశ్వరిని ఇటీవల కొవ్వూరులోని పురుషోత్తమ ధర్మ ప్రచార సభవారు ఘనంగా సన్మానించారు.

—(జ. వి.)



రుజువయ్యిందాయనకు.

మర్నాడు ఉదయమే తిరుగు ప్రయాణం అవుతున్న తండ్రితో పెళ్ళికి ముహూర్తం పెట్టగానే తనకి తెలియ చెయ్యమని లేకపోతే శలవు దొరకటం కష్టమని చెప్పాడు సత్యం.

* * *

ఏలూరులో వున్న చిన్న కొడుకు శివం ఇంటికి వచ్చాడు బలరామయ్య. దుర్గ పెళ్ళి కుదిరిందని చెప్పగానే ఎంతో సంతోషించారు కొడుకు, కోడలు.

"ఏమ్మా ఒంట్లో తేలికగా వుంటోందా?" అన్నాడాయన గర్భవతిగా ఉన్న చిన్న కోడల్ని.

"బాగానే వుంటోంది మామయ్యా" అంది ఎంతో నమ్రతగా.

కొడుకుని అడగాలంటే అభిమానం అడ్డు వచ్చినా కూతురు కళ్ళ ముందు మెదలటంతో అడగక తప్పింది కాదాయనకు.

"ప్రస్తుతానికి నాదగ్గరంత డబ్బు లేదు నాన్నా బుజ్జిగాడి పేరమున్న ఫిక్సెడ్ డిపాజిట్ పది వేలు ఇప్పుడప్పుడే మెచూర్ కాదు అర్థాంతరంగా తీస్తే

## గుడ్డివాడు

వడ్డీ నష్టం. నా దగ్గర విడిగా ఓ అయిదు వేలు వుంది కానీ, ఆ డబ్బు లలితకి డెలివరి కాగానే పుట్టిన వాళ్ళ పేర్న వెయ్యటానికి వుంచాను. అది ఆడ పిల్లయితే మరి ముఖ్యం. పిల్లతో పాటే డబ్బు కూడా ఎదిగి వచ్చి దాని పెళ్ళి నాటికి అవసరపడుతుంది. నీకు తెలుసా నాన్నా ఇప్పుడు ఓ కొత్త స్కీము వచ్చింది. ఇలా అప్పుడు ఒకర్ని అడిగే అవసరం వుండదు."

చెప్పు పుచ్చుకుని కొట్టినట్లుగా చెప్పాడు శివం.

ఏం మాట్లాడకపోతే బాగుండదని ఆహా! అలాగా నాకు తెలియదురా అన్నాడు అమాయకంగా.

శివం వుండమని బలవంత పెట్టినా వినకుండా పని వుందని రాత్రికి రాత్రి తిరుగు ప్రయాణం అయ్యాడు.

నిప్పుల కొలిమిలా వుంది బలరామయ్య మనసు. తనకన్నా తను కన్న బిడ్డలు ఎంత ఎత్తుకి ఎదిగిపోయారు చదువు పూర్తి కాకుండానే బిడ్డల బవిష్యత్తును ఆశించి వాళ్ళు ఏ విషయానికి బాధ పడకూడదని కూడా నిదకు తహ తహలాడే ఒక కొడుకు పుట్టి వేలెడయినా లేని బుజ్జిగాడికి పుట్టబోయేది ఆడో మగో తెలియకపోయినా వాళ్ళ బవిష్యత్తు అందంగా వుండాలన్న తపనతో పునాదులు వేసే మరో కొడుకు

కొడుకులతో పోల్చి చూస్తే తను నిజంగా ఎచ్చి వాడు

రేపో మాపో పెళ్ళి చేయాల్సిన ఎదిగిన కూతురుండి కూడా దాని బవిష్యత్తును గుర్తించ లేని తను నిజంగా గుడ్డివాడు ఆ అందకారంలోనే కొడుక్కి డబ్బిచ్చాడు డబ్బుండి యాచకుడిగా మారాడు నా అనే దాంట్లో ఇంత స్వార్థ ముంటుందని కొడుకుల వల్ల మొదటిసారిగా అనుబవ పూర్వకంగా రుజువయ్యింది ఆయనకు

* * *

ఎవండి వెళ్ళిన పనయ్యిందా పెద్దాడు డబ్బిచ్చాడా? అని ఆతృతగా అడుగుతున్న పార్వతమ్మ బర్త చెప్పిన విషయం విని నివ్వెఱ పోయింది

కన్న బిడ్డలు ఇంత కఠినంగా వుంటారని ఎనాడూ అనుకోలేదండి అలా చేస్తాడన్న విషయం తెలుసుంటే ఆ డబ్బు ఇచ్చేవాళ్ళమే కాదు అంది కోపంగా

లేదు పార్వతీ! కన్న కొడుకే కదా రేపు నేపోయాక కొరివి పెట్టి కాల్చేది వాడేనన్న మమకారమే నాచేత వాడికా డబ్బు ఇప్పించిందేమో అన్నాడు బారంగా

అయ్యో! శుక్రవారం పూట ఆ అపశకునం మాటలేమిటండి అంది పార్వతమ్మ బాదగా పైట చాటునున్న సూత్రాలను కళ్ళకద్దుకుంటూ

అపశకునం మాటలు కాదే పిచ్చిదానా నేనన్న మాటలు అక్షర సత్యాలు కొడుకులు నేర్పిన అనుబవపు పాఠాల్తో మూసుకున్న నా కళ్ళు ఇప్పుడు పూర్తిగా తెరుచుకున్నాయి నేను కన్న బిడ్డ బాగుండటమే నాక్కావలసింది అందు కోసం ఏం చెయ్యాలన్నా వెనకాడను

నా బవిష్యత్తును ఏం చేశావు నాన్నా అని దీనంగా నీళ్ళు నిండిన కళ్ళతో ఎదురుగా నిలబడ్డ కూతుర్ని చూడగానే ఆయన కడుపు తరుక్కుపోయింది


లేదమ్మా కన్న తండ్రిగా నీకే లోటూ రానియ్యను నీ పెళ్ళి ఘనంగా జరిపిస్తాను అన్నట్లుగా కూతురి తలను మృదువుగా నిమిరాడు

చెప్పులు వేసుకుంటున్న బర్తను

భోజనమయినా చెయ్యకుండా ఎండ వేళ ఎక్కడికండి బయలుదేరారు? అనడిగిన బార్యకు సమాధానంగా

ఇల్లు బేరం పెట్టానన్న విషయం కరణంతో చెప్పి తాంబూలాలకి రమ్మని పెళ్ళివార్కి ఉత్తరం రాసి పోస్టు చేసి వస్తాను అని దృఢంగా పలికిన ఆయన మాటలకు అవాక్కయిపోయింది పార్వతమ్మ

కూతురి భవిష్యత్తును ఆలోచించి స్థిర నిర్ణయానికి వచ్చిన భర్త వెడుతున్న వైపె నీళ్ళూరిన కళ్ళతో చూస్తూండిపోయింది □


హోటల్ హాస్యాలు!
— శేఖర్.
BANNU*
ఆ ఫోటో అక్కడ పెట్టినప్పటి నుండి సర్వెంట్స్ ఎంత లేటయినా ఎవ్వరూ బాధ పడట్లేదు !!
హోటల్
వేడి వేడి టిఫిన్ తెమ్మంటే చల్లారి పోయింది తెచ్చావే?
ఎలాగూ మీరిందాకట్నుంచి అందరిమీదా ఫైర్ అవుతున్నారు గదా ఇంకా వేడెందుకులే అని !!
ఆఫీసర్
ఈమె జేషియన్ దగ్గర నుండే క్యాష్ తీస్కొని టిఫిన్ సప్లై చేయమని చెప్పాంగా? రోజూ ఇలా ఐతే ఎలాగయ్యా ?!!
రోజూ ఈవిడ మామూలుగా వచ్చి నిండు గర్భిణిలా వెళ్తుంది! దీనికి, మన హోటల్లో కప్పులు పోడానికీ సంబంధం వుందేమో సార్!
హోటల్ దివాలా
ఇతనొకప్పుడు సర్కస్‌లో పని చేశాడు సార్! ఎంతమంది కన్నా క్షణంలో సర్వ్ చేయగలడు!!
HOTEL
BANNU*
'స్టార్ హోటల్' అని బయట బోర్డు చూసి లోపలికొచ్చా అంటే ఇదా ?!!
— శేఖర్.




సీరియల్

# జీవితం చేజారిందా?

కాకాని కమల

(గత సంచిక తరువాయి)

పై సంఘటన జరిగిన చాలా రోజుల వరకూ సీత మనసు కుదుట పడలేదు

భర్త ఒక్కసారిగ అన్ని చీరలు నగలు అంత హఠాత్తుగ ఎందుకు కొనిచ్చినట్లు?

కేవలం తనమీద ప్రేమతో మాత్రం కాదు

ఏదో జరిగింది

ఎవరో ఏదో అని వుంటారు అన్న అనుమానం పీడించ సాగింది

ప్రబాకర్ తనకిగా తాను హృదయపూర్వకంగా ఏ చిన్న కానుక ఇచ్చినా చాలా సంతోషించి వుండేది

కాని ఇప్పుడు తెచ్చిన ఈ ఘనమైన కానుకలన్నీ ప్రేమతో కాక ప్రెస్టేజ్ కోసం అని తెలుస్తోంది

అంత ఖరీదైన మేడలో అతని బార్య హోదాతో వుండి నిరాడంబరంగా అతిసాధారణ అలంకరణలో వుండటం నచ్చక కొని ఇచ్చాడా?

లేక ఎవరైనా బహుశా అషారాణి ఏమైనా కామెంట్సు చేసిందా?

పోనీ సుబ్బులు ఏమైనా అతనికి చాటుగా చేరవేసిందా? అన్న సందేహం సీతని ఒదలటం లేదు

కాని అలా అనుకొనటానికి కూడా ఆస్కారం లేదు

పొరపాటున కూడా సీత ఏనాడూ పనివాళ్ళ దగ్గర తన మనో వేదన వ్రెళ్ళగక్క లేదు అసంతృప్తి ప్రకటించ లేదు

మరి ఒక్కసారిగ అతనిలో ఎందుకంత మార్పు?

ఎంత ఆలోచించినా అసలు విషయం అంతు చిక్కలేదు సీతకి

ఎంత తర్కించుకున్నా ఎందుకో ప్రబాకర్ ప్రేమ మీద నమ్మకం కలగటం లేదు

వేరే ఏదో బలవత్తరమైన కారణం వుండాలి అన్న అనుమానం మనసు లోంచి పోవటం లేదు

**జరిగిన కథ –12** ప్రభాకర్‌కి తన ఎల్లల్ని ప్రేమగా చూస్తున్న సీతంటె అభిమానం ఏర్పడుతుంది ఆమెపై తనకి గల మమకారం పైకి వ్యక్తం చేస్తే ఆమెకి లోకువయి పోతానేమోనని అతని భయం సీతను చూడటానికి సీత తల్లి ఊర్నించి వచ్చింది తల్లి ప్రవర్తన సీతకు చీకాకు కలిగిస్తుంది తల్లి ఊరు వెళ్లటంతో వాన వెలిసినట్లయింది సీతకి రోజులు గడిచే కొద్దీ ప్రబాకర్ సీతల మధ్య తియ్యని అనుబంధం ఏర్పడుతోంది సీతకు నగలు చీరలు తెచ్చి ఇచ్చి ప్రేమతో దగ్గరకి తీసుకుంటాడు ప్రబాకర్ బర్త అపురూపమైన ప్రేమ సీత గుండెపై స్వాతి జల్లులా కురిసింది

ఈ ఆలోచనతో ఏ పని చేస్తున్నా మనసు ప్రశాంతంగా వుండటం లేదు

అలా అని బర్తని ధైర్యంగా అడిగే సాహసం గాని ఆ కానుకల్ని తిరస్కరించే ధైర్యం కాని లేవు

అందుకే మౌనంగా వుండి పోయింది

కాని అసలు జరిగిన విషయం

★ ★ ★ ★

సుబద్రమ్మ తెల్లారి ఊరికి వెళ్ళిపోతుందనగా ఆ రాత్రి అల్లుడికి వడ్డన చేసింది

కూతురు ఆ ఇంట్లో సుఖ పడటం లేదన్న కడుపులోని ఆవేదన్ని అల్లుడి ముందు వ్రెళ్ళగక్కింది

సీతకి సరిఅయిన బట్టలు లేవని ఆ ఇంట్లో ఆమె స్థానం ఒక పనిమనిషి లాగ వుంది కాని ఆమె కష్టం సుఖం ఆలనా పాలనా చూసే ఆత్మీయత లేదని వాపోయింది ఆ కన్న తల్లి హృదయం

ఇంత పెద్ద వ్యాపారస్తుడ్ని చేసుకొన్నా ఇంకా పేద విశ్వేశ్వరయ్య కూతురుగానే మిగిలి పోయిందని తనలో తనే మదన పడుతున్నట్లుగ ఆవేదన వెలిగ్రక్కింది

అల్లుడు తన కూతుర్ని పెళ్ళయితే చేసుకొన్నాడు గాని సరిగా బార్య గురించి పట్టించుకోవటం లేదని కేవలం ఇంటి కాపలాకి పిల్లల ఆలన చూసే ఆయమ్మ లాగనే చూస్తున్నాడని నింద మోపింది

కూతురు లక్షాదికార్ని చేసుకుంది కదా? పైగా రెండో పెళ్ళాం మీద మగాడికి మోజు ఎక్కువ అంటారు ఇంక తన కూతురు ఐశ్వర్యంలో తుల తూగి పోతుంది అందులో తమకి కూడా కాస్తో కూస్తో అంటక పోతుందా? అని ఆశ పడింది సుబద్రమ్మ

కాని –

తీరా చేసి సీత కాపురం చూశాక ఆవిడకి ఎంతో ఆశాబంగం కలగటమే కాక ఎంతో ఆవేదన కూడా కలిగింది

తన కూతురు సుఖపడటం లేదు అనుకుంటే పిండిమరలో గింజలా ఆవిడ మనసు నలిబిలి అయిపోయింది

అందుకే తల్లిగా ఆ బాదని కడుపులో దాచుకోలేక పోయింది

అల్లుడికి బల్ల ముందు నిల్చుని అన్నం వడ్డన చేస్తూ తన కడుపులోని అక్కసును ఆవేదనను కూడా వెలిగ్రక్కింది

అత్తగారి హోదాలో పెద్ద తరహాగా మాట్లాడుతూనే సూటిపోటిగ ఎత్తి పొడిచింది సుబద్రమ్మ

ఆ క్షణంలో ప్రభాకర్‌కి చాలా ఆవేశం అవమానం కలిగి అన్నం సయించ లేదు

కోపం వచ్చింది

అత్త మీద కాదు

సీత మీద

ఆమె తనతో నేరుగా చెప్పలేక తల్లి చేత చెప్పించింది అనుకున్నాడు

అత్తగారి ఆవేదనలో అర్థం లేకపోలేదు

తను సీత తిండి– బట్ట సంగతి సరిగా పట్టించుకోని మాట నిజమే ఆమెకి ఆభరణాలు అమర్చక పోవటం పొరపాటే

కాని –

నిజంగా కూడా అతనికి అలాంటి విషయాలు అంతగా తెలియవు ఎక్కువగా ఆశక్తి కూడా లేదు

కారణం – అగర్భ శ్రీమంతుడు కావటం వల్ల ఒక్కగానొక్క కొడుకు కావటం చేత మొదట్నుంచి అన్ని అవసరానికి మించి అమరేవి

అందుచేత లేక కొనుక్కోవటం కాక సరదాకి కొనుక్కోవటమే అతనికి తెల్సు

భార్య సంధ్య పరిస్థితి కూడా దాదాపు అంతే!

అందుకే అతడు సీత వైపు నుంచి ఆమె ఇబ్బందుల గురించి ఆలోచించలేక పొయ్యాడు

ఆమె పట్ల ప్రత్యేక శ్రద్ధ లేకపోవటం కూడా ఒక కారణమే

సీత కాపురానికి వచ్చినప్పట్నుంచి పిల్లల్ని సరిగ్గా చూస్తోందో లేదో అన్న ఆరాటమే సరిపోయింది

కాని –



# జీవితం చేజారిందా

ఇప్పుడు ప్రభాకర్‌కి సీత అంటే ఏమిటో తెల్సింది

స్త్రీ అన్న పదానికి పరిపూర్ణమైన సమగ్ర రూపాన్ని ఇప్పుడిప్పుడే ఆమెలో చూడ గలుగు తున్నాడు

తన పట్ల ఆమె కళ్ళల్లో కనిపించే ఆరాధనా –

పిల్లలిద్దరి పైనా కనపరిచే అనురాగం ఇంటి గురించి శ్రద్ధ అన్ని అతడు ఎరగనివి కావు

నటన అయితే ప్రతిక్షణం ప్రతి రోజు నెల్ల తరబడి చెయ్యలేదు కదా?

సీత పట్ల అతనికి ఇప్పుడు పూర్తిగా నమ్మకం కుదిరింది

అయినా ఎందుకో ఆమెతో దాంపత్య జీవితానికి ఎక్కువగా ప్రాదాన్యత ఇయ్యలేక పోతున్నాడు

కాని –

జీవితంలో మిగతా విషయాలు అన్ని ఎక్కువగా ఆ రెండింటితో నే ముడిపడి వుంటాయేమో!

అందుకే అన్నం వడ్డిస్తూ సుబద్రమ్మ నిష్ఠూరం ఆడుతుంటే తన తప్పులు తెల్సి వచ్చి నిశ్శబ్దంగా వుండిపొయ్యాడు

డబ్బు విషయం మినహాయిస్తే ఆవిడ వయసులో తనకంటి పెద్దది మాతృ సమానురాలు అనుకున్నాడు

అందుకే కోపం వచ్చినా తమాయించు కున్నాడు

కాని అంతరాంతరాలలో సీత మీద ఆగ్రహం కలిగింది

సీత నాతో నే చెప్ప వచ్చుగా? తల్లి ద్వారా చెప్పించటం ఎందుకు? అనుకొన్నాడు ఆవేశంగా

కలత నిద్రలో లేచి ఏడుస్తున్న బాబుని సముదాయించటానికి వెళ్ళిన సీతకి ఇవేమి తెలియవు

ఆ తరువాత అయినా సుభద్రమ్మ గాని ప్రభాకర్‌గాని చెప్ప లేదు

ఆ మర్నాడు ఉదయాన్నే సుబద్రమ్మ ఊరికి వెళ్ళి పోయింది

సీతకి తల్లిమీద అనుమానం లేదు

ఆవిడ ధోరణి తెలిసినా అల్లుడు ఎదుట నోరు మెదిపే ధైర్యం లేదని సీత అభిప్రాయం. అందుకే తల్లి ఏమైనా చెప్పి వుంటుందేమో అన్న అనుమానం రాలేదు

ఏది ఏమైనా ప్రభాకర్ సీతకి అన్ని అమర్చాడు

ఇప్పుడు సీత అన్నివిధాల అతని గృహిణి హోదాలో వుంది

ఎవరు గుమ్మంలో కి వచ్చినా ఆమెని చూడగానే ప్రభాకర్ బార్య అని చెప్పకనే తెలుస్తుంది

రోజులు సాఫీగా దొర్లి పోతున్నాయ్

*     *     *     *     *

సీతకి బర్త దగ్గర మునుపటి కంటి కాస్త చొరవ ఏర్పడినా మరొక ప్రక్క బెదురు మాత్రం పోలేదు

కారణం ప్రభాకర్ విచిత్ర మనస్తత్వం ఆకాశం ఎప్పుడు వురుముతుందో – ఎప్పుడు మెరుస్తుందో – ఎప్పుడు ప్రశాంతంగా ఆహ్లాదంగా వుంటుందో తెలియదు

ప్రబాకర్ తీరు తెన్నులు కూడా అంతే!

చిన్నప్పట్నుంచి అంతులేని అపురూపం గారాబం డబ్బు చదువు హోదా అందం అన్ని అతడ్ని ఆ విదంగా తీర్చి దిద్దాయి

ఉదయం లేత నులి వెచ్చదనాన్ని చవి చూపి గిలిగింతలు పెట్టే సూర్యుడు మద్యాహ్నం అయ్యే సరికి ఎర్రగా మిడిసి పడతాడు సాయంత్రం అయ్యే సరికి చల్లబడుతూ కృంగి పోతాడు

ఉదయం అతని స్పర్శని సోకి మురిసిన కమలాలు సాయంత్రాని కల్లా అతని వేడికి సొక్కి సోలి పోతాయి

సూర్యుడి ప్రతాపం అంతటిది

ఈ ప్రబాకర్ కూడా ఒక విదంగా ఆ దినకర్ లాంటి వాడే!

అందుకే సీతకి బర్త దగ్గర ఎంత చనువు వుందో అంత బయం కూడా వుంది

అతడి పట్ల ఎంత ప్రేమ వుందో అంత బక్తి కూడా వుంది

అన్నింటిని మించి సీత వ్యక్తిత్వం చాలా వున్నత మైనది

ఆమెకి అత్యాశలు లేవు

గొంతెమ్మ కోరికలు లేవు

అనవసరంగా ఇతరుల్ని చప్పున ఒక మాట అనటంగాని అనిపించుకోవటం గాని ఎంత మాత్రం నచ్చదు

ప్రతి అడుగు జాగ్రత్తగా చూసి వేస్తుంది

ప్రతి మాట సున్నితంగా చూచి మాట్లాడుతుంది మనసు ఏ వేళా ఏలాంటి అలజడులు లేకుండా ప్రశాంతంగా వుండాలని ఆమె అబిలాష

అయినా –

నిర్మలంగా ప్రశాంతంగా ప్రవహించే నది కి కూడా ఆటుపోటు వున్నట్లు అప్పుడప్పుడు ఆమె గుండెలో అలజడి రేగుతూనే వుంది

మెత్తని మనసు గాయ పడుతూనే వుంది

ఒకసారి –

★     ★     ★     ★

సాయంత్రం ఐదు గంటలు దాటుతూంది

సూర్యుడు పూర్తిగా పశ్చిమాద్రికి కృంగి పొయ్యాడు

పల్చని సంజె వెలుగు ప్రకృతిని ఆవరించింది

చల్లగాలి తిరిగింది

సీత డ్రెస్సింగ్ టేబిల్ ముందు కూర్చుని ముస్తాబు అవుతూంది

ఆ రోజు చాలా అందంగా ప్రత్యేక శ్రద్ధతో అలంకరించు కుంది

ఆ క్షణం ఆమె మనసు కూడా చాలా అందంగా ఆనందంగా వుంది

జీవితంలో ఇంత మాధుర్యం వుందా? అనుకొంది

ప్రబాకర్ తెచ్చిన చీరల్లో జరి పనితనం చేసిన ఎర్రటి జార్జెట్ చీర కట్టుకుంది ఎర్రటి రూబీ వాయిల్ జాకట్టు వేసుకుంది

ఆ రోజు శుక్రవారం కావటంతో ఉదయానే తలంటు స్నానం చేసింది

ఒత్తుగా వుంగరాలు తిరిగిన ఆమె జుత్తు పట్టుకుచ్చులా మెరుస్తూ గాలికి తేలిగ్గా ముంగురులు నుదుటిపై నాట్యం ఆడుతున్నాయ్

నాజూకైన నగలు ఆమె ఒంటిపై అందంగా అమిరాయ్

చామన చాయలో వున్నా చూడ చక్కని రూపం సీతది

ఆ ఖరీదైన అలంకరణలో ఆమె అందం ఇనుమడించింది

బారుగా వున్న జడ విశాలమైన కళ్ళు అలనాటి అలకాపురి సీతని

## శివోక్తం

(ప్రఖ్యాత కన్నడ కవి సర్వజ్ఞ వచనాలు ఆదారంగా)

సజ్జనుల తోడి సహవాస సంపదగన
పారిజాత ప్రసవ మధుభాండ సమము
దుర్జనుల తోడి సహవాస దుస్థితి గన
సొరకుల్యల దుర్గంధ వారి సమము

మాటలాడక పరులకు మంచి పనుల
నోజ జేసిన మానవు డుత్తముండు
మాట తానాడి చేసిన మధ్యముండు
అడి మాటల జేయడో అధము డతడు

మనసుకింపైన చక్కని మందిరమ్ము
చేతి నిండుగ వెచ్చింప సిరులమూట
భర్త మనసెరిగి నడచు భార్య యుండ
మానవుండేల స్వర్గమ్ము మాటనెత్తు

-కనమలూరు వెంకట శివయ్య



మీరు
కొత్త బెస్టో
వాడి చూసారా?
ఇప్పుడు ఓ సరికొత్త నీలి డిటర్జంట్ పౌడర్—
గోద్రెజ్ వారి కొత్త బెస్టో! మామూలు వాషింగ్
పౌడర్ల కన్న పూర్తిగా వేరైనది ఎలా అంటారా?
Godrej
Besto
Blue detergent powder
-बेस्टो-
ब्लू डिटर्जेंट पाउडर
Net Wt. 1 Kg.
1. మితంగా నురుగు నిచ్చే బెస్టోలో హానికరమైన వాషింగ్ సోడా ఏ మాత్రం లేదు. అంచేత:
అ) బెస్టో నీటిలో కలిస్తే ఇతర పౌడర్లలాగా జిగట జిగటగా అన్పించదు
ఆ) బెస్టో కాటన్ పాలిస్టర్, సిల్కు, సింథటిక్ బట్టలను పూర్తిగా సురక్షితంగా ఉంచుతుంది
ఇ) బెస్టో తో ఉతికిన బట్టలను జాడించడం ఎంతో సులభం
ఈ) బెస్టో మీ చేతులను మృదువుగా కోమలంగా ఉంచుతుంది
2. కేవలం బెస్టోలో మాత్రమే ఓ అద్భుతమైన ఎదారం ఆల్ఫా ఒలెఫిన్ ఉంది ఇది ఉతుకు ఉతుక్కూ తెల్ల బట్టలకు మరింత తెలుపూ రంగు బట్టలకు మరింత మెరుపూ ఇస్తుంది
3. బెస్టో మీ వాషింగ్ మెషిన్‌లో వాడటానికి సాటిలేనిది
ఒక కిలో
రూ. 7.65
స్థానిక పన్నులు అదనం
బెస్టో— మీ బట్టలకు చేతులకు డబ్బుకు మేలు కోరేది
CHAITRA B G 405 TEL
నచ్చేధరలో మెచ్చే తెల్లదనంతో పాటు చేతులకు రక్షణ
గోద్రెజ్ ఉత్పాదన

## జీవితం చేజారిందా

తలంపు చేస్తోంది

మేకప్ ముగించుకుని బాబుని ఎత్తుకొని చల్లగాలికి గార్డెన్‌లోకి వచ్చింది

ఇంటి చుట్టూరా చాలా విశాలమైన ఆవరణలో అందమైన పూల మొక్కలతో శోభాయమానంగా వుంటుంది

కిందంతా కత్తిరించిన పచ్చగడ్డి లాన్ తివాసీ పరిచినట్లు వుంటుంది

ఇంటి ముందున్న ఆ పూల మొక్కల పెంపకం అంతా రంగా బాధ్యత దినమంతా ఆ మొక్కల సంరక్షణతోనే చాలా వరకు గడిచి పోతుంది

ఏమాత్రం అశ్రద్ధ చేసినా ప్రభాకర్ వూరుకోడు ఆ పూలతోట అంటే అతనికి ప్రాణం

ఒక ప్రక్కంతా ప్రత్యేకం గులాబీలు నాటారు

ఆ మొక్కలన్ని నర్సరీస్ నుంచి తెప్పించినవి

నిత్యం పోషణ బాగా ఎరువు నీరు పడటంతో మొక్కలన్ని ఏపుగా పెరిగాయి

అరచెయ్యి వెడల్పుతో అన్ని రంగుల్లో గులాబీలు విరగబూస్తాయి

ఆ ఇంటి చుట్టు వున్న రకరకాల పూల మొక్కలు చెట్లు క్రోటన్సు ఒక ఎత్తు ఆ గులాబీలు అన్ని ఒక ఎత్తుగా వుండి చాలా ఆకర్షణ కలిగిస్తాయి

ఆ విరగ బూసిన గులాబీ మొక్కల ముందు పది నిమిషాల సేపు నిల్చుంటే మనసుకి ఎంతో ఆనందంగా ఆహ్లాదంగా అనిపిస్తుంది

ఇంటికి ఎవరు వచ్చినా ఆ గులాబీ పూలని మొక్కలని వాటి పెంపకంలో ప్రభాకర్ ప్రత్యేక శ్రద్ధని ప్రశంశించ కుండా వుండలేరు

ఇంటి చుట్టూ మూడు రకాల జాజి తీగలు కాంపౌండు గోడల నిండా బాగా అల్లుకొని సాయంత్రం అయ్యేసరికి ఆకు కనిపించకుండా గుత్తులు గుత్తులుగ పూలు విర బూస్తాయి

మత్తైన ఆ పూల పరిమళంతో వాతావరణం ఆహ్లాదంగా తయారవుతుంది

రోజూ ఆ పూలు కోసి సీత మంజు పెట్టుకుంటారు

కాని గులాబీలు ముట్టుకొనే వారు కాదు

ఆ పూలు అన్ని చెట్టునే ఎండి రాలి పొయ్యేవి

ఆ గులాబీలు తెంపితే సాబ్ తిడతారు అనేవాడు రంగా

కాని ఈ రోజు ఎర్రటి డ్రెస్‌లో వుండటంతో సీత అరడజను పైగా ఆ ఎర్ర గులాబీలు కోసి తెచ్చింది

మంజుకి రెండు జడల్లో పెట్టి తను రెండు పూలు గుచ్చి పెట్టుకుంది

ఆ పూలు పెట్టుకొని అద్దం ముందు నిల్చుంటే చాలా ఆనందం అనిపించింది

ఖరీదైన ఎర్రటి చీరలో తలలో ఎర్రటి గులాబులతో సీత చాలా అందంగా అర విరిసిన ఎర్ర గులాబిలా వుంది

సాయంత్రం ఐదున్నర కావస్తోంది

ప్రభాకర్ రాకకోసం మనసారా ఎదురు చూస్తూ కూర్చుంది

కారణం –

ప్రభాకర్ ఆ రోజు ఉదయం కంపెనీకి వెళ్ళే ముందు ప్రత్యేకం వంట గదిలో పిల్లలకి అన్నం తినిపిస్తున్న సీత దగ్గరకి వచ్చి –


సీతా! సాయంత్రం నేను కాస్త తొందరగా వస్తాను మనిద్దరం సినిమాకి వెళదాం రెడీగా వుండు టికట్లు బుక్ చేయిస్తాను అని చెప్పాడు

అందుకే ఆ రోజు పెంద్రాళే పన్లు అన్ని ముగించుకుని సాయంత్రం ఎల్లలకి స్నానం చేయించి తను స్నానం చేసి ముస్తాబు అయ్యింది

పావు తక్కువ ఆరు అవుతుంటే పోర్టికోలో మెత్తగా కారు శబ్దం వినిపించింది

సీత గుండె ఝల్లుమన్నట్లు అయ్యింది

# కొనకం! బొమ్మన్




వుప్పొంగే సంతోషంతో చప్పున లేచి బాబు నెత్తుకొని ఆనందంగా అతనికి ఎదురు వెళ్ళింది

ఈ రోజు అతనితో కలిసి కార్లో బయటికి వెడుతున్నాను కేవలం అతను ఒక బాధ్యతగా కాక అభిమానంగా తనని వెంట తీసుకుని వెడుతున్నాడు అనుకుంటే సీతకి చాలా థ్రిల్లింగ్‌గా వుంది

పున్నమి జాబిల్లిలా ఆ ఆనందం అంతా ఆమె వదనంలో కనిపిస్తుంది

కారు దిగి సీతా! అంటూ వుత్సాహంగా లోపలికి రాబోయిన ప్రభాకర్ గుమ్మం దగ్గరే ఎదురొచ్చిన సీతని చూసి దిగ్భ్రాంతు డయ్యాడు

క్షణంలో అతని వదనంలో నవ్వు తుడిచేసినట్టు మాయం అయ్యింది

అతని కనుబొమ్మలు తీవ్రంగా ముడిపడి కంఠం కరుకుతనాన్ని పుంజుకుంది

క్షణాల్లో అతని మూడ్ మారి పోయింది

అతని గదిలోకి వెడుతూ సీతా! ఇలారా అన్నాడు గద్దించినట్టు

సీత బిత్తరపోతూ అతని వెనకాలే వెళ్ళింది

ఆ గులాబులు ఎక్కడివి?

మ మన గార్డెన్‌లో వంది అంది ఒణికే స్వరంతో

అసలు ఆ పూలు నిన్ను ఎవరు కొయ్యమన్నారూ?

సీత తెల్లబోతూ పిచ్చిదానిలా భర్త మొఖంలోకి చూసింది

అదేమిటి? చెట్టున వున్న పూలు కోసింది ఈ ఇంట్లో ఆపాటి స్వాతంత్ర్యం తనకి లేదా? అవి రోజూ చెట్టుకే పూసి చెట్టుకే రాలిపోతయి తల్లో పెట్టుకున్నా రేకులు నలిగి పోతాయి అందుకే సీత ఎన్నడూ ఆ పూలు కొయ్యలేదు కాని ఏదో, ఇన్నాళ్ళకి మనసుపడి సరదాగా నాలుగు పువ్వులు కోసి పెట్టుకుంటే వచ్చిన తప్పు ఏమిటి?

సీతా !?

భర్త కంఠంలోని తీవ్రతకి వులిక్కిపడింది

ఆమె అరచేతులు చల్లగా అయ్యాయి

ఏ ఏమిటండి?

తర్జనితో బెదిరిస్తున్నట్టు అన్నాడు

ఇప్పుడు కోసి కోశావ్‌గాని ఇకపై ఆ గులాబులు ఎన్నడూ కొయ్యకు ఆ గులాబి అంట్లన్నీ ప్రత్యేకం సంధ్య కోసం తెప్పించినవి ఆ పూలంటే సంధ్యకి ఆరో ప్రాణం ఆమె స్మృతి చిహ్నంగా నాకు మిగిలినవి చివరికి ఆ చెట్టు - పూలే కోస్తే వాటిని నేనే కొయ్యాలి వేరెవ్వరు కోసినా నేను సహించను

శాసించినట్టు కఠినంగా నిర్మొహమాటంగా చెప్పి విసురుగా గదిలోకి వెళ్ళి ధన్ మని తలుపులు మూసుకున్నాడు

స్తంభీభూతురాలు అయ్యింది సీత

పొంగుతున్న పాల మీద నీళ్ళు చల్లినట్టు అంతవరకు ఆమెలో చిందులు వేసిన ఆనందం అంతా క్షణాల్లో అణగారి పోయింది

మనసు చచ్చి పోయినట్టు అయ్యింది

ఉదయం తనకిగా తను వంటగదిలోకి వచ్చి రెండు చేతుల్తొ సీతని కౌగిలించి ఆమె చెక్కిలి మీద పెదాలు రాస్తూ చెప్పాడు

సీతా! సాయంత్రం ఇద్దరం సినిమాకి వెడదాం పెంద్రాళే వస్తాను డ్రస్ అయి రెడీగా వుండు అని

భర్త మాటలు వింటూ- చెవుల్లో అమృతం పోసినట్టు పులకించి పోయింది సీత అంతటి అతని అనురాగానికి ఆమె హృదయం తియ్యగా స్పందించింది

(ఇంకా వుంది)

# తాబేలు

## ఇసుకపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి

ఆ గదిలోకి వెళ్లటమంటే పులి నోట్లో పడ్డట్టే అని అందరికీ తెలుసు! కాని కర్మంజాలక ఆ ఆఫీసులో పని చేస్తూ వుండా! ఏ అవసరం వచ్చినా ఆయన దగ్గరకు వెళ్లటమూ తప్పదేను!

పైగా ఆయన ఒక పెద్ద 'మూడ్' మనిషి ఏ వేళప్పుడు ఏమంటాడో ఏం చేస్తాడో ఎవ్వరూ ఊహించలేరు ఎవరో మాట యెందుకు! అసలు ఆయనకే తెలీదు పిచ్చి కోపం మిదపడి కరిచేస్తాడు అవతల వాడు హూనం హూనం అయిపోవాల్సిందే ఫైటిన్స్‌లో వుంటుంది ఆ ఆఫీసంతా అంతా గడగడలాడుతూ వుంటారు


ఉద్యోగంలోకి యిచ్చే కొత్త వాళ్లను తనతో పాటే తీసుకొచ్చేస్తాడు దాంతో ఉన్న వాళ్లకు గుండెదడ యెక్కువయిపోతుంది ఎవరికి ఉద్వాసన వస్తుందో అని అరిచేతిలో ప్రాణాలు పెట్టుకుని, హడలిపోతూ వుంటారు

ఇదంతా చదువుతుంటే కాస్త అనుమానం రాకపోదు దేశం గొడ్డు పోలేదు కార్మిక చట్టాలున్నాయి కార్మిక సంఘాలున్నాయి కార్మిక శాఖ వుంది ఆయనిష్టం వచ్చినట్టు ఆడే రోజులు కావు యివి కార్మికులు చెప్పినట్టు యజమాని లొంగి వుండాలి అని ఇది నిజమే ఖుమ్మాటికి నియమావళిని పాటించే వాళ్ళను, చట్టాలు బయపెడతాయి క్రమపద్ధతిన నడిచేవాళ్ళను మిగతా వాళ్ళు పీడించుకుతింటారు ఈ యజమాని వీటన్నింటికి అతీతుడు! ఎవడొస్తాడో నా ముందుకు రమ్మనమను వాడంతు చూస్తాను 'ఈ మాటలు చెవుల్లో గింగురుమంటూ వుంటాయి అందుకనే మనకెందుకు యీ రాక్షసుడితో అని అందరూ తప్పించుకు తిరుగుతూ ధన్యులవుతున్నారు

ఇన్ని తెలిసి కూడాకాంతారావు ఆయన గదిలోకి వెళ్లబోతున్నాడంటే ఆయన సాహసాన్ని గురించి మెచ్చుకోవాలో, అతని అవసరాన్ని గురించి జాలి పడాలో తెలీటం లేదు

కాంతారావు, చేతులు కట్టుకుని నిలబడ్డాడు ఆయన ముందర. లోపలికి వెళ్ళంగానే మనవి చేసుకోవాల్సిన ముక్కలన్నీ యిట్టే ఎగిరిపోయినాయి ఆయన కుర్చీలో సూటిగా కూర్చుని కళ్లజోడు అద్దాల్లోంచి, టేబుల్ మీద పెట్టిన కాగితాన్ని ముక్కు దూలం ఎగరేస్తూ మొహం చిట్లిస్తూ చూస్తున్నాడు అసలు ఆయన మూడ్ ఎప్పుడు బాగుంది కనక, యిప్పుడు బాగా లేదనుకోవటానికి ఈ సమాధానం కాంతారావుకు తట్టక కాదు, కాని ధైర్యం రావటంలేదు లోపల్నుంచి మాటలు పెగిలి రావటం లేదు పెద్దగా ఆయాస పడితే, ఆ నిట్టూర్పు వాయువులు ఆయన దాకా సోకుతాయేమో అని బిగపట్టుకుని అట్టాగే నిలబడ్డాడు ఏ క్షణానైనా, ఆ కాగితాల్లోంచి ఆయన కళ్ళు పైకి చూస్తే చప్పున నమస్కారం పెట్టచ్చు ఇంకేమైనా అడగచ్చు అని ఉక్కిరిబిక్కిరయి పోతున్నాడు


కాసేపు తన మనస్సు యింటి వైపు పరుగెత్తుతుంది కాంతారావు, భార్యా, పిల్లలు కనిపిస్తారు వాళ్ల దీనస్థితి తన కళ్ళు చెమ్మగిలుస్తాయి ఇంట్లో పైసా లేదు భోజనానికి డబ్బు లేదు మందులకు అంత కంటె లేదు అప్పుల వాళ్ల సంఖ్య పెరిగిపోతోంది తాను కష్టపడి పని చేస్తున్నాడు రెక్కలు ముక్కలు చేసుకుంటున్నాడు తన శ్రమకు తగిన ప్రతిఫలం వస్తుందో లేదో తనకే అర్థం కావటం లేదు ఏమైనా తాను చెయ్యాల్సిన పని తాను సక్రమంగా చేస్తున్నాననే విశ్వాసం అతనికి వుంది




ఇప్పుడు యజమానిని రెండు అడగాలి తనకు అర్జంటుగా ప్రస్తుతం కొంత డబ్బు అప్పు కావాలి దఫాలవారిగా తీరుస్తాడు రెండోదేమిటి తనకు గుర్తింపు కావాలి ఉద్యోగంలో ప్రమోషన్ రావాలి ఈ రెండు అడిగితీరాలి అది తన దృఢ నిశ్చయం తాను అడగాల్సిన ప్రశ్నల్ని మననం చేసుకోవటం యింకా పూర్తి కానే కాలేదు ఆయన అమాంతం కళ్లజోడు తీసి టేబుల్ మీద పెట్టేశాడు తలెత్తి చూశాడు కాంతారావు అదిరిపడ్డాడు తాను నిలబడ్డ భూమి కదిలిపోతున్నట్లనిపించింది

'మా ఆవిడ, పిల్లలు చావు బతుకుల్లో వున్నారు గొంతులో గౌడ వచ్చింది కాంతారావుకు, మీరు దయ తలుస్తే గాని వాళ్ళు బతక లేరు నే ను ఎట్లా పని చేస్తున్నానో తమకు తెలియంది కాదు, ఏడాది క్రితమే నాకు ప్రమోషన్ రా వాల్సింది మీరు కూడా ఆయన కళ్ళల్లోకి చూస్తూ కాంతారావు ఆగిపోయాడు.

అసలు నిన్ను యీ గదిలోకి ఎవరు రమ్మన్నారు టేబుల్ మీద కాలింగ్ బెల్‌ను గట్టిగా చేత్తో బాదేశాడు యాదయ్యా అదిరిపడి తలుపు



తెరుచుకుని అమాంతం వచ్చి ఊడి పడ్డాడు గెటౌట్

ఐసే గేటౌట్ యూ ?

కాంతారావు ఊహించుకున్నదంతా యేమీ జరగలేదు. అటు కాలింగ్ బెల్ కొట్టలేదు ఎందుకొచ్చావు అని అడగనూ లేదు

కాంతారావుకు మతిపోయింది

అట్లాగే నిలబడి వున్నాడు ఇంకా యేమి మాట్లాడటం లేదు ధైర్యం పుంజుకుంటున్నాడు ఏదైనా అడిగితే టక్కున సమాధానం చెప్పటానికి

ఆయన గార్కి శివం పూనింది చటుక్కున లేచి నిలబడ్డాడు కాంతారావు కాళ్ళూ చేతులూ వణికిపోయినాయి

'మర్యాదగా చెపుతున్నా ఇక్కడి నుంచి యీ క్షణమే వెళ్ళిపో నే చెప్పిన టెండర్ విషయం ముందు చూడు, ఆ పని పూర్తి చేసిన తర్వాత నువ్వు చెప్పదలుచుకుందేమిటో చెప్పండి ఈలోగా ఒక్క మాట మాట్లాడేవో 'హుంకరించాడు

కాంతారావు కొయ్యబారిపోయాడు

ఆ టెండరు కాగితాలన్నీ కంపేర్ చేసి, ఒక స్టేట్‌మెంట్ తయారు చేయటానికి కనీసం రెండు మూడు గంటలు తేలిగ్గా పడుతుంది ఈలోగా యింట్లో వాళ్ళు ఏమైనా అవచ్చు ఇక్కడ ఆఫీసులో బాధ్యతారహితంగా ఫైళ్ళల్లో మునిగిపోయి వుంటే, అక్కడ వాళ్ళ గతి చూసేదెవరు! అయినా నేనిప్పుడు అక్కడకు వెళ్ళినా, నేను చెయ్యకలిగిందేముంది నేను అసమర్థున్ని, మీకు మందులు కూడా తీసుకురాలేకపోయాను అని వాళ్ళను మరింత నిస్పృహలో ముంచుటమే కదా! నేనిక్కడే కనక వుంటే, కనీసం, నేను వస్తాననే ఆశతో నన్న వాళ్ళు యింకొంచెం సేపు జీవించచ్చు అయినా రోగాలకు మందులు కాని ఆయుర్దాయానికి మందేమిటి! అన్నిటి కంటె ఆశ్చర్యమైంది, ఆయనగారు యివ్వాళ యింత స్వాతికంగా, మాట్లాడటం, మాటల్లో కటువుతనం వుంది కర్కశం వుంది కాని విరుచుకు పడలేదు ఇది కొంత వరకు నయమే

'అట్లాగే సార్ ' అంటూ వెనక్కు తిరిగాడు కాంతారావు

ఆయన విసురంతా, కాలింగ్ బెల్ మీద యిప్పుడు చూపించాడు యాదయ్య అమాంతం నిజంగానే రానే వచ్చాడు అప్పటికే కాంతారావు తన సీటులోకి వచ్చేశాడు

అందరూ వింతగా చూస్తున్నారు కాంతారావు వైపు, ఆయనపుడే తలవంచుకుని టెండర్ కాగితాల్లో మునిగిపోయాడు

మనస్సొక చోట మనిషి ఒక చోట ఉన్నప్పుడు తప్పులు దొర్లటం సహజమే కాంతారావు వాటిని సరిదిద్దటానికే యెక్కువ టైము తీసుకుంటున్నాడు

ఆఫీసులో వాళ్ళు ఒక్కొక్కరే మెల్లి మెల్లిగా జారుకుంటున్నారు ఇంకా మిగిలిందల్లా ఆ హాలులో సరితాదేవి, కాంతారావు, యిద్దరే యిద్దరు ఇక యాదయ్య సరేసరి ఆ రూములోంచి అయ్యగారు వచ్చేదాకా కునికిపాట్లు పడుతూ అట్లా కూర్చోవాల్సిందే కాంతారావుకు పని తెమలటంలేదు బాగా అలసిపోయాడు నీరసం వచ్చేసింది అయితే టెండర్ల పని మాత్రం సాదించాడు అన్నీ సక్రమంగా చేశేసాడు కాళ్ళలో సత్తువలేదు లేవటానికి ఎట్లాగోట్లా బలవంతం మీద లేచి యాదయ్య చేత కబురు పంపించాడు కాంతారావుకు పిలుపొచ్చింది కాస్తంత ధైర్యంగా నిలబడి ఫైళ్ళను తీసుకుని లొపలికెళ్ళి నిలబడ్డాడు

మీరు చెప్పినట్లు అన్నీ చేశాను ఇహ నేను అడిగినదానికి మీరేమంటారు అన్నట్లు కాంతారావు, ఆ ఫైళ్ళను టేబుల్ మీద ఉంచాడు

ఆయన వాటన్నింటిని యిట్టే తిరగేశాడు నిమిషాల మీద ఫైలును యిట్టే మూశేసాడు

ఇప్పుడు చెపుతున్న సమాధానం నువ్వడిగిన ప్రశ్నలకు నా లోన్ - నో ప్రమోషన్ అండర్‌స్టాండ్ గెటవుట్ 'పెద్దగా గర్జించాడు

కాంతారావు రక్తం ఉడికిపోయింది పల్లు పట పటమనిపించాడు

కాంతారావు వైపు కోర చూపు చూస్తూ, విసురున తలుపు తీసి బైటకు వెళ్ళిపోయి కార్లో కూర్చోటమేమిటి కారు స్టార్టు అవటమేమిటి రెండూ ఒక్కసారిగా జరిగిపోయినాయి


కాంతారావు బుసలుకొడుతున్నాడు

ఈపాటికి భార్యాపిల్లలు ఏమయిపోయారో ఏమో కాని యీయన్ను మాత్రం యీ రాత్రి హతమార్చటం ఖాయం' నేనేమైపోయినా సరే కాంతారావు తనలో తాను శపథం చేసుకున్నాడు

ఇహ యింటికి వెళ్ళి ప్రయోజనంలేదు. ఈపాటికి అంతా అయిపోయే వుంటుంది నేను యింటికి వెళ్ళను వెళ్ళలేను బాస్‌ను హతమార్చి నేను ఆత్మహత్య చేసుకుంటాను నా భార్య చావుకు కారణమయిన ఆ కర్కోటకుణ్ణి ఈ లోకం నుంచి పంపిచేశానన్న మాటేనా, ఆమెకు ఆత్మశాంతి కలగకమానదు ఇప్పుడు నేను చెయ్యాల్సింది యిదొకటే కాంతారావు మనస్సంతా తామసంతో నిండిపోయింది

'బాస్' యింటి దగ్గరకు వెళ్ళాడన్న మాటేగాని, లోపలికి వెళ్ళేదెట్లా! తన పని నెరవేర్చేదెట్లా! పెద్ద గేటు ముందర బుర్ర మీసాల 'వాచ్‌మన్' యమభటుడిలాగ కనిపిస్తున్నాడు . ఆయన్ను తప్పించుకుని లోపలికి దూరటం అసంభవం ఒక వేళ అలాంటి పని యెట్లాగైనా సాధించినా లోపల యింట్లో ఏ గదిలో వుంటాడని పసిగట్టటాన్కి, పైగా యిలాంటి భవనాల్లో ఓ విశ్వాసపాత్రురాలు తప్పకుండా వుండి వుంటుంది అది బవ్‌మంటే, తన ప్రాణాలు యెగిరిపోయినట్టే ఆయన ప్రాణం తీయటం మాట ఎట్లా వున్నా, ముందర తాను 'హరి' అంటాడు ఆ మాట తలుచుకుంటేనే కాంతారావు ఒళ్ళు గలతరిస్తోంది ఆ యింటి కాపలా కాస్తున్నట్లు, యింటి చుట్టూ ప్రదక్షిణం చేస్తున్నాడు ఎవరైనా పసికడతారేమో నన్నట్లు బిక్కు బిక్కుమంటూ బిత్తర చూపులు చూస్తూ, మూడు ప్రదక్షిణాలు చేశాడు అయినా 'బాస్' ఆచూకి తెలీటంలేదు.

మంచి తనానికి ప్రతిరూపమైన ఈ వనిత_దుర్మార్గుల పాలిట మూర్తీభవించిన మృత్యుదేవత!




నిర్మాత **డి.యస్.ప్రసాద్** దర్శకత్వం **ఎన్.రామచంద్రరావు** సహనిర్మాత **కె.ప్రభాకరరావు** B.com,

కృష్ణా గుంటూరు-వైజాగ్-శ్రీకాకుళం శ్రీకాంత్ పిక్చర్స్, నెల్లూరు శ్రీసాయిలక్ష్మీ ఫిలింస్, ఈస్టు శ్రీ జగన్నాథ ఫిలింస్,
వెస్టు శ్రీలక్ష్మీ పిక్చర్స్ నైజాం నీలిమా ఫిలింస్ సీడెడ్ శ్రీలక్ష్మీనరసింహ కంబైన్స్, చిత్తూరు శ్రీవెంకటకృష్ణా ఫిలింస్,

అతను తల ఎత్తి ఎదురుగా కనిపించిన ఆకృతిని చూసి షాక్ అయ్యాడు

రమాదేవి నోరు తెరుచుకుని అలాగే చూస్తూ వుండిపోయింది

"ఏమ్మా ఆ దుర్మార్గుడు నిన్ను ఎలా వదిలిపెట్టాడు'? అతనే నిన్ను వదిలాడా లేక నువ్వే తప్పించుకుని వచ్చావా?" అడిగింది రమాదేవి అన్నపూర్ణను

గిరి ఇంకా ఏమి ప్రశ్నించలేక అలాగే ఆ అమ్మాయివైపు చూస్తున్నాడు ఆశ్చర్యంగా

రమాదేవి చెప్పింది, ఆ అమ్మాయికి ఏమి అర్థం కాలేదు ఆ అమ్మాయి వీళ్ళను ఆశ్చర్యంగా చూస్తోంది చివరికి ఆ అమ్మాయే లోపలికొచ్చి" వాడు యు మీన్" మీరు చెప్పేదేమిటో నాకు అర్థం కావటం లేదు!" అంది అయోమయంగా



రమాదేవికి అర్థం కాలేదు, అన్నపూర్ణ అలా వింతగా మాట్లాడటం ఏమిటో!

గిరికి ఏదో అనుమానమొచ్చి "ఎక్స్యూజ్ మి మిస్. !! మీరు ఎవరింటికని వచ్చారు?" అన్నాడు

"ఇది కాంతిభూషణ్ ఇల్లు కాదా!?" అంది అనుమానంగా

ఆమె తను పొరబడలేదుగదా అన్నట్టు కంగారు కనిపించింది ఆమె మాటల ధోరణిలో

"మీరు అస్సాం నుంచి వస్తున్నారు " మీ ఫాదర్ అక్కడొక రిటైర్డ్ ఆర్మీ ఆఫీసరు" కాంతిభూషణ్, మీరు మౌంటనీరింగ్ కోర్సు చదువుతూ ఫ్రెండ్స్ అయ్యారు!" అన్నాడు గిరి

"ఓ వండర్‌ఫుల్! మీకు జోస్యం చెప్పటం కూడా వచ్చులా వుంది " ఇవన్నీ మీకెలా తెలుసు? మీరు !?" అంది ఆ అమ్మాయి

"నేను కాంతిభూషణ్ అంకుల్‌ని " పోలీస్ డిప్యూటీ సూపర్నెంట్‌గా రిటైరయ్యాను " ఈమె కాంతిభూషణ్ తల్లి రమాదేవి!" అన్నాడు పరిచయం చేస్తూ

"నమస్కారం అత్తయ్యా" అయామ్ వెరి సారీ!" మిమ్మల్ని ఫొటోలో కాంతిభూషణ్ ఆల్బంలో చూడటమే" ప్రత్యక్షంగా పరిచయం లేకపోవటం వల్ల వెంటనే గుర్తుపట్టలేకపోయాను క్షమించండి. " వేరీజ్ మై యంగ్ హీరో?" అంది గడగడా, అతని కోసం వెతుకుతూ

పసి పిల్లల ముఖంలో కనిపించే ప్రసన్నత, మాటల్లో నిరాడంబరత, కల్లా కపటం లేని ఆ చూపు ఆ అన్నను, చెల్లెల్ని ముగ్ధుల్ని చేశాయి

రమాదేవికి ఆ అమ్మాయి అన్నపూర్ణేనని, తమను ఆటలు పట్టించటానికి అలా మాట్లాడుతున్నదేమోనని ఒకప్రక్క సందేహం పీకుతూనే వుంది

"ఏమిటి నన్ను అలా వింతగా చూస్తున్నారు" కాంతిభూషణ్ ఏది? అతని కోసమే .. ఇలా వచ్చాను!" అంది ఆ అమ్మాయి

"అయితే ఈ అమ్మాయి అవంతేనా?" అంది రమాదేవి తన విస్మయాన్ని దాచుకోలేక.

## బలికోరిన ప్రేమ

ఆ మాటలకు అవంతి ఆశ్చర్యపోతూ, "ఏమిటి నన్ను అలా అనుమానంగా చూస్తున్నారు? ఎనీ థింగ్ రాంగ్?" అంది ఆశ్చర్యంగా

"రమా ఈ అమ్మాయికి మనం నిజం చెప్పక తప్పదు!" అన్నాడు చివరికి గిరి ఆలోచించి

రమాదేవి కొత్తగా వచ్చిన అమ్మాయివేపు చూస్తూ అబ్బాయి కాంతిభూషణ్ యాక్సిడెంట్ విషయం కూడా చెప్పాలి!" అంది

"కాంతిభూషణ్‌కు ఏక్సిడెంట్ ఏమిటి?" అంది కొత్త అవంతి, కంగారుగా.

గిరే ఆ సంఘటన యాభతూ పూస గుచ్చినట్టు చెప్పాడు

"అయ్యో! కాంతిభూషణ్‌కు కళ్ళకు అంత దెబ్బ తగిలిందా?" అంది ఆ అమ్మాయి కాంతిభూషణ్ గది వైపు పరుగులు పెడుతూ

రమాదేవి, గిరి- ఆమెను అనుసరించారు

మార్ఫియా మత్తులో కళ్ళకు కట్టుతో కాంతిభూషణ్ అదమరచి నిద్రపోతున్నాడు

కాంతిభూషణ్‌ని అలా చూడటంతో అవంతికి దుఃఖం ఆగలేదు

ఆమె భోరున విలపించటం సాగించింది

రమాదేవి ఆమెను ఓదారుస్తూ "ఈ పరిస్థితిలో నేనమ్మా కాంతిభూషణ్‌ను కాపాడటానికి అన్నపూర్ణ అనే అమ్మాయిని నీ స్థానంలో తేవాల్సి వచ్చింది!" అంది

ఆమె చెప్పేదేమిటో అర్థంగానట్టు రమాదేవి వైపు ఆశ్చర్యంగా చూసింది

అంత వరకు అన్నపూర్ణ అనే నటి ఆమె స్థానంలో అవంతిగా ఎలా నటించిందో, ఆమె ఏ విధంగా రవికాంత్ చేత బంధింపబడిందో వివరంగా చెప్పాడు గిరి

"ఇదంతా వింటుంటే మార్క్‌ట్వయిన్ 'రాజూ పేదా' నవలలోని కథలా వుంది!! అన్నపూర్ణ అచ్చం నాలాగే వుంటుందా?" అడిగింది రమాదేవిని, అవంతి

"ఔనమ్మా !! ముమ్మూర్తులా నీలాగే వుంటుంది! అందుకే నిన్ను చూసిన వెంటనే అన్నపూర్ణే తిరిగి వచ్చిందని భ్రమపడ్డాను!" అంది

"అమ్మాయ్ అవంతీ! నువ్వు మంచి సమయానికి వచ్చావ్! ఒక చిన్న నాటకం ఆడి అన్నపూర్ణను కాపాడాలమ్మా!" అన్నాడు గిరి ఏదో పథకం ఆలోచించి

"యస్!! తప్పకుండా !! అన్నపూర్ణను కాపాడటానికి నేను ఏం చేయటానికైనా సిద్ధమే !! నా కాంతిభూషణ్ కుటుంబ శ్రేయస్సు కోసం నేను ఏదైనా చేయటానికి సిద్ధమే!" అంది అవంతి

"ఏమిటో అన్నయ్యా !! పథకం పథకం అంటూ అన్నపూర్ణను ఆ దుర్మార్గుడికి అప్పగించావు!" అంది బాధగా, రమాదేవి

మళ్ళీ గిరి పథకం తలకిందులైతే అవంతి కూడా ఏదైనా ప్రమాదంలో చిక్కుకుంటుందేమోనని ఆమె భయం!!

"అలాటివి జరగకుండా . నేను చూస్తాను!! ఏమ్మా అవంతీ నువ్వు రెడియేగా?" అన్నాడు మళ్ళీ

"యస్ అంకుల్ ప్రొసీడ్! నేను ఏం చేయాలి?" అడిగింది అవంతి

"నువ్వు అన్నపూర్ణ స్థానంలో అన్నపూర్ణగా నటించి ఆ రవికాంత్‌ని బుట్టలో వేసుకోవాలి!" అన్నాడు గిరి

"బాగుందన్నయ్యా!! అవంతిలా అన్నపూర్ణను నటించమని నేను ఆమెను ఈ ఊబిలోకి దింపాను !! అవంతిని అన్నపూర్ణగా నటించమని నువ్వు ఆమెను రంగంలోకి దింపుతున్నావు!" అంది

"తప్పదు !! అవంతీ నీకేమి ప్రమాదం లేని పథకం ఆలోచించాను!! నేను చెప్పినట్టు చేసేయ్ చాలు!!" అన్నాడు తన పథకం చెప్పి ఆమె అదంతా విని సంతోషంతో- "ఓకే అంకుల్! ఓకే !" అంది అవంతి

"తరువాత ముఖ్యమైన మరో విషయముందమ్మా . నువ్వు అన్నపూర్ణ స్థానంలో వచ్చిన సంగతి కాంతిభూషణ్‌కు అనుమానం రాకుండా మసులుకో!" అన్నాడు

"ఏమిటో ఇదంతా నా తల రాత! అంతా గందరగోళంగా వుంది!! ఇక ఆ ఏడు కొండలవాడే ఈ చిక్కు సమస్య పరిష్కరించాలి!" అంది నిస్పృహతో

ఇంతలో "అవంతీ !! అవంతీ !!" అన్న కాంతిభూషణ్ పిలుపు వినిపించింది బిగ్గరగా

అవంతి ఆ పిలుపుకు మొదటి స్వాతి జల్లుకు పుడమి పులకరించినట్టు పులకరించింది

"అమ్మాయ్ జాగర్త !! నీ స్థానంలో వచ్చిన అన్నపూర్ణ కాంతిభూషణ్‌కు తనమీద ఎటువంటి అనుమానం రాకుండా వుండటానికి మహిపాల్ కథ ఒకటి కల్పించి చెప్పింది నేను అబ్బాయి డైరీలు ఇవ్వగా చదివి ఏదో అప్పటికి ఆపద్ధర్మంగా అబద్ధాలు చెప్పింది !! మహిపాల్ ఒక స్మగ్లర్ గాంగ్ నాయకుడని అతనిని బార్డర్‌లో పట్టుకున్నారని అందువల్ల తన వివాహం అతనితో అలా ఆగిపోయిందని తరువాత తను పశ్చాత్తాపం చెంది మా అబ్బాయి కోసం వచ్చినట్టు చెప్పింది!! ఆ కథ మనసులో పెట్టుకోమ్మా!" అంది

అవంతికి ఆ హెచ్చరికకు నవ్వొచ్చింది

మళ్ళీ కాంతిభూషణ్ "అవంతీ! అవంతీ" అని బిగ్గరగా పిలుస్తూ వుండటంతో లోపలికి అవంతి వేగంగా పరుగెత్తింది

"ఏమిటి భూషణ్ !! మరీ అంత బిగ్గరగా పిలుస్తావు !! అక్కడ మీ అమ్మగారున్నారు!! మీ మామయ్యా ఉన్నారు !! వాళ్ళేమనుకుంటారు?" అడిగింది అవంతి గోముగా

"ఏమనుకుంటారు కాబోయే దంపతులు ముందే ఎంత అన్యోన్యంగా వున్నారు చూడు"? అంటూ ఆనందిస్తారు.

"కాబోయే దంపతులమేకాని దంపతులం కాలేదుగా!?" అంది అతని గుండెల్లో గువ్వలా వొదిగిపోతూ

"అయితే యింకా సంశయమేనన్న మాట అమ్మాయిగారికి!?" అన్నాడు కాంతిభూషణ్

"ఎలా వుంది డియర్.. కళ్ళ నొప్పి!?" అంది అతని కంటి కట్టును మృదువుగా స్పృశిస్తూ

"నువ్వు వెంట వుంటే.. ఏ బాధా అనిపించదు .!! కాని నువ్వు అటు వెళ్ళగానే బాధ తెలుస్తుంటుంది!" చెప్పాడు కాంతిభూషణ్ ఆమె సున్నటి అధరాలు స్పృశిస్తూ

అవంతికి ఎన్నో రోజులు తరువాత కలిగిన ఆ మధురానుభూతికి వళ్ళంతా పులకింతగా వుంది

"డియర్!! నిన్ను అపార్థం చేసుకుని నీకు దూరమైన ఈ అవంతిని క్షమిస్తావా? క్షమించగలవా?" అంది బాధగా

"అవంతీ. నీకు మొదట్లే చెప్పాను !! మనలో మనం

# ఆత్మ విశ్వాస పరిణితి

సీ విశ్వాస బలముచే – విషధినిన్ లంఘించె
పవనసుతుడు రామభక్తి మహిమ
విశ్వాస శక్తిచే – విషనాగ హింసాగ్ని
సహియించె ప్రహ్లాదుడు హరి కరుణ
విశ్వాస సత్త్వాన – విషము నాస్వాదించె
'మీర' శ్రీ గిరిధారి – కృతులనుతుల
విశ్వాస కవచాన – విషమ కురుక్షేత్ర
సార్వాభ్య విజయుడౌ – సవ్యసాచి

తే విషజహితు గతిన్ శాసించె విషమసుమతి
విజిత కృష్ణ శాసించె శ్రీకృష్ణ కృపను
విషయ సుజ్ఞాని శాసించు విశ్వసృష్టి
ఆత్మ విశ్వాస పరిణితీ యవని వృత్తి

-మనోన్మణీ విశ్వామిత్ర

క్షమించుకోవటాలు అనే ప్రసక్తి ఇంకెప్పుడూ తేవద్దని !! తప్పు చేయటం మానవ సహజంగదా?" అన్నాడు ఆమెను తన బాహువుల్లో పొదివి పట్టుకుని ఆ చల్లటి మాటలకు అవంతి మంచులా కరిగిపోయింది ఆమె పరిసరాలే మరచిపోయి ఇద్దరూ ఒకటేననే స్థాయికి వెళ్ళిపోయింది

*　　*　　*　　*　　*

గిరి మరునాడు తెల్లవారేప్పటికి ఎవరు ఏ ఏ జాగర్తలు తీసుకోవాలో ఒక పథకం ప్రకారం చెప్పాడు

రవికాంత్ చెప్పినట్టు ఊరు బయట చిన్న కొండ మీద పాడుబడ్డ పాత ఇంటికి రమాదేవి వంటరిగా సూట్‌కేస్‌తో వెళ్ళే ఏర్పాటు చేశారు

ఆ చిన్న కొండ మీదకు కాలి నడకనే పోవాలి అందుకే అసలైన అవంతిని ఆ పాడుపడ్డ పాత ఇంటికి వెనక రాళ్ళ గుట్ట చాటున దాగి వుండే ఏర్పాట్లు చేశారు

తను ఒక కుష్టు బిచ్చగాడిగా మారువేషం వేసుకుని, రోడ్ల మీద డబ్బులు అడుక్కునేవాడనే భ్రమ కలిగేట్టు పాత చింపిరి గోతాలు చుట్టుకుని ఆ కొండ మీద గట్టు దగ్గరే కూర్చున్నాడు గిరి ఊహించినట్టే ఓ చిన్న కారులో అక్కడ దిగిన రవికాంత్ ఒక చేత్తో సూట్‌కేసు, మరో చేత్తో పిస్టల్ పట్టుకొని అక్కడికొచ్చాడు

"దానం చెయ్యి బాబూ! పుణ్యముంటది! కోరిన కోరిక తీరుద్ది!" అన్నాడు

"ముందు నాకు అన్నపూర్ణ కావాలి!! ఆమె ఎక్కడ వుందో . క్షేమంగా ఉందో లేదో తెలుసుకున్న తరువాతే నేను ఈ సూట్‌కేస్ మొత్తం ఇచ్చివేసేది!" అంది రమాదేవి పట్టుదలగా

"ఓకే! అలాగే !! అయితే నేను నువ్వు తెచ్చింది నిజమైన డబ్బో నకిలీదో చూడాలి!" అన్నాడు పిస్టల్‌తో ముందుకు వచ్చి


"ఆగు ! డబ్బు నీ చేతికందితే అన్నపూర్ణను నువ్వు తిరిగి అప్పచెబుతావో లేదో !!" అంది రమాదేవి

"ఒకసారి మోసపోయింది నేను!! ముందు ఈ నోట్ల సంగతి తేలాలి!" అంటూ ఇంకా ముందుకు రాబోయాడు రవికాంత్

అయితే రమాదేవి సూట్‌కేస్ మూసేసి ఎత్తి దాన్ని ప్రక్కకు విసిరింది అది వెళ్ళి రాళ్ళ గుట్ట మీద పడగానే అంత వరకు అక్కడ దాగి వున్న అవంతి లేచి ముందుకు వస్తూ "అగండత్తయ్యా! ఈ దుర్మార్గుడి బారి నుంచి నేను తప్పించుకున్నాను వీడికి ఏమి ఇవ్వనవసరం లేదు!" అంటూ సూట్‌కేస్ పట్టుకుంది

అవంతినే అన్నపూర్ణ అనుకున్న రవికాంత్, అన్నపూర్ణ నిజంగానే తప్పించుకుని వచ్చిందేమోననుకుని "అన్నపూర్ణా నువ్వు ఇక్కడికెలా వచ్చావ్!?" అన్నాడు నోరు తెరిచి- తన కళ్ళనే తాను నమ్మలేక

## గడుసులోకం —బాబు




కుష్టు బిచ్చగాడు, తన జర్మన్ సిల్వర్ పళ్ళెం చాపి ఆ కుష్టువాడి ముఖం చూడకుండానే "ఇక్కడికెలా జేరావ్‌రా!!?" అన్నాడు కోపంగా ముందుకు పోతూ

"ఊళ్ళో అరుగుల మీద వుండనివ్వటం లేదు . !! సివరికి సత్తరువుల్లో కూడా ఎల్లగొడుతుండారు !! మడుసులివరూ మసలని సోటని ఇక్కడ సేరా 'బాబూ!" అన్నాడు తన బాధ వెళ్ళబోసుకుంటూ.

"ఎక్కడో చావు .!" అంటూ అక్కడి నుంచి ముందుకు కదిలి వెళ్ళి పైకెళ్ళి మెట్లెక్కాడు

గిరి చెప్పిన పథకం ప్రకారం రమాదేవి సూట్‌కేస్‌తో అక్కడ ట్యాక్సీ దిగి ఆమె పైకి వచ్చింది

రవికాంత్ పిస్టల్ ఆమెకు గురిపెట్టి "సూట్‌కేసులో ఈసారన్నా డబ్బుందా?" అడిగాడు కోపంగా

"ఆ !! ఆ ఇదిగో !! అంటూ దూరంగా వుండే సూట్‌కేస్ తెరచి చూపింది

అందులో అన్నీ వంద రూపాయల కట్టలు నిగనిగలాడుతూ కళ్ళు జిగేల్‌మన్నట్టు మెరిశాయి

"యస్!! ఏది ఆ సూట్‌కేస్ అక్కడ పెట్టు!' అన్నాడు రవికాంత్, తన పథకం పారిందన్న సంతోషంతో

"నువ్విలా తెలివిగా బంధించాననుకున్నావో నీకంటే తెలివిగా నేను తప్పించుకొచ్చాను!" అంది అవంతి మాటల్లో కసి ధ్వనించేట్టు అవంతి సూట్‌కేస్ పట్టుకోవటంతో ఇక తన పథకం పారదన్న కంగారులో రవికాంత్ "అన్నపూర్ణా! మర్యాదగా ఆ సూట్ కేస్ అక్కడపెట్టు . లేదా అన్యాయంగా.. ఈ పిస్టల్‌తో నిన్ను కాల్చిపారేస్తాను! " అన్నాడు కోపంగా అరుస్తూ పిస్టల్ ఆమె వైపుకు గురి చేసి నడుస్తూ

రమాదేవికి ఏం చేయాలో తోచక "అన్నయ్యా గిరి!" అంది ఒక్కసారిగా భయంగా

అంతే! ఒక్కసారి కుష్టువాడి వేషంలో వున్న గిరి సింహం జూలు విదిలించి లేచినట్టు లేచి 'హుప్' అంటూ గాలలోకి ఎగిరాడు

అంత వరకు కుష్టు బిచ్చగాడనుకున్నవాడు మాజీ పోలీస్ ఆఫీసర్ గిరి అనే విషయం అర్థం చేసుకుని ఆ షాక్ నుంచి రవికాంత్ తేరుకునే వ్యవధిలో అవంతి సూట్‌కేస్‌తో అక్కడి నుంచి పరుగెత్తసాగింది

అంతే !! ఆమె తీసి కెళుతున్న డబ్బును ఎలాగైనా దక్కించుకోవాలనే ఆతురతతో పిస్టల్‌తో ఆమె వైపు పరిగెత్తబోయాడు కాని అవంతి వేగంగా పరుగెత్తుతుండటంతో అతని చేతిలోని పిస్టల్ 'ఢాం' అనటం, అవంతి వీపులో అది దిగబడటం ఒక్కసారే జరిగాయి

# బలికోరిన ప్రేమ

తన కళ్ళ ముందు అంత ఘోరం జరిగి పోతుందని ఊహించని రమాదేవి "అవంతీ!" అంటూ బిగ్గరగా అరుస్తూ నేలకొరిగిపోతున్న అవంతిని పట్టుకోడానికి ఆమె పరిగెత్తింది

తను 'అన్నపూర్ణ' అనుకుంటున్న అమ్మాయిని- 'అవంతీ' అంటూ రమాదేవి పిలవటంతో విస్మయం చెందిన రవికాంత్ నిశ్చేష్టుడయ్యాడు!

అతను మరో బుల్లెట్ కాల్చక ముందే గిరి కాలు వచ్చి అతని భుజాన్ని బలంగా తాకింది ఆ దెబ్బకు మొదలు నరికిన మ్రానులా క్రింద పడ్డ రవికాంత్ స్ప్రింగ్‌లా ఒక్కసారి మళ్ళీ లేవబోయాడు

మరోసారి గిరి కుడికాలు రవికాంత్ చేతిని పిడుగులా తాకింది!

అంతే పిస్టల్ ఎగిరి వెళ్ళి దూరంగా పడగానే, అంత వరకు చుట్టూ దాగి వున్న పోలీసులు తుపాకులు ఎక్కు పెట్టి, బిలబిలమంటూ అతన్ని వలయాకారంలో చుట్టుముట్టారు

ఇక తను అసహాయుణ్ణని రవికాంత్ అర్థం చేసుకునే లోపునే ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు అతన్ని చెరో రెక్కా విరగదీసినట్టు వడిసి పట్టుకున్నారు.

"అన్నయ్యా ముందు అవంతిని ఆస్పత్రికి చేర్చాలి.!! బ్లీడింగ్ చాలా అయ్యింది!" అంది రమాదేవి కంగారుగా

పోలీస్ వేన్‌లో అవంతిని కింగ్ జార్జ్ హాస్పిటల్ ఎమర్జెన్సీ వార్డుకు చేర్చారు

నలుగురు సర్జన్లు బ్లడ్ ఎక్కించి అరగంట ప్రయత్నించినా అవంతి పరిస్థితి విషమించిపోసాగింది

వెన్నుపాములోకి దిగబడ్డ బుల్లెట్ తీయటమైతే విజయవంతంగా జరిగింది కాని... వెన్నుపూసల మధ్య వుండే ముఖ్యమైన నెర్వ్ దెబ్బ తినటం వల్ల ఆమె కోమాలోంచి బయట పడగలిగితే ప్రమాదం తప్పిపోయినట్టేనని అన్నారు డాక్టర్లు.

జరిగింది తెలిసి అంకుల్ గిరి సాయంతో కాంతిభూషణ్ హాస్పిటల్‌కు విలపిస్తూ వచ్చాడు.

రమాదేవి అన్నం, నీళ్ళు మాని అవంతి బెడ్ దగ్గరే రాత్రింబవళ్ళు వుండిపోయింది.

లాకప్‌లో వున్న రవికాంత్‌తో అన్నపూర్ణ ఆచూకీ చెప్పించారు పోలీసులు అయితే ఆమె హాస్పిటల్‌కు వచ్చేసరికి అవంతి పరిస్థితి మరింత విషమించింది డాక్టర్లు అన్ని ప్రయత్నాలూ చేస్తున్నారు ఆ రోజు రాత్రి అవంతి కళ్ళు తెరిచి

తన ప్రక్కనే నిలబడి ఏడుస్తున్న అన్నపూర్ణను చూసి "అక్కా. మనం ఒక తల్లి పిల్లలం కాకపోయినా మనిద్దరి పోలికలు ఎంతో కలుస్తాయి!! మూర్ఖంగా కాంతిభూషణ్‌కు దూరమైన నేను, అతనికి శాశ్వతంగా దూరమవుతున్నాను!!

అయితే, యాక్సిడెంట్‌లో చూపుపోయిన నా కాంతిభూషణ్‌కు నాకళ్ళతో తిరిగి చూపు రావాలని కోరుకుంటున్నాను!! మీరిద్దరూ దంపతులై నా కోరిక

తీర్చరూ?" అంది- అన్నపూర్ణ, కాంతిభూషణ్‌ల చేతులు కలుపుతూ ఆమె ఆ మాటలంటూ ప్రశాంతంగా కళ్ళు మూసుకుంది!

ఆ దృశ్యాన్ని చూస్తున్న డాక్టర్లు, నర్సులు సైతం ఆమెకు అశ్రుతర్పణం విడిచారు.

దూరంలో రేడియోలో "రఘుపతి రాఘవ రాజారాం సబకో సన్మతి దే భగవాన్" అనే గీతం లీలగా వినిపిస్తోంది

(అయిపోయింది)

ఇద్దరూ ఉద్యోగస్తులైతే....

# ఇద్దరూ ఒకే చోట ఉంటేనే అర్థం ఉంటుంది!

"భార్యా భర్తలు ఇద్దరూ ఉద్యోగస్తులైతే... భర్త ఎక్కడ ఉద్యోగం చేస్తుంటే భార్యను కూడా ఆ ప్రదేశానికి బదిలీ చెయ్యమని (ప్రభుత్వోద్యోగం అయితే) ఉత్తర్వులు జారీ చేసింది ప్రభుత్వం. పత్రికలలో తాటికాయంత అక్షరాలతో ఈ వార్త ప్రచురించబడింది కానీ ఇంత వరకూ క్రియా రూపం దాల్చలేదు - నా విషయంలో" అంటున్నారు ఆలపాటి వెంకట్రావు.



శ్రీ వెంకట్రావు, శ్రీమతి బృంద

వెంకట్రావు విజయవాడ నెడుంగాడి బ్యాంక్‌లో క్లర్కుగా పని చేస్తున్నారు ఈయన భార్య శ్రీమతి బృంద కాకినాడ టెలిఫోన్స్‌లో ఆపరేటర్‌గా పని చేస్తున్నారు వీరికి ఆరు నెలల బాబు.

"నేను విజయవాడ వచ్చిం దగ్గర నుండి నా శ్రీమతి ట్రాన్స్‌ఫర్ కోసం ప్రయత్నిస్తున్నాను. రెండు మూడసార్లు హైదరాబాద్ కూడా వెళ్ళి వచ్చాను. ఇంత వరకూ బదిలీ కావటం జరగకపోవడంతో నాలో నిరాశ నిస్పృహలు కలుగుతున్నాయి.

భార్యా భర్తలు కలిసి ఉండటం ప్రభుత్వానికి ఇష్టం లేదేమో అనిపిస్తోంది " అని నిర్లిప్తతతో మాట్లాడే వెంకట్రావ్‌ను చూస్తే ఎవరికైనా అయ్యో పాపం! అనిపించక మానదు

"హోటల్ తిండి పడదు. అందుకని నేనే చేతులు కాల్చుకుంటున్నాను. ఈ విధంగా వంటలో మంచి అనుభవం సంపాదించుకున్నాను. ఒంటరితనం నాలోని సహనాన్ని పరీక్షిస్తోంది. బ్యాంకు అయిపోగానే ఇంటికి రావడం, నా భార్యకు ఎప్పుడు బదిలీ అవుతుందా... అని ఆలోచించడంతో కాలం వెళ్ళబుచ్చుతున్నాను." అన్నారు వెంకట్రావు.

"పదిహేను రోజులకొకసారి ఏదో చుట్టం చూపుగా వచ్చిపోతున్న మా వారిని చూస్తే నాకేడుపొస్తోంది. 'అసలు మనం కలిసి ఉండే అదృష్టం లేదా...? మీరు నా బదిలీ కోసం ప్రయత్నం చేస్తున్నారా? లేదా...?' అని అడిగేస్తూ ఉంటాను. పోనీ ఉద్యోగం మానేద్దామనుకుంటే, కష్టపడి సంపాదించుకున్న ప్రభుత్వ ఉద్యోగం.

మాలాంటి మధ్య తరగతి కుటుంబంలో ఒక అసరాలాంటి ఈ ఉద్యోగాన్ని మానేసి గోళ్ళు గిల్లుకుంటూ ఇంట్లో కూర్చుంటే ఏమొస్తుందని బాధ! అలాగే చంద్రుని కోసం ఎదురు చూసే చకోర పక్షిలా ట్రాన్స్‌ఫర్ కోసం ఎదురు చూస్తున్నాను!" అన్నారు శ్రీమతి బృంద.


శ్రీమతి బృంద అత్తమామలు, తల్లిదండ్రులూ కాకినాడలోనే ఉండటం వలన కాస్త కాకపోయినా కాస్త ఊరట పొందుతోంది.

"నాకొచ్చే జీతంలో సగం కాకినాడ వెళ్ళి రావడానికి సరిపోతోంది. మాలాంటి వారి బాధలు చూసేనేమో ఈమధ్య రైల్వే వారు చార్జీలను కూడా పెంచారు." అనే వెంకట్రావుకు భరతనాట్యం అంటే మంచి అభిమానం!

చేసేది అందమైన ఉద్యోగం, వచ్చేది ఆకర్షణీయమైన జీతం! కాని ఏం లాభం! భార్యాభర్తలిద్దరూ కలిసి సుఖ సంతోషాలను పంచుకునే అవకాశం లేదు. ఐ.పి.ఎస్.లోను, ఐ.ఎ.ఎస్‌లోనూ భార్యాభర్తలు ఒక చోట కలిసి ఉండే వీలు లేదన్నారు కానీ, మామూలు గుమాస్తా ఉద్యోగాలు చేసే వారిని కూడా ఇలా కష్టాలు పడమని బదిలీలు చెయ్యకుండా ఊరుకోవడం ఏం బాగోలేదు!

ఇప్పటికైనా టెలిఫోన్ డిపార్ట్‌మెంటు వారు శ్రీమతి బృందను విజయవాడకు బదిలీ చేస్తే వారికి ఒక జంటను కలిపిన పుణ్యం దక్కుతుంది!

-కృష్ణాజీ



# దోపిడి

బెహరా వెంకట సుబ్బారావు

సిటీబస్ దిగి గబగబా అడుగులు వేసి రైల్వేస్టేషన్‌లో అడుగు పెట్టాడు ఆనందరావు రిజర్వేషన్ కౌంటరు వైపు తిరిగాడు క్యూలో అయిదుగురున్నారు రిజర్వేషన్ బోర్డు వైపు ఆతృతగా చూసాడు పధ్నాలుగో తారీఖు మద్రాసు మెయిలుకెదురుగా ఎర్రటి బల్బు వెలుగుతూ వెక్కిరించింది ఎక్స్‌ప్రెస్ చూసాడు ఎర్రటి బల్బే దర్శనమిచ్చింది పొరపాటుపడ్డానేమోనని మరోసారి జాగ్రత్తగా చూసాడు ఆ రెండు రైళ్లకి ఆ రోజున బెర్తులు ఖాళీలు లేవు నిరాశ కృంగదిస్తున్నా ఎందుకైనా మంచిదని రిజర్వేషన్ క్లార్కుని అడిగాడు అతి నమ్రతగా

'పధ్నాలుగో తేదిని మెయిలుగ్గానీ ఎక్స్‌ప్రెస్‌గ్గానీ తెనాలికి రెండు బెర్తులు కావాల్సారో"

ఆ గుమాస్తా చివాల్న తలెత్తి ఆనందరావుని "అదోలా" చూసాడు ఆ చూపుల్లో జాలి!నిస్సహాయత! చికాకు! కోపం! మొహంలో రంగులు మారాయి

"ఎడ్యుకేటెడ్‌వారు చూసుకుంటారనే ఉద్దేశ్యంతో 'పైని బోర్డు వుంచాం సార్! అయినా మీరింకా అడుగుతున్నారంటే ఏమనుకోవాలి?

వాయిద్యం వాయించి, వాత పెట్టి ఆయింట్‌మెంట్ రాసాడా గుమాస్తా

ఆనందరావు అహం దెబ్బతింది

"అంటే నేను ఎడ్యుకేటెడ్ కాదనా వీడి అభిప్రాయం? ఎంత దెబ్బ కొట్టాడు! అనుకొన్నారు

నిరాశగా బోర్డు వైపు చూస్తూ వుండిపోయాడు

'ఆనందూ! ఏమిటిలా వచ్చావ్! ఇంటికి వెళ్తున్నావా?' ఎవరో పలకరించడంతో వెనక్కి తిరిగి చూసాడు

సారధి కనిపించాడు ఇద్దరిదీ ఒకే వూరు సారధి అక్కడ రైల్వేలో చిరుద్యోగి కలుపుగోరు మనిషి అందరితోనూ మంచిగా వుంటాడు నవ్వుతూ నవ్విస్తూ వుంటాడు మంచి మాటకారి. ఇద్దరిదీ ఒకే వయసు! హైస్కూలు చదువు పూర్తిచేయలేకపోయాడు ఎవర్నో పట్టుకుని రైల్వేలో చిన్న ఉద్యోగం సంపాదించాడు అతన్ని ఆశగా చూసాడు ఆనందరావు వీడి స్టేషన్లోనే పనిచేస్తున్నాడు నాకు సాయపడగలడా? ఆలోచిస్తూ వుండిపోయాడు

"ఏవిట్రా ఆలోచిస్తున్నావ్?' భుజం మీద చేయివేసి అడిగాడు సారధి

"మా అత్తగారు ఎల్లుండి వస్తున్నారు!" అన్నాడు ఆనందరావ్ పకాల్న నవ్వి అడిగాడు సారధి

"ఎల్లుండి వస్తుంటే యిప్పుడే స్టేషన్కి వచ్చావేం? ట్రైన్ టైం తెల్సుకుందుకా? ఫోన్‌లో అడిగినా చెబుతారు కదా!'

"ఆవిడ ఎల్లుండి వచ్చి, మా జానకిని పధ్నాలుగో తేదీకి పురుటికి తీసుకెళ్తుంది పధ్నాలుగో తేదీకి మన తెనాలికి రెండు బెర్తులు కావాలి!"

సారధి రిజర్వేషన్ బోర్డు చూసి "ఖాళీలు లేవు!" అన్నాడు

"అసలు విషయం చెప్పాను కదరా! దూర ప్రయాణం! మీ ఒదినకి తొమ్మిదో నెల! ఆ రోజు తప్పితే మరి దగ్గరలో మంచి ముహూర్తాలు లేవుట! ఆమె పురిటికి యిక్కడనే వుండిపోవాల్సి వస్తుంది ఈ మహానగరంలో నేను నానాఅవస్తలూ పడాలి! ప్లీజ్ కం టు మై రెస్క్యూ" ప్రాధేయపడ్డాడు ఆనందరావు

ఆలోచనలో పడ్డాడు సారధి

"ప్లీజ్! 'రెండే రెండు! ఎలాగైనా సరే సంపాదించాలి! ఆశగా మిత్రుని వైపు చూసాడు ఆనందరావ్.

రెండే కదా కావాలి?" అతని ప్రశ్నకి కొంత ధైర్యం వచ్చింది టికెట్స్ చేతిలో పడ్డంత సంబరపడ్డాడు. "అవున్రా! ఓన్లీ టూ బెర్త్స్ మెనీ థేంక్స్!" కృతజ్ఞ తలు తెలిపాడు ఆద్యాన్నుగా

'సరే టికెట్స్ పేరూ మరో యిరవయ్యో యియ్యి.

వెంటనే పర్సు ఓపెన్ చేసి డబ్బందించాడు ఆనందరావు ఆనందరావు అందించిన ఆ నోట్లు రెండు భాగాలు చేసి రెండు చేతుల్లోనూ పట్టుకొని అడిగాడు సారధి

'ఇది టికెట్స్ చార్జీ! ఇది రిజర్వేషన్ ఫీజూ! అవునా?'


"అవునన్నట్టు తలూపాడు ఆనందరావు. గలగలా నవ్వాడు సారధి వాడెందుకు నవ్వుతున్నాడో అర్ధంగాక ఆశ్చర్యంగా చూసాడు ఆనందరావ్..

"మరో యిరవై యిమ్మన్నాను కదా?" అడిగాడు మారు మాట్లాడకుండా మరో యిరవై అందించాడు ఆనందరావ్

"డోన్ట్ వర్రీ! బీ మెర్రీ! హాయిగా తాపీగా హేపీగా యింటికెళ్ళు! రేపుదయం యింటికి వచ్చి టికెట్సు అందిస్తా! ఒదినగార్ని చూసి చాలా రోజులైంది!ఒకే? సారధి సహాయానికి సంబరపడ్డాడు ఆనందరావ్.

తిన్నగా పోయి ఆఫీసు చేరుకున్నాడు లంచవరుకి యిక పది నిమిషాలుంది తలవంచుకొని ఏదో ఫైలు చూస్తున్న ఆనందరావ్‌కి రామిరెడ్డిగారి గొంతు వినిపించింది. చివాల్న తలెత్తి చూసాడు రెడ్డిగార్ని చూసాక ఆనందరావుకి ఆనందం పెల్లుబికింది రామిరెడ్డి పెద్ద కంట్రాక్టరు. వారి బిల్లు పాసై ఆఫీసరు గారి సంతకంతో అప్పుడే తన దగ్గరకి వచ్చింది. రెడ్డిగారు చిరునవ్వుతో, నమ్రతతో తనకు నమస్కరిస్తూ సమీపిస్తుంటే-

"రండి! కూర్చోండి! మీ మాటే అనుకొంటున్నా! ఆహ్వానించాడు ఆనందరావ్ పక్కనే వున్న కుర్చీలో



ఆశీనులయ్యారు రెడ్డిగారు అప్పటికే ఆఫీసులో చాలామంది బయటికిపోయారు కాఫీ సేవించడానికి

రండి! అలా పోయి కాపీ తాగివద్దాం! అంటూ లేచాడు ఆనందరావ్ అతనితోనే తన పని కాబట్టి చివాల్న లేచారు రెడ్డిగారు

ఆఫీసు కాంపస్‌లో కాంటీన్ వున్నా మెయిన్‌రోడ్డులో వున్న ఎ స హోటలుకి దారితీసాడు ఆనందరావ్

హోటలు క్రిక్కిరిస వుంది ఓ మూల రెండు కుర్చీలు కాళీగా వుంటే కూర్చున్నారిద్దరూ

హోటలుకి ఆహ్వానించింది ఆనందరావే అయినా బిల్లు పే చేసేది రెడ్డిగారే ఆ విషయం యిద్దరికీ తెలుసు

రెండు గ్లాసుల్తో అయిస్ వాటర్ తెచ్చి ఏం కావాల్సార్? అడిగాడు బేంర్ అతి మర్యాదగా

రెండు జహంగిర్! రెండు దోశ! అర్డరిచ్చాడు ఆనందరావ్

స్వీట్‌రెండు రూపాయలు! దోశ మూడ్రూపాయల్సార్ సవరించిన రేట్లను గుర్తుకి తెచ్చాడు బేరర్

అవును తెల్సయ్యా! విసుక్కొన్నాడు రామిరెడ్డి

ఈ హోటలువాళ్ళు ప్రజల్ని దోచుకు తింటున్నారు కదండి! బేరర్ దూరంగా వెళ్లాక కామెంట్ చేసాడు ఆనందరావ్ మందహాసం చేసాడు బిల్లు పే చేయాల్సిన రెడ్డిగారు నిర్లక్ష్యంగా

ఫలహారం సేవిస్తూ శుభవార్త రెడ్డిగారి చెవిని వేసాడు ఆనందరావ్

మీ బిల్లు పాస్ చేయించడానికి పది చెరువుల నీళ్ళు తాగాల్సి వచ్చిందంటే నమ్మండి! ప్రయార్టీ ప్రకారం అయితే మరో పది రోజులు పడుతుంది మీకు సొమ్ము చాలా అవసరం అన్నారని

చాలా థాంక్సండి! సంబరపడ్తూ అడిగారు రెడ్డిగారు మరో అయిటమ్ ఏదైనా తీసుకొంటారా? మొహమాటపడ్డాడు ఆనందరావ్ కూల్‌డ్రింక్ తాగుతూంటే సగరెట్ పాకెట్ అందించాడు రెడ్డిగారు పాకెట్‌విప్పి చూసాడు ఆనందరావ్ వందరూపాయల నోట్లు చిన్న చిన్న మడతలు పెట్టి వున్నాయ్ అయిదుంటాయని అంచనా వేసుకొన్నాడు దానిలో ఒకే ఒక సిగరెట్‌ని బయటికి తీస పాకెట్ మూస జేబులో పెట్టుకొన్నాడు హోటలు నించి యిద్దరూ బయటపడ్డారు

సాయంత్రం అయిదు గంటలకే యిల్లు చేరుకున్నాడు ఆనందరావ్ గుమ్మంలో అడుగుపెడ్తూనే అన్నాడు భార్యతో తొందరగా రెడీ కావాలి! దొంగడి ఎక్చర్‌కి వెళ్దాం? పావు గంటలో బయలుదేరాలి!

భర్త ఎనిమిది వందలుపోస పట్టు చీర కొని తెచ్చినప్పుడైనా అంత ఆనందం పొందలేదు జానకి

అయిదు నిమిషాలు చాలు! అంటూ బాత్‌రూంలోకి పోయింది జానకి అరగంటైనా తిరిగి రాలేదు వాచీ చూస్తూ ఆలోచిస్తున్నాడు ఆనందరావ్

దొంగడి సనిమా చాలా బావుందిటండి!తప్పకుండా చూడాలి! మరో పది రోజుల్లో మొట్ట మొదటి కాన్పుకి పుట్టింటికి పోబోతూన్న అర్ధాంగి అభ్యర్ధనని కాదనలేక పోయాడు ఆనందరావ్ స్పై ఎక్చర్లన్నా స్టంట్ సనిమాలన్నా పడి చస్తుంది జానకి అవి తనకు నచ్చవు అయినా ఆమె ఆనందం కోసం అతనికి వెళ్ళక తప్పదు దొంగడి సనిమా భారి తారాగణంతో అపరిమితమైన ఖర్చుతో కోట్లకి కోట్లు పోస విదేశాల్లో కూడా చిత్రీకరించారుట!చూడాలని ఆమె ముచ్చట! తీర్చకతప్పదు!

తలుపు తాళం వేసుకొని గుమ్మం దిగే సరికి పావుతక్కువ ఆరైంది ఆరు గంటలకి పిక్చరు బిగిన్ అవుతుంది అదృష్టవశాత్తూ ఎదురుగా కాళీ రిక్షా కన్పించింది దగ్గరకెళ్లి రామాటాకీస్ అన్నాడు ఆనందరావ్

నాలుగురూపాయలు? అన్నాడు రిక్షాడ్రైవరు అదరిపడ్డాడు ఆనందరావ్ నాలుగు రూపాయలా? ఆశ్చర్య పోయ డు

అర మైలు దూరం కూడా వుండదు! రెండు రూపాయలిస్తా! అన్నాడు

అరమైలుంటాదో ఆరు మైళ్ళుంటాందో నాకు తెల్దేటి బాబూ! అంతా ఎక్కుడి! ఇదేంమిషను గాదు! కష్టపడి లాగాల! మూడివ్వంచండి! రూపాయి తగ్గాడు

మామూలుగా అయితే రూపాయిన్నరకే వస్తారు ఆ టైము అలాంటిది! సనిమా టైము! పైగా భర్తతో జానకి గుస గుసలాడ్తోంది సనిమా బిగిన్ అయి పోతుందని తొందర చేస్తూ మారు మాటాడకుండా రివ్వున రిక్షా ఎక్కి కూర్చున్నారిద్దరూ జనాన్ని తప్పించు కొంటూ రిక్షా పోతోంది

సనీమా ఎలా వుందోయ్? రిక్షాడ్రైవర్ని అడిగాడు ఆనందరావ్ కాలక్షేపం కోసం

దొంగడి సనీమాలో సూసేదేటి బాబూ! ఎక్కడ బతితే అక్కడేవుంది అఫీసుల్లో - ఆపీసర్లలో వుంది! ఇళ్లలోనూ నడి రోడ్డు మీదా వుంది రైళ్లలో బస్సుల్లో యాత్రా స్థలాల్లో దేవుడి గుడుల్లో కూడా వుంది పూజార్లు యాత్రీకుల్ని మభ్యపెట్టి అదనీ యిదనీ చెప్పి దోసేసు కొంటారు ఆ దేవుడి నిలువుదోపిడీ యిచ్చుకొంటామని మొక్కు కొంటారు కొంత మంది మీరు సూడబోయే సనిమా ఎలావున్నా హాలోళ్ళు టికెట్ల దరల్ని రెండేస మూడేస రెట్లు పెంచేస మిమ్మల్ని దోసేసు కొంటున్నారు. అయినా టిక్కెట్లు దొరకటం లేదు అది ఆసరాగా తీసుకొని బ్లాకు మార్కెటోళ్ళు మరి దోచేసుకొంటున్నారు పెద్దైనా సన్నైనా ఎప్పుడో ఒకప్పుడు దొంగడికి గురి కాక తప్పదు బాబూ!

దొరికితే దోఎడి సేయాలనే సూత్తూ వుంటారు దారికాస డబ్బుని నగల్ని ఎత్తుకు పోడమే దోపిడి కాదు బాబూ! ఇయ్యన్ని దోఎడికో ఈళ్ళందరూ దోఎడి గాళ్లే! దారికాచి నగల్ని నగదుని పట్టుకొని పోయే దొంగలని పెబుత్వం శిక్షిస్తాది! మరీళ్ళకి శిక్ష ఎవరేస్తారు బాబూ? పట్టుకోడం పెద్ద కష్టంగాదు! అయినా ఎవరూ పట్టుకోరు! పట్టించుకోరు!పెపంచం అంతా దోఫిడీ మయం బాబూ! ఇదిలా సాగిపోవాల్సిందే!

వాడి సుదీర్ఘ వ్యాఖ్యానానికి తల తిరిగి పోయింది ఆనందరావుకి హాలు గేటు ముందు ఆగింది రిక్షా జనం పల్చగా వున్నారు రిక్షాదిగి రిక్షావానికి అయిదు రూపాయలు నోటు అందించాడు జనం వైపు చూస్తూ ఆనందరావ్ వాడు రూపాయిన్నర తిరిగి యిస్తూ

అర్ధ రూపాయి తక్కువగా వుంది బాబూ! అన్నాడు

ఆనందరావు దృష్టంతా బుకింగాఫీస్ మీద వుంది అర్ధ రూపాయి కోసం అంతగా పట్టించుకోలేదు గబగబా బుకింగ్ ఆఫీసు వద్దకి వెళ్లాడు హౌస్ఫుల్ బోర్డు వెక్కిరిస్తూ కన్పించింది నిరాశతో రిక్షావద్దకి తిరిగి వచ్చాడు జానకి రిక్షాలోనే వుంది ముగ్గురు వ్యక్తులు రిక్షా దగ్గరకి వచ్చారు వాళ్ల చేతుల్లో టికెట్లున్నాయి పెళపెళ్లాడుతున్నాయి

అయిదురూపాయిలు - పది రూపాయిలు!-

# "దోపిడి"

ఆర్రూపాయలు పన్నెండ్రూపాయిలు! కావాలా సార్? టికెట్సు చూపిస్తూ ఊరిస్తూ ఆనందరావుని అడుగుతున్నారు రెట్టింపు ఖరీదే! విసుక్కొన్నాడు ఆనందరావు బ్లాకులో కొని వెళ్లడానికి ఆనందరావు మనసంగీకరించలేదు సినిమా చూపించకుండా జానకిని యింటికి తీసుకెళ్లడమూ యిష్టం లేదు! ఆలోచనలో పడ్డాడు మతి పోయిన జానకి రిక్షాదిగలేదు

ఎందుకు బాబూ బ్లాకులో కొనడం! రెండో హాలు క్రిష్ణాలో మరోగంటకి గాని బిగిన్ సెయ్యరు! అదో పెద్ద గొడౌను! అక్కడ టికెట్లు చాలా యీజీగా దొరుకుతాయ్! సలహా యిచ్చాడు రిక్షావాడు

అవునండి! ఆ హాలుకి పోదాం! అంది జానకి

బండెక్కండి బాబూ! ఆలోసిత్తూ ఆలీసం చేత్తే అక్కడ కూడా హౌస్ఫుల్లైపోతాది! వెంటనే బేరం దొరికి నందుకు సంతసిస్తూ తొందర చేసాడు రిక్షావాడు వెంటనే రిక్షాలో అర్ధాంగి ప్రక్కనే చతికిల బడ్డాడు ఆనందరావ్ రిక్షా కదిలింది రిక్షా వాడు మాటలు మొదలుపెట్టాడు

ఈ హాలు బాల్కనీ పాతరేటు మూడున్నర హాలుకి రంగులు పులిమి ఆర్రూపాయలు చేసారు దాన్ని బ్లాకులో పన్నెండు రూపాయలకమ్ము తున్నారు దాన్ని తవరు కొండాన్కి సిద్ధపడ్డారు

ఇది దోపిడి కాదేటి బాబూ?

తొందరగా పోనీ వయ్యా! అక్కడ కూడా అయిపోతాయ్! విసుక్కొంది జానకి

అయిదు నిమిషాల్లో అక్కడ దింతేత్తానమ్మ గోరూ! టికెట్లు దొరకవన్న బయ్యం మీకక్కర్లేదు ఈ మధ్యనే హాలు బాగు చేయించారు అక్కడ చిటింగ్ కూడా సానా బావుంటాది!

అతని యింగ్లీషు మాట చిటింగ్ ఆనందరావుకి నవ్వొచ్చింది


చిటింగ్ కాదయ్యా? సిటింగ్! సరి చేసాడు

హాలు చేరుకొంది రిక్షా జనం క్రిక్కిరిసి వున్నారు పెద్ద టికెట్ల క్యూ తిరుపతి క్యూలా మలుపులు తిరిగి వుంది ఆ క్యూ చూసాక ఆనందరావులో నిరాశా నిస్పృహలు చోటు చేసుకొన్నాయి

అమ్మగార్ని బుకింగ్ దగ్గరకి పంపించండి బాబూ! ఈజీగా దొరుకుతాయ్! ఫ్లంటు ఎచ్చరు కాబట్టి లేడీసెక్కువగా వుండరు! సలహా యిచ్చాడు రిక్షావాలా

వాడి సలహా యిద్దరికీ నచ్చింది రిక్షా దిగారిద్దరూ బార్య చేతికి యిరవై రూపాయిలు కాగితం యిచ్చి పంపాడు తర్వాత రిక్షావాని చేతిలో రెండు రూపాయలు నోటు పెట్టాడు వాడు తీసుకోలేదు తిరిగి అందిస్తూ

ఏటి బాబూ! తవరే సూసారుకదా! ఎంత స్పీడుగా వచ్చానో! దారిలో ఎంతజనం ! సినిమా ట్రాఫిక్కుని తప్పించుకొని రావడం అంటే



మాటలా! మరో రూపాయిప్పించండి!" దబాయించాడు. వాడి నోటికి దడిసి మరో రెండు రూపాయల నోటుని బయటకి తీసాడు ఆనందరావు. రెండ్రూపాయలు కాగితం వాడి చేతిలో పడితే రూపాయి లేదంటాడు మార్చాలి! ఎలా?

వాడు రూపాయి నోటు అందిస్తూ, ఆ రెండు రూపాయల కాగితాన్ని తీసుకోవటంతో ఆ ప్రాబ్లం సాల్వయింది.

"కష్టం తెల్సిన బాబులు! అయినా మేం అడక్కుండా యివ్వరు! ఎళ్ళండి బాబూ! అమ్మగారొక్కరూ ఎళ్లారు! మీకోసం సూత్తూ వుంటారు! సినీమా సూసి రండి!" దీవించి పంపాడు రిక్షావాలా

అంతలో పెద్ద క్లాసుల క్యూలు రెండూ మంచులా కరిగి విడిపోయాయి అంటే టికెట్లు అయిపోయాయన్నమాట ఆనందరావు హృదయం కూడా అయిసు కరిగి నీరైపోయింది. శ్రీమతి కోరిక నెరవేరలేదు! ఇరవై రూపాయల నోటుని ఆడించుకుంటూ విసవిసలాడుతూ తిరిగి వచ్చింది జానకి.

బ్లాకు మార్కెటీర్లు విజృంభించారు. రేటు పెంచేసారు. మైకులో అనౌన్సు చేసినట్లు అరుస్తున్నారు దండోరా వేసినట్లు కేకేస్తున్నారు కొంత మంది వారిని చుట్టు ముట్టి అడిగిన రేటు చెల్లించి హాయిగా ఈల వేసుకుంటూ హాల్లోకి పోతున్నారు. వారిని గమనిస్తూ నిలబడ్డాడు ఆనందరావ్. రిక్షా ఎక్కి కూర్చుని- 'ఇంటికి పోదాం!' అంది జానకి నిస్పృహతో ఆనందరావు వినిపించుకోలేదు. ఆ గుంపు వైపే చూస్తున్నాడు

"బాబూ!" పిల్చాడు రిక్షావాడు

'ఆఁ' అన్నాడు అన్యమనస్కంగా ఆనందరావ్

"తవఁర్ని సూసి టికెట్లు ధర మరి పెంచేస్తారి దోపిడిగాళ్ళు! నేనెళ్లి బేరం సేసి తెస్తా! దబ్బియ్యండి!" వారి మీద జాలి కలిగి అడిగాడు రిక్షావాలా.

వాడు అన్నది నిజవేఁ అనిపించింది ఆనందరావుకి ఇరవై రూపాయలు నోటిచ్చి "పై క్లాసు ఏదో ఒకటి తీసుకురా!" అన్నాడు. ఆ నోటుతో జనంలో కల్సిపోయాడు రిక్షావాడు.


"ఏవండి! ఇరవై రూపాయలిచ్చి పంపారుకదా! వాడెవడో మనకి తెలీదు! వాడు తిరిగి రాకపోతే!" అనుమానాన్ని వ్యక్తం చేసింది జానకి. అర్ధాంగి అమాయకత్వానికి ఆనందరావుకి నవ్వొచ్చింది.

"ఈ రిక్షా వాడిదే కదా! తప్పకుండా తిరిగి వస్తాడ్లే!" అన్నాడు

"వాడిదే కదూ! అనవసరంగా కంగారుపడ్డాను!" అనుకొంది.

పది నిమిషాలు పోయాక టికెట్లతో తిరిగి వచ్చాడు రిక్షావాలా జానకి ప్రాణం తిరిగి వచ్చింది అర్ధాంగి కోరిక తీరినందుకు ఆనందించాడు ఆనందరావ్

"బయట రేటుకి ఒక్క రూపాయి తగ్గిందయ్యగారూ!" అంటూ టికెట్లు మిగతా



ఇటీవల విజయవాడలో జరిగిన సన్మాన సభలో ఆంధ్రప్రదేశ్ పేపరు అండ్ అడ్వర్టయిజింగ్ ఏజన్సీస్ సమాఖ్య తరపున శ్రీ కడియాల వెంకటేశ్వరరావు ద్వారా సమాఖ్య అధ్యక్షులు శ్రీ నిమ్మగడ్డ రామప్రసాద్ ఆంధ్రప్రదేశ్ చలన చిత్ర వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ కానూరి జగదీష్‌కు మెమెంటో అంద చేస్తున్న ఆ దృశ్యం

సొమ్ము తిరిగి యిచ్చాడు రిక్షావాడు.

"వాడికో రూపాయివ్వండి! మన కోసం కష్టపడ్డాడు!" సిఫార్సు చేసింది జానకి. గబగబా హాలు వైపు నడిచారిద్దరూ లోపల గేటు దగ్గర చాలా జనం గుమిగూడారు. అక్కడ క్యూ లేదు లోనికి పోవాలనే ఆతృత అందరిలోనూ కన్పిస్తోంది లోపల న్యూస్ రీలు వేస్తున్నారు.

టికెట్సుని గేట్‌మాన్ కందించి లోనికి అడుగు వేయబోయాడు ఆనందరావ్

"సార్!" పిల్చాడు గేట్‌మాన్ చికాగ్గా వెనక్కి తిరిగి చూసాడు ఆనందరావ్

"ఈ క్లాస్ కాదా?" అడిగాడు తొందరలో చిన్న క్లాసులోకి పోతున్నాం కాబోలు అనుకున్నాడు.

"ఇవి మాటినీ షోకి అమ్మిన టిక్కెట్లు సార్! చూడండి మాటినీ షో అని స్టాంపు వేసి వుంది! బ్లాకులో కొని వుంటారు! దగా పడ్డారు!" అంటూ టికెట్సుని తిరిగి ఆనందరావ్ చేతిలో పడేసాడు గేట్‌మాన్. ఆనందరావు నెత్తి మీద పిడుగు పడ్డట్టయింది. జానకి ఏడుపు మొహం పెట్టింది. టికెట్సు మీద వేసి వున్న స్టాంపుని కంగారులో గుర్తించలేకపోయినందుకు విచారించాడు. అర్ధాంగిని గేటు దగ్గరే వుంచి బయటకు నడిచాడు గబగబా. రిక్షావాడి కోసం చూసాడు. కనిపించలేదు. బ్లాకులో టికెట్సు అమ్ముతున్నారింకా ఇదివరకుకన్నా మరో రెండు రూపాయలు రేటు పెరిగింది. ఒకడి దగ్గర రెండు కొని "ఈ షోకేనా?" అనుమానంగా అడిగాడు.

"లోపలికి వెళ్ళి, తిరిగి వచ్చి డబ్బియ్యండ్సార్! అనుమానంగా వుంటే!" తన నిజాయితీని శంకించినందుకు హామీ యిచ్చాడు బ్లాకు మార్కెటీర్ ఈసారి జాగ్రత్తపడ్డాడు ఆనందరావ్.

డబ్బీయకుండా టికెట్సు తీసుకొని హాల్లోకి వెళ్లాడు. భార్యాభర్తలిద్దరూ సుఖాశీనులయ్యారు. అదృష్టవశాత్తు ఫాన్ క్రిందనే సీట్లు లభించాయి రెండు నిమిషాలు గడిచాయి లేచి హాలు బయటకు వెళ్లబోయాడు ఆనందరావ్ వాడికి డబ్బు చెల్లించడానికి అప్పటికే వాడు లోపల గేటు దగ్గర కాసాడు డబ్బు కోసం

"ఫాన్ కింద సీట్లే దొరికాయా సార్!" అంటూ చేయి జాపుతూ పలకరించాడు

"ఆఁ మంచి సీట్లే దొరికాయి!" అంటూ ఇరవై రూపాయలు అందించాడు ఒక్కొక్కటి పది రూపాయలు చొప్పున (అసలు ఖరీదు అయిదు రూపాయలే) వాడు అందుకోలేదు

"మరో రెండు రూపాయలివ్వండ్సార్!" అన్నాడు దబాయింపుగా.

"అన్యాయం! పది రూపాయలే కదా అన్నావ్!" బావురుమన్నాడు ఆనందరావ్

"ఒక్కొటి పన్నెండు రూపాయలకమ్మేం సార్! తవఁరు ఫామ్లీతో వచ్చారని రూపాయి తగ్గించా!" జాలి చూపాడు అతను. విధి లేక మరో రెండు సమర్పించుకొన్నాడు


గవర్నమెంటు రేట్లే రోజు రోజుకి మారుతు వుంటే, యివి నిమిష నిమిషానికి మారతాయి సార్! మరో అర గంట పోతే టికెట్లు మిగిల్తే అసలు రేటుకే యిచ్చేస్తాం! ఇంకా టైము దాటిపోతే తగ్గింపు ధర! అయినా యిదంతా మా జేబులో పడ్తాదేటండి! దీనిలో ఎన్నో వాటాలు! మొన్నేటి జరిగిందో తెల్సిందాండి."


డబ్బు యిచ్చుకొని, సుత్తి దెబ్బలు తినలేక హాల్లోకి నడిచాడు ఆనందరావ్ 'దోపిడి' సినిమా చూడ్డానికి. □

# హైదరాబాదు నోట్‌బుక్

## శ్రద్ధా జిజ్ఞాసామూర్తి డాక్టర్ టి. బి. నారాయణాచార్యులు :

అవ్వా అవ్వా చదువుకుంటావా అంటే, అరవైయేళ్ళు వచ్చాయి చదువుకొక నోట మట్టి గొట్టుకుంటానా అని అన్నదట - ఇది అందరూ ఎరిగిన సామెత. దీనిని వెక్కిరింతకు వాడుతారు సాధారణంగా కాని, ఈ వెక్కిరింతను వెక్కిరించి గొప్ప విజయం సాదించిన వృద్ధ మహామహులు ఎందరో కనిపిస్తారు ఆచార్య వినోబాభావే అరవై యేళ్ల తర్వాత ఎన్నో భాషలు నేర్చుకున్నారు, పదవి విరమణచేసి, అరవైయేళ్ళు దాటిన ఒక ముస్లిం పోలీసధికారి ఆంధ్ర భాషాభిమానంతో సార్వత్రిక విశ్వవిద్యాలయం తెలుగు బి ఎ పరీక్షకు వచ్చారని ఆ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య డాక్టర్ సి నారాయణరెడ్డిగారు నాతో అన్నారు దీనికి మూల కారణం శ్రద్ధ, జిజ్ఞాస అలాటి శ్రద్ధాళు జిజ్ఞాసువులలో అగ్రగణ్యులు డాక్టర్ టి బి నారాయణాచార్యులు సంగారెడ్డి తాలూకా చౌటకూరు వాస్తవ్యులయిన ఈయన ఉద్యోగ విరమణ తర్వాత ఉస్మానియా విశ్వవిద్యాలయం సంస్కృత ఎం. ఎ పరీక్షకు వెళ్లి సర్వ ప్రధములుగా నెగ్గి రెండు బంగారు పతకాలు సంపాదించారు 60వ సంవత్సరంలో ఆ విశ్వవిద్యాలయం నుంచే పి హెచ్ డి పట్టా పొందారు శ్రద్ధలేకపోతే మేధ నిరుపయోగమని సంస్కృతం సామెత చరిత్రకెక్కిన చాలమంది సమకాలిక మేధావులతో పోల్చి చూచినప్పుడు చివరి స్థానంలో వుంటారు కాని, శ్రద్ధ, ఆస్థ వారిని మహా మేధావులకు మేలు బంతిని చేశాయి టి బి నారాయణాచారి సాధారణ విద్యావంతుడు కాని, పట్టుదల అతనిని వృద్ధాప్యంలో డాక్టరేట్‌ను చేసింది నారాయణాచారి 1926-9-14లో అనంతపురంలో పండిత వంశంలో పుట్టారు సంగారెడ్డి తాలూకా చౌటుకూరుకు దత్తు వచ్చారు, మెట్రిక్ అయ్యారు అనంతపురం సీడెడ్ డిస్ట్రిక్ట్స్ కాలేజిలో బి ఎస్‌సి డిగ్రి పుచ్చుకున్నారు మద్రాసు సైదాపేట కాలేజిలో బి టి (బి ఎడ్‌ను పూర్వం బ్యాచిలర్ ఆఫ్ టీచింగ్ అనే వారు) డిగ్రి పొందారు. నిజాం రాష్ట్రంలో విద్యా శాఖలో ఉపాధ్యాయులుగా చేరారు హెడ్‌మాస్టరుగాను, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ (గెజెటెడ్)గానూ పని చేసి పదవీ విరమణ చేశారు పదవి కాలంలో గణిత శాస్త్రంలో పోస్ట్ గ్రాడుయేట్ డిప్లొమా కోర్సు చేశారు హిస్టరిలో ఎం ఎ డిగ్రి సంపాదించారు హిందిలో రాష్ట్ర భాషా ప్రవీణలో ఉత్తీర్ణులయ్యారు 55వ ఏట పదవి విరమణ చేశారు కాని, జిజ్ఞాస, శ్రద్ధ మనస్సును వేధిస్తున్నాయి చిన్ననాడు హైస్కూలులో చదువుకున్న సంస్కృత భాషను పునశ్చరణ చేసుకొని, ఉన్నతిని సంపాదింపదలచారు చదవడం ప్రారంభించారు ఎం ఎ ప్రివియస్‌లో ఉత్తీర్ణులయ్యారు ఏదో ముసలి వాడివి కదా అని, విద్యాశాఖలో ఇంతకాలంగా వున్నావని పాపమని మార్కులు వేశారు ప్యాసయ్యావు - అని దగ్గరి వారెవెక్కిరించారు కాని అతడు ఒక మందహాసం చేసి ముందుకు వెళ్లారు ఫైనలు పరీక్షలో విశ్వవిద్యాలయ ప్రథములుగా వచ్చారు నవ్విన నాపచేలే పండాయి అన్న సామెతను రుజువు చేశారు సంస్కృతం ఎం ఎ లో సర్వ ప్రధములకు ఇచ్చే సాత్వళేకర్ బంగారు పతకం, డాక్టర్ మేల్‌కొటె బంగారు పతకం అందుకొన్నారు అంతటితో వూరుకొంటారా? చిటారు కొమ్మను అందుకొకపోతే ఎలా? నవ్విన వారి నోరు మూయించాలి కదా! డాక్టరేట్‌కు పేరు రిజిస్టరు చేయించుకొన్నారు ఏదో కావ్యం తీసుకుని, ఏదో వ్రాసి డాక్టరేట్ పొందవచ్చు ఉద్యోగాభిలాషులు, డిగ్రీ కాంక్షులు అంతే చేస్తారు కాని, నారాయణాచారి అతి క్లిష్టమైన విషయం - వేదాంతం తీసుకున్నారు శ్రీహర్ష మహాకవి ఖండన ఖండ ఖాద్యం కన్నా క్లిష్టమైన గ్రంథం నిగమాంతదేశికుల తత్త్వముక్తాకలాపాన్ని ఎన్నుకున్నారు, తత్త్వముక్తా కలాప - ఎ స్టడీ అనేది శీర్షిక దీనిలో జడసర, జీవసర, నాయకసర, బుద్ధిసర, అద్రవ్యసర - అనే ఐదు సరాలున్నాయి ప్రతి సరంలోని ప్రతి శ్లోకమూ అయఃపిండమే ఎందరో పండితుల వద్దకు తిరిగారు విషయం మార్చుకోండి - అని చాలమంది సలహా యిచ్చారు కాని, ఆయన వినిపించుకోలేదు పరకాల మఠస్వామి, తక్కిన పెద్దల వద్దకు వెళ్లారు కాని తగినంత సమాచారం సేకరించ లేకపోయారు పట్టుదల మరింత పెరిగింది ఆ గ్రంథానికి గల టీకాలు, దాని రెఫరెన్సున్న గ్రంథాలు స్వయంకృషితో అధ్యయనం చేశారు సిద్ధాంత వ్యాసం పరీక్షకుల ప్రశంసలందుకొనేటట్లు వ్రాశారు డాక్టరేట్ పొందారు మే 18న డిగ్రి ఇచ్చినట్లు విశ్వవిద్యాలయ ప్రకటన వెలువడింది డి లిట్ కు ప్రయత్నం చేయాలని సంకల్పించారు జిజ్ఞాస అనేది భయంకరమైన కుమ్మరి పురుగు అది మేధను తొలువడం ప్రారంభిస్తే ఎవరూ ఊరుకోలేరు. అందులోను వేదాంత తత్త్వ జిజ్ఞాస మరీ తీవ్రమైనది ఊరికే వుండనివ్వదు వృద్ధాప్యంలో - అరవయ్యో యేట పి. హెచ్ డి పొందినందుకు శ్రీ నారాయణాచార్యులను మనసారా అభినందిస్తూ, డి లిట్ కూడా పొంది యువకులకు ఆదర్శప్రాయులు కావాలని కోరుతున్నాను





## ముఖ్యమంత్రి ఆకాంక్షలు :–

ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి. రామారావును అన్నిరంగాల ప్రముఖులు మే 28న 64 వ జన్మదినం సందర్భంగా అభినందించారు. ఆయన తన నివాసంలో జంటనగరాల లారి సంచాలకుల సంఘం సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ, సంఘంలోని ఉపేక్షిత వర్గాలకు జీవితపు అత్యవసరాలు – కూడు, గుడ్డ, నీడలను ఒదిగించడం, రాష్ట్రాన్ని త్వరితగతిని పరిశ్రమ పథంలో నడిపించడం తమ వాంఛితాలని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాభివృద్ధికి నీటి వనరుల సౌకర్యాన్ని ఇతోధికంగా కల్పించడంతో పాటు ఆహారోత్పత్తి కార్యక్రమంలో కొత్త మార్పులను తేనున్నదని ఆయన అన్నారు. రాష్ట్రంలోని ప్రతి మారుమూలలకు మంచినీటి సౌకర్యం కలిగించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం, విద్యారంగంలోను, మహిళా సంక్షేమంలోను, కార్మిక, నిరుద్యోగ, వైద్య , ఆరోగ్య, భూమి సంస్కరణ రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చాము. కాని సంఘంలోని దళిత వర్గాల అభ్యున్నతికి అందరికీ సమానావకాశాలు కలిగించడానికి ఇంకా ఎంతో చేయవలసి వుంది – అని ముఖ్యమంత్రి అన్నారు.



మదరాసులో ఇటీవల జ్యోతిర్మయి స్మారక అవార్డు బహూకరణ సందర్భంగా జరిగిన సభలో అవార్డు ప్రదాత కొంపెల్ల విశ్వం, ఎమ్మెస్ రెడ్డి, శ్రీమతి కె రామలక్ష్మి,అవార్డు గ్రహీత ఆచార్య తిరుమల, ఆయన సతీమణి

## గవర్నర్ ఉత్తమ చర్య:-

ప్రతిసంఘంలోను, ప్రతికాలంలోను ఉత్తమాదర్శంతో కొన్ని సంప్రదాయాలు ప్రారంభమవుతాయి అవి కాలక్రమాన స్వార్థపరుల వల్ల ఘోరమైన పాప పంకిల పద్ధతులుగా మారిపోతాయి అలాటివి దేవదాసి, బసివి పద్ధతులు వీటి ప్రారంభోద్దేశం ఏమైనా, ఇప్పుడు పూర్తిగా పతితమయాయి అలాటిదే నిజామాబాదు జిల్లా ప్రాంతంలోని జోగిన్ (యోగిని) పద్ధతి. సంఘంలోని ధనవంతులు, స్వార్థపరులు ఈ పవిత్ర యోగినీ పద్ధతిని క్రమంగా వ్యభిచార స్థాయికి దింపివేశారు చిన్నపిల్లలను భయంతోనో, మూఢాచారంతో నో జోగినీలుగా దీక్ష యిప్పించి, వారిని క్రమంగా పడుపు వృత్తికి దింపుతున్నారు. దీనిని ఎప్పటికప్పుడు సంఘ సేవకులు ప్రతిఘటిస్తూనే వున్నారు ఈ ప్రతిఘటనలో మరొక పెద్ద ముందడుగు రాష్ట్ర గవర్నర్ శ్రీమతి కుముద్‌బెన్‌జోషి రాష్ట్ర స్థాయిలోనూ, జాతీయ స్థాయిలోను చర్య తీసుకోడం శ్రీమతి జోషి పదివేల మంది జోగిన్ కన్యలను పడుపు వృత్తి నుంచి తప్పించి, వారికి పునరావాసం కల్పించడానికి ఉద్దేశించిన మహాసభకు తమ అధ్యక్షతన ఒక సారధ్య సంఘం ఏర్పాటు చేశారు ఈ సంఘం జూన్ 2న రాజ్ భవన్‌లో సమావేశమై కొన్ని నిర్ణయాలు చేసింది ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా కలెక్టరుగా వున్న శ్రీమతి ఆశామూర్తి ఇలాటి జోగినులను కొందరిని పడుపు వృత్తి నుంచి మాన్పించి, వేరే వృత్తిలో మనుగడ సాగించేట్టు చేశారు

## కుహనాబోధనాభ్యాసన కళాశాలలు:-

విద్యాబోధన వ్యాపారం కాగానే, వ్యాపారంలోని దుష్టసంప్రదాయాలన్నీ విద్యారంగంలోకి చొచ్చుకురావడం సహజం. ఉదర నిమిత్తం బహుకృత వేషములైన వారు ప్రభుత్వానుమతి గాని, కావలసినన్ని సౌకర్యాలు గాని లేని బోధనాభ్యాసన కళాశాలలను (బి ఇడి కాలేజీలను) నిర్వహించడం, ఈ కుహనా పద్ధతులు తెలియని అమాయక విద్యార్థులు వాటిలో చదవడం, ప్రభుత్వం గుర్తింపు లేక బాధ పడడం శృంఖలాగా సాగుతున్నది ఈ లాటి కుహనా కళాశాలలను రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంటూ మే 29న ఒక ప్రకటన చేసింది ఈ కళాశాలలలో చదివే విద్యార్థులు ఆయా విశ్వవిద్యాలయాలు నిర్వహించే బి ఇడి. పరీక్షలకు వెళ్ళడానికి అర్హులు కారని, ఈ కళాశాలలలో చేరే విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని ఈ ప్రకటన హెచ్చరిస్తున్నది ఆ బి ఇడి కాలేజీలివి :-(1) సుల్తాన్- ఉల్‌మ్ కాలేజ్ ఆఫ్ ఎడుకేషన్, హైదరాబాద్, (2) ఎ పి. కాలేజ్ ఆఫ్ ఎడుకేషన్, బంజారాహిల్స్, హైదరాబాద్, (3) రవీంద్ర కాలేజ్ ఆఫ్ ఎడుకేషన్, తణుకు, (4) వంశధారా బి ఇడి కాలేజ్, కొత్తూరు, (5) జవహర్‌లాల్ నెహ్రూ మెమోరియల్ ఎక్స్ సర్వీస్‌మెన్ కాలేజ్ ఆఫ్ ఎడుకేషన్, కొవ్వూరు, (6) ప్రతాపరుద్ర కాలేజ్ ఆఫ్ ఎడుకేషన్, వరంగల్, (7) లిటిల్ ఫ్లవర్ స్కూల్ కమిటీ బి. ఇడి కాలేజి, కర్నూలు, (8) దయా ఎడుకేషనల్ సొసైటీ బి. ఇడి. కాలేజి, కైకలూరు, (9) శర్మా ఎడుకేషనల్ సొసైటీ బి ఇడి కాలేజి, హైదరాబాద్, (10) రాయవరం ఎడుకేషనల్ సొసైటీ బి ఇడి. కాలేజి, వెదురుపాక, (11) శారదా ఎడుకేషనల్ సొసైటీ బి ఇడి కాలేజి, నల్లగొండ, (12) అంజుమన్ - ఇస్లామియా కాలేజ్ ఆఫ్ ఎడుకేషన్, కర్నూలు, (13) గ్రేస్ కాలేజ్ ఆఫ్ ఎడుకేషన్, గద్వాల, (14) కృపా ఎడుకేషనల్ డెవలప్‌మెంట్ అసోసియేషన్, చీరాల, (15) సెయింట్ జోసెఫ్స్ కాలేజ్, గుడివాడ

## ఉపశ్రుతి :-

సుప్రసిద్ధ కళాకారులు శ్రీ పి టి రెడ్డి, ప్రముఖ విదుషి డాక్టర్ యశోదారెడ్డి కళా ప్రదర్శనాలు, భారత సంస్కృతిపై ఉపన్యాసాలు నిర్వహించడానికి పశ్చిమ జర్మనీకి వెళ్ళారు వారి దౌహిత్రి సరస్వతీ చైత్ర రెండేళ్ల పాప అమ్మమ్మ, తాత ఎక్కడికి వెళ్ళారమ్మా? - అనడిగాను జమ్మమీ - అని సమాధానం చెప్పింది నా పక్కన వున్న బాషా శాస్త్రజ్ఞుడు సంతోషంతో ఎగిరి గంతులు వేస్తూ, వర్ణాగమ వర్ణలోపాది సూత్రాలకు ఎంత చక్కని ఉదాహరణ ఇచ్చావు తల్లీ! అని మురిసిపోయాడు

—తిరుమల రామచంద్ర

# "మన చిత్రాలలో నృత్యాలకు మళ్ళీ మంచి రోజులు రావొచ్చు!"

## –నృత్య దర్శకుడు శేషు

తెలుగు చలనచిత్రాలలో నృత్య దర్శకుడంటూ ప్రత్యేకంగా నియమింపబడటం 1940 నుంచి. చిత్రం "భక్తమాల". నృత్య దర్శకుడు స్వర్గీయ వెంపటి సత్యం. అంతకుముందు - ఒక పాటను పాడుతూన్నట్లు చూపడంకన్నా - దానికి కొంత మువ్‌మెంట్ ఉంటే ప్రేక్షకులు మరింత ఆకర్షితులవుతారన్న భావన కలిగినదాదిగా నృత్యం చేసె నర్తకీమణులే గానం చేస్తూ అభినయించేవారు. కొత్తల్లో ఒకటి రెండు షాట్స్‌లోనే మొత్తం నృత్యాన్ని స్టేజ్ మీద నుంచి చూసినట్లు చిత్రీకరించేవారు. ఒక్కోసారి రెండు కెమెరాలను ఇటు అటు ఉంచి నృత్యాన్నంతటినీ చిత్రీకరించిన సినిమాలూ ఉన్నాయి. అవి అప్పటి సినిమాల్లాగే ఎంతో స్లోగా ఉండేవి. సాంకేతికపరంగా అభివృద్ధి రావడంతో సినిమా నృత్యాల్లో కూడా పరిణామాలు రాసాగాయి ఇతర సాంకేతిక నిపుణులకు మల్లే నృత్య దర్శకుడికి గౌరవం, విలువ ఉండేవి కి శే వెంపటి సత్యం, వేదాంతం రాఘవయ్య, దండాయుధపాణి పిళ్ళై, హీరాలాల్ వంటి నాట్యాచార్యులు సినిమారంగంలో ప్రవేశించాక మన చిత్రాలలో నృత్యాలకు విలువ, విశిష్టత పెరిగాయి

"మరి . ఈనాడు" ఈ ప్రశ్న అడిగాను డాన్స్ మాస్టర్ శేషుని

ఈనాటి సినిమా కంపెనీలలో ఏ రెండో మూడో ఆ గౌరవాన్ని కల్పిస్తున్నాయి ఇతరులు కల్పించక పోవడానికి కారణం - నృత్య శాస్త్రంలో స్వల్ప పరిజ్ఞానమైనా పొందనివార్లు నృత్య దర్శకులవడం చిత్రాల తయారీ ఎక్కువవడంతో ఎక్కువమంది నృత్య దర్శకుల ఆవశ్యకత ఏర్పడింది అందువల్ల డాన్సర్లుగానూ, డాన్స్ మాస్టర్ అసిస్టెంట్‌లుగానూ ఉన్న వారంతా నృత్య దర్శకులయిపోతున్నారు ఇవాళ దక్షిణ భారత సినిమారంగంలో మొత్తం మీదసంప్రదాయ నృత్యాలను తెలిసిన వాళ్లను వేళ్లమీద లెక్కెట్టవచ్చు వీళ్లే సంప్రదాయాన్ని పాటిస్తూ, కళాత్మకంగా ఉండేలా రూపొందిస్తున్నారు నృత్యాలను ఒక్కోసారి వీళ్ళు కూడా ఇప్పటి వేగాన్ని తట్టుకోలేక పోతున్నారు ఏ కొనుగోలుదారు సలహా మేరకో నిర్మాత ఆఖరి క్షణంలో ఒక డాన్స్‌ను చేర్చా లనుకుంటారు హడావిడిగా పాట రాయించి, రికార్డ్ చేయించి, డాన్స్ రిహార్సల్స్ లేకుండా హుటాహుటిగా షూటింగ్



పెట్టేసుకుంటున్నారు అలాంటప్పుడు నృత్య దర్శకుడు రాజీపడక తప్పటం లేదు అందుకే నృత్యాలలో వెరైటి లేకుండా పోతోంది

"కొన్ని చిత్రాలలో అర్థంపర్థం లేకుండా నృత్యాలు కేవలం గంతుల్లా ఉంటున్నాయని కొందరి విమర్శ . దీనిపై మీ వ్యాఖ్య?"

'చిత్ర నిర్మాణం వ్యాపారం వ్యాపారరంగంలో కళ మారగానే దిగజారుడు తప్పదు నేడు దేశంలో చాలామంది మోజుపడే నైట్ క్లబ్‌లవల్ల కూడా మన చిత్రాల్లోని డాన్స్‌లు దారి తప్పాయి అలాంట డాన్సులనే ప్రేక్షకులు వాంఛిస్తారని విరివిగా చిత్రాల్లో జొప్పిస్తున్నారు ఇలా అర్ధనగ్న నృత్యాలకు ప్రవేశం ఏర్పడింది ఐతే, కథాపరంగా అవసరమైనప్పుడు అలాంట డాన్స్‌లు చిత్రాల్లో ఉండడం తప్పుకాదు ఒక నైట్ క్లబ్ సన్నివేశంలో భరతనాట్యం చేయించలేముగా? కాని, అందులో అసభ్యత, వికారం ఉండరాదు నిజానికి పాశ్చాత్య నృత్యాల్లోనూ ఎంతో సొగసుంది నా అందం చూడు అని పాటలో ఉన్నప్పుడు నర్తకచేత వొయ్యారంగా కళ్ళు తిప్పమంటాడు నృత్య దర్శకుడు. అప్పుడు వక్షోజాల మీద కెమెరా కేంద్రీకరిస్తే, నృత్యాలు జుగుప్సాకరంగా ఉన్నాయని మమ్మల్ని ఆడిపోసుకునేవారూ ఉన్నారు."

"డ్యూయెట్ సాంగ్స్ చిత్రీకరణ సమయంలో నృత్య దర్శకుని బాధ్యతలేమిటి?"

"పాటలోని సాహిత్యానికి భంగం వాటిల్లకుండా అది బాగా బోధపడేలా కంపోజ్ చెయ్యాలి. అభినయం, మువ్‌మెంట్లు ఎక్కువగా ఉంటే, సాహిత్యం మరుగైపోతుంది. పాత్రౌచిత్యానికి అనుగుణంగా సన్నివేశాన్ని, సంగీతాన్ని, సాహిత్యాన్ని కూడా నృత్య దర్శకుడు ఎంతగా విడమర్చి చెప్పగలిగితే, అంతగా న్యాయం చేకూర్చిన వాడవుతాడు

"నృత్య దర్శకుడుగా మీకు సంపూర్ణ సంతృప్తినిచ్చిన చిత్రాలేవో చెప్తారా?"

శంకరాభరణం, సప్తపది, ఆనందభైరవి, శుభలేఖ, సాగరసంగమం, స్వాతిముత్యం, మయూరి వగైరా సంప్రదాయ నృత్య ప్రధాన చిత్రాలను మన ప్రేక్షకులు ఎంతగా ఆదరించి మెచ్చుకున్నారో అందరికీ తెలిసిన విషయమే ఆ నృత్యాలు అంత గొప్పగా రాణించటానికి నృత్య దర్శకునికి సంపూర్ణ స్వేచ్ఛ ఇచ్చే నిష్ణాతులైన ఆ చిత్రాల డైరెక్టర్ల నాయకత్వంలో ఇతర సాంకేతిక నిపుణులందరూ కూడా తమ వంతు కృషిని చేయడం .. సంప్రదాయ నృత్యాలకు విలువ ఎప్పటికీ ఉంటుంది చౌకబారు నృత్యాలు ప్రేక్షకులకు మొహం మొత్తిపోయింది రాక్ఎన్‌రోల్, ట్విస్ట్, షేక్, జెర్క్, ఫ్లాష్ డిస్కో వగైరా డాన్స్‌లు ఒకటి తర్వాత ఒకటి వచ్చిపోయినా - చిరస్థాయిగా ఉండేది మన శాస్త్రీయ నృత్యాలే! నృత్య దర్శకులందరూ నృత్య దర్శకత్వాన్ని 'కళ'గా గుర్తించుకొనే రోజు అట్టే దూరంలో లేదు' అనే నృత్య దర్శకుడు శేషు పూర్తి పేరు పారుపల్లి వెంకట శేషాచలపతిరావు విజయవాడలో 21-11-1935లో జననం స్వస్థలం వేమూరు

—జి. ఏ. జి.

# అభిమాన తారలపై అభిప్రాయం

నా అభిమాన నటుడు కమలహాసన్. నేను మొట్టమొదట 'మరో చరిత్ర' సినిమా చూసి ఈ స్టార్ అభిమానిగా మారాను 'కమల్'గారి ఫొటో పక్కన నా ఫొటో పెట్టుకోవడం నా హాబీ నిజంగా చూస్తే అందరిలో 'కమల్'గారిని యాక్షన్‌లో ప్రత్యేకంగా తీసుకోవాలి. నటన, నవ్వు, ప్రవర్తన, పర్సనాలిటీకి






తగ్గ అందం. ఆల్‌రౌండర్‌గా ఇటు హిందీ, తెలుగు, అటు తమిళంలో నంబర్ 1 హీరోగా పేరు తెచ్చుకున్న కమల్‌కంటే ఇంక ఎవరూ లేరని చెప్పవచ్చు

షకీల్‌పాష (రాజు), ఖానాపూర్,
ఆదిలాబాద్.

* * *

నా అభిమాన కథానాయికి సిల్వర్ స్క్రీన్ బ్యూటీ విజయశాంతి. అనాడు కిలాడి కృష్ణ ద్వారా చిత్రసీమలో కాలిడి దిన దిన అభివృద్ధి చెందుతూ నేడు అగ్ర నటిగా గుర్తింపు పొందింది, మరి శ్రీవారు, చట్టంతో పోరాటం, దొంగల్లో దొర, పెళ్ళిచూపులు, దేవాలయం, నేటి భారతం, వందేమాతరం మొదలగునవి, మొన్న మొన్నటి 'ప్రతిఘటన' మొదలగు చిత్రాలద్వారా అఖిలాంధ్ర ప్రేక్షకులను తన అద్భుత నటనా చాతుర్యంతో అకట్టుకొంది, ముఖ్యముగా 'ప్రతిఘటన' చిత్రంలో ని ఆమె నటనని





చూసినపుడు విమర్శకులు అందరూ ఆశ్చర్యపోయినారు అనడంలో సందేహం లేదు

రాబోయే చిత్రాలలో ఇంతకంటే అత్యధికంగా నటించి మరిన్ని మంచి పాత్రలు ధరించి, అందరికంటే మంచి నటిగా మావంటి అభిమానులందరిని అలరించాలని నాయొక్క కోరిక

నా అభిమాన నటి విజయశాంతి, మన తెలుగు చిత్రాలలో నటించడం తప్ప ఇతర భాషలలో నటించకూడదని నా కోరిక. ఈ విషయం మాత్రము ఆమె గమనించాలని అభిమానిగా నా ప్రార్థన

కె. నాగభూషణంనాయుడు, రెడ్డిగుంట,
చిత్తూరు.

* * *

అక్కినేని ఒక మహానటునిగానే గాక, ఒక మహోన్నత వ్యక్తిత్వము గల వ్యక్తిగా కూడా అభిమానిస్తాను. కారణం, ఆయన తన చిన్న తనంలో ఎక్కువ చదువుకోలేక పోయానని బాధ పడుతూ చదువుకొనే వారికి సహాయము చేయాలనే సదుద్దేశముతో అన్ని యూనివర్శిటీలకి మరియు ఎన్నో కళాశాలలకు భూరి విరాళా లిచ్చారు. తన అన్నపూర్ణ స్టుడియోను ఆసియా లోనే అందమైన స్టూడియోగా తీర్చిదిద్దారు. ఆంధ్రులుగా యిది మనం గర్వించదగ్గ విషయము నటునిగా అక్కినేని శరత్ నవలలో ని దేవదాసు, సురేంద్రనాధ్ (బాటసారి) పాత్రలను తన సహజ నటనతో సజీవులను చేశారు విప్రనారాయణ, కాళిదాసు వంటి చారిత్రాత్మక పురాణ పాత్రలైనా, దేవదాసు, లైలామజ్ను వంటి





భగ్న ప్రేమికుని పాత్రలైనా, దసరాబుల్లోడు, పూల రంగడు వంటి జన రంజకమైన పాత్రలైనా, చక్రపాణి, దొంగ రాముడి వంటి హాస్య పాత్రలైనా, బహు దూరపు బాటసారి వంటి బాధ్యతగల తండ్రి పాత్రలైనా నటించి, మెప్పించి ప్రేక్షకులను మైమరపించారు. కాని యిటీవల కధాబలం లేని చిత్రాలలో నటించి నిరాశ పరిచారు కూడా, కావున మంచి కథలను స్వయంగా ఎంపిక చేసుకొని నటించమని మనవి చేస్తున్నాను. అలాగే చిత్రాలకు దర్శకత్వం వహించి కుటుంబమంతా కలసి చూసే చక్కని చిత్రాలు అందియాలని అక్కినేనిగారిని కోరుతున్నాను.

-విప్పర్ల శ్రీనివాసరావు, గుంటూరు

* * *

మహోన్నత సినీ నీలాకాశంలో మెరసిన ధృవతార నటకిశోర్ చిరంజీవి పునాది రాళ్ళు చిత్రం ద్వారా పరిచయం కాబడి మనవూరి పాండవులు చిత్రంతో గుర్తింపు పొంది 'ఖైది చిత్రంతో అందరి ప్రశంసలందుకొని ఎన్నో రికార్డులు తనవిగా చేసుకొన్న డేరింగ్ డేషింగ్ డైనమిక్ హీరో చిరంజీవి అతని అపూర్వ నటనకు 'ఖైది' చిత్రం ఒక చక్కని నిదర్శనం అతను నటించిన దొంగ', అభిలాష", 'అడవిదొంగ, చాలెంజ్' మొదలగు చిత్రాలు అపూర్వ విజయం సాదించాయి చిరంజీవి చిత్రసీమలో ఇంకా ఎత్తుకు ఎదగాలంటే ఒకే తరహా పాత్రలు చేయకుండా పౌరాణిక, జానపద చిత్రాలలో విజేత లాంటి కుటుంబ కథా చిత్రాలలో





నటించాలి పాత్ర పాత్రకి వెరైటీ ఉండేటట్లు నటించి, ఏ తరహా పాత్రకయినా చిరంజీవి సరిపోగలడు అని అనిపించేలా అన్నిరకాల పాత్రలలో నటించాలని చిరంజీవి ప్రియమైన అబిమానిగా నేను అందించే సూచన

–యం. యస్. కృష్ణకుమారి
కొంగరెడ్డిపల్లి, చిత్తూరు.

* * *

సుమధురహాసిని నా అభిమాన నటి. నటనలో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని పటిష్మం చేసకొన్న నటి నా అభిమాన కథానాయిక సుహాసిని. విషాద పాత్రలో, చిలిపి పాత్రల్లో ఆమె నటన అపూర్వం. కళ్ళలో హావభావాలు ప్రకటించటంలో ఆమెకు ఎవరూ సాటిలేరు రాలేరు. ముక్కుపుడక, స్రవంతి, స్వాతి, మగమహారాజ చిత్రాల్లో ఆయా పాత్రలో ఆమె నటించారు అనేకంటే





జీవించారు అనటం సబబుగా ఉంటుంది

ఈ మధ్య కొన్ని చిత్రాలలో ఆమె నటన నాలాటి అబిమానుల్ని నిరాశపరుస్తుంది ఇకపై కథాబలంగల చిత్రాలలో నటించడానికి అవకాశం ఎక్కువగా ఉన్న పాత్రలలో నటించి తన స్థానాన్ని మరింత పటిష్మం చెసుకొని ప్రేక్షకుల మనస్సులో చిరస్థాయిగా నిలిచిపోవాలని ఆమె అబిమానిగా నా సలహా ఆమె మోడరన్ డ్రస్సులలో కంటే శారీస్‌తో నిండుగా హుందాగా ఉంటారు.

ఎం డి అప్రోజ్, కందుకూరు □




# సినిమా విశేషాలు

— జి వి జి

## కట కటాల దేవత

వ్యసనాలకు లొనై కట్టుకున్న ఇల్లాలిని కష్టాలపాలు చేసే మగవారి కళ్ళు తెరిపించే ఇతివృత్తం మేలో మొదటి షెడ్యూల్ పూర్తి చేశాం జూన్ 20 నుంచ నెలాఖరు వరకు ఆ తర్వాత ఆగస్టులో మరో షెడ్యూల్," అన్నారు పింజల. ఈయన కథ, స్క్రీన్ప్లే, మాటలు, దర్శకత్వంలో ఎం. విఘ్నేశ్వరరావు నిర్మించే నీరజా మూవీస్ వారి పై చిత్రంలో ముచ్చెర్ల అరుణ, రవివర్మ, వేలు, నూతన్‌ప్రసాద్. కాకరాల, దేవి వగైరా నటవర్గం. సత్యం సంగీతం వి కె లింగం చాయ రంగారావు శిల్పం కమలాకర్ ప్రొడక్షన్ కాజా కూర్పుతో మీరావలి రవి సహ నిర్మాతలు సమర్పణ ఎస్ వి ఎస్ ధనరాజ్

## శ్రీ బాల రామాయణము

జూన్‌లో పాటలు రికార్డ్ చేస జూలైలో కర్నాటకలో షూటింగ్ ప్రారంబిస్తాం ముందు తెలుగు కన్నడ బాషల్లో నిర్మించి ఆ తర్వాత ఇతర బాషల్లోకి డబ్ చేస్తాం విజయదశమి విడుదల అనేక గ్రంధాలు పరిశీలించి పండితులతో చర్చించి స్క్రిప్టు తయారు చేశాను సితారాము జననం నుంచి మూడు దశలుగా సితారామ కల్యాణం వరకు ఉంటుంది. ముఖ్యంగా రామనామంలోని ప్రాశస్త్యాన్ని విశదీకరించడమే మా ధ్యేయం 10–16 ఏళ్ళ బాల నటీ నటులకే ప్రోత్సాహాన్నిస్తున్నాం అన్నారు గజానన మూవీస్ వారి పై చిత్రానికి దర్శకత్వం వహించే ఎస్ సాంబశివరావు ఈయన గతంలో కె. విశ్వనాద్ వద్ద దర్శకత్వ శాఖలో శిష్యరికం చేసి, "భారత్ విలాస్ సాహసవంతుడు చిత్రాలకు నిర్వాహకుడుగా పని చేశాక కల్యాణ చక్రవర్తి చిత్రాన్ని నిర్మించారు

## షూటింగ్ పూర్తయిన శివకృష్ణ చిత్రం ఆడపడుచు

"ఇంతవరకు ఏ చిత్రంలో నూ నటించని పరుచూరి వెంకటేశ్వరరావు ఈ చిత్రంలో విలన్‌గా నటించడం విశేషం. ఈయన సోదరుడు పరుచూరి గోపాలకృష్ణ కూడా ఒక విలక్షణమైన పాత్రను నిర్వహించారు అన్నారు శివకృష్ణ ఈయన సమర్పిస్తూ, ప్రదాన పాత్ర నిర్వహించిన జాగృతి ఆర్ట్ పిక్చర్స్ చిత్రంలో రజని పూర్ణిమ అల్లు రామలింగయ్య రాజ్‌వర్మ రాళ్ళపల్లి చలపతిరావు రాజేశ్వరి తక్కిన నటవరం పరుచూరి సోదరుల రచన, రాజన్ – నాగేంద్ర సంగీతం వేటూరి గీతాలు ప్రసాద్‌బాబు చాయ రంగారావు శిల్పం రాజ్‌కుమార్- చంటి ప్రొడక్షన్ శాయికృష్ణ సంయుక్త దర్శకత్వం బాస్కర్ సహకార దర్శకత్వం, గౌతంరాజు కూర్పుతో మోహన్ గాంది స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాద్యతలు వహించిన ఈ చిత్రానికి కె. వి గోపాలకృష్ణంరాజు నిర్మాత




నాకు హిందీ చిత్రాల్లో అవకాశం వచ్చింది కానీ మీసాలు తీసేయమంటే తీయనని చెప్పాను!



బంగినిపల్లి మామిడి పళ్ళు నోరూరిస్తున్నా బాలరంజని చదవటంలో నే ఉన్నది మజా!

(ఫొటో : పి. రవిచందర్)

## జగన్మాత

సృష్టిలో (  పురుషులలో ఆదిక్యత ఎవరిదనే విషయ  మీద పార్వతీ పరమేశ్వరులకు వచ్చిన వాద   చివరికి  ఎటు దలగా  ప్రళయ గా మారుతు ది  ఇ తవరకు ప్రేకకులు చూడని పౌరాణిక  మిటా లతో  అత్యధిక వ్యయప్రయా లకోర్చి  భారీ  ఎత్తు న రూపొ ది చా  అన్నారు  దనకోటేశ్వరరావు

ఈయన కథ స్క్రీన్ప్లే దర్శకత్వ లో ఎ  గ గులు కొమ్మన బాబూరావు నవర బరిత గా నిర్మి చిన విజయమారుతీ ప్రొడక్షన్స్ వారి ఛ చిత్ర లో కె ఆర్ విజయ  గిత రూప కె విజయ బాలయ్య చక్రపాణి  ధూళిపాళ  ఎ  వి  నాగరాజు త్యే ద్రకుమార్ సారధి సాక్షి ర గారావు విజయ చాము డేశ్వరి ముఖ్య భూమికలు నిర్వహి చారు

శ  ముద్రాల జూనియర్ విద్వాన్ కణ్వశ్రీ పాటలను రాశారు వేటూరి  ప నారాయణరెడి కణ్వశ్రీ గీతాలకు జి కె వె కటేశ్ స్వరకర్త ఆర్ నాగేశ్వరరావు చాయ కుదరవల్లి శిల్ప  ఆ కిరెడి కూర్పు. నరసింహులు సహకార దర్శకత్వ నిర్వహించారు. త్వరలో విడుదల. •

## శ్రీ తాతావతారం"లో తాత్సారం

పంతులు మీనమేషాలు లెక్కపెడ్తూంటే తాత శేషయ్య (కోట శ్రీనివాసరావు), మనమడు గోపి (నరేష్) ఆత్రుతతో చూస్తున్నారు.

ఏడి ట వృషభం ఎడంచూపు చూస్తోంది. మూడి ట మీనం అడుగు పెట్టింది.... ఈ పెళ్ళంటూ జరిగితే వరుడి తాతగారికి మృత్యుగండం ఉ ద ది అన్నాడు పంతులు పుటుక్కున.

అ టే వీడి పెళ్ళి నా చావుకొచ్చిందన్న మాట? అ తేగా? ఫరవాలేదండి. ఆ ముహూర్తం అరె టుగా ఎట్టించండి!" అన్నాడు తాత.

మనమడు ఏవాలున లేచాడు. "నో, తాతా! నిన్ను చ పి ఎళ్ళి చే సుకోవడం నాకిష్టం లేదు."

ఒరే ఐంద్రప్రుట్టూ! రేపో మాపో రాలిపోయె ఆకునిరా నా కోసం పెళ్ళి మానుకోవడం మూర్ఖత్వ

లేదు తాతా! చేతులారా నిన్ను చంపుకోడం కంటే మూర్ఖుడిగా ముద్రవేసుకున్నా పర్లేదు తాతా? నువ్వు బ్రతికున్నంత కాలం నాపెళ్ళి మాటెత్తను."

అంటే నీ ఎళ్ళి చూసే భాగ్యం నాకు లేకుండా చేస్తావుత్రా? నాకు చావు భయం లేదురా. మంచి రోజు చూసి ఈ నెల్లోనే ముహూర్తం పెట్టమను. ఛస్తే చస్తాను. అంతే కదా?"

నో  ప వత్సరం లోపు చచ్చినా పెళ్ళి చేసుకోను

వేజెళ్ళ సత్యనారాయణ స్క్రీన్ప్లే, దర్శకత్వం నెఱపిన తొలి హాస్య ప్రధాన చిత్రం "శ్రీ తాతావతార కు వెంకరెడ్డి, నవనాథ్ నిర్మాతలు.



# సినిమా

## "చల్లని రామయ్య - చక్కని సీతమ్మ" త్వరలో

"ఇద్దరు మగువల చుట్టూ ఒక ఉత్తమ గృహస్థుని జీవితం చిత్ర విచిత్రంగా పరిభ్రమిస్తుంది. మురళీమోహన్‌తో నా మొదటి చిత్రమిది. తప్పకుండా హిట్ అయి తీరుతుంది," అన్నారు కోడి రామకృష్ణ. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో జి. శ్రీమన్నారాయణ, టి. జనార్ధనరావు నిర్మించిన జయ విజయ ప్రొడక్షన్స్ వారి పై చిత్రంలో మురళీమోహన్, రాధిక, పవిత్ర, సిత, డాక్టర్ రాజశేఖర్, గిరిబాబు, వీరభద్రరావు, గుమ్మడి, రావి కొండలరావు, కె. కె. శర్మ నటించారు. శ్రీనివాస చక్రవర్తి కథ, గణేశ్‌పాత్రో మాటలు, కె. వి. మహదేవన్ సంగీతం, కె. ఎస్. హరి ఛాయ, జాలాది గీతాలు, మూర్తి శిల్పం. కె. అమరేశ్వరరావు











ఇటీవల మహారాష్ట్రలోని షోలాపూర్ తెలుగు కళాసమితి వారు సినీనటుడు శ్రీ మోహన్‌బాబుని సన్మానించిన సందర్భంగా మిమిక్రీ, ఇంద్రజాల ప్రదర్శన ఇచ్చిన ప్రముఖ ధ్వన్యనుకరణ కళాకారుడు శ్రీ చిల్లర సుధాకర్‌ని అభినందిస్తున్న శ్రీ మోహన్‌బాబు.

---

సంయుక్త దర్శకత్వం, ఆర్. సి. దొరై ప్రొడక్షన్, తార నృత్యాలు, వి. సత్యనారాయణ సహకార దర్శకత్వం, తాతా సురేష్ కూర్పు నిర్వహించారు.

## "పరశురాముడు"

"మద్రాస్ హార్బర్, బోట్ క్లబ్, ఎయిర్‌పోర్ట్ పరిసరాలలో క్లయిమాక్స్‌ను చాలా థ్రిల్లింగ్‌గా తీశాం", అన్నారు విజయనిర్మల. ఈమె స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఎస్. మోపె నిర్మించిన పై శ్రీ విజయరామా పిక్చర్స్ వారి చిత్రంలో కృష్ణ సరసన కీర్తి నాయిక. ప్రభాకరరెడ్డి, బాలయ్య, గుమ్మడి, నాగేష్, కోట శ్రీనివాసరావు, వీరభద్రరావు, చెనర్జీ, కెప్టెన్ రాజు, బాలు, విమల్ నటించారు. సత్యానంద్, సీతారామశాస్త్రి, చక్రవర్తి, పుష్పాల గోపీకృష్ణ, కొదండం, పద్మనాభం, శేషు, మాధవరెడ్డి, ఆదుర్తి హరనాథ్ వగైరా సాంకేతికవర్గం. రామకృష్ణ ప్రసాద్ నిర్మాణతలో అట్లూరి తులసిదాస్ సమర్పణ.



నేనే రాజు-నేనే మంత్రి లో
మోహన్‌బాబు



తెలుగు సినీ ప్రేక్షకుల అభిమానాన్ని విశేషంగా చూరగొని 1985 వ సంవత్సరానికి ఉత్తమనటిగా ఎన్నికైన సుప్రసిద్ధ నటీమణి విజయశాంతి ఆంధ్రసచిత్ర వారపత్రిక పాఠకుల ప్రశ్నలకి సమాధానాలు ఇస్తారని తెలియచేయటానికి సంతోషిస్తున్నాము త్వరలో ప్రారంభించే ఈ శీర్షికకు తమ ప్రశ్నలని పంపవలసిందిగా పాఠకులని కోరుతున్నాము వారం వారం ప్రచురింపబడే ఈ శీర్షికలో విజయశాంతి ఎన్నిక చేసిన ఉత్తమ ప్రశ్నకు ప్రతివారం ఆమె ఆటోగ్రాఫ్ ఉన్న కలర్ ఫోటో బహుమతిగా లభిస్తుంది

(ఈ శీర్షికకి ప్రశ్నలని పంపే వారు క్రింద ఇచ్చిన కూపన్ పూర్తి చేసి విజయశాంతి సమాధానాలు ఆంధ్రసచిత్రవారపత్రిక గాంధీనగరం విజయవాడ-520003 అన్న చిరునామాకు పంపాలి
ఒక కూపన్‌లో ఒక ప్రశ్నని మాత్రమే రాసి పంపాలి విడిగా రాసిన వాటిని పరిశీలించటం జరగదు
పాఠకులు ఉత్సాహంతో ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరని ఆశిస్తున్నాము -సం)

కూపన్

## ఆంధ్రసచిత్ర వారపత్రిక

# విజయశాంతి సమాధానాలు

ప్రశ్న : ______________________________

______________________________

______________________________

పంపిన వారి పేరు ______________________________

పూర్తి చిరునామా ______________________________

______________________________

______________________________



## శోభన్‌బాబు, సుహాసిని "పుణ్య దంపతులు"

"సెప్టెంబర్ నుంచి షూటింగ్," అన్నారు ఎన్. రామలింగేశ్వరరావు. ఈయన సారథ్యంలో లక్ష్మి అన్నపూర్ణ క్రియేషన్స్ అధినేతలు బి. బుల్లి సుబ్బారావు, కె. వెంకటేశ్వరరావు నిర్మించే పై చిత్రంలో శోభన్‌బాబు, సుహాసిని నాయకానాయికలు.

## సి. ఎస్. రావ్ దర్శకత్వం వహించే "సింహనందిని"లో కృష్ణ, జయప్రద

"ఆగస్టులో సెట్స్‌కు వెళ్తుంది", అన్నారు సి. ఎస్. రావ్. ఈయన స్క్రీన్‌ప్లే; దర్శకత్వ బాధ్యతలు వహించే మక్సూళ్ తిలకం మూవీస్ వారి పై చిత్రంలో కృష్ణ సరసన జయప్రద నాయిక.



## "వివాహబంధం"

"వివాహబంధం పవిత్రమైనది, పటిష్ఠమైనది కూడా. కుటుంబంలో సంభవించిన కొన్ని పరిణామాల వల్ల విడిపోయిన భార్యాభర్తలు తమ కుమారుని మూలంగా కలుస్తారు. భార్యాభర్తలుగా జయసుధ, మురళీమోహన్ పోటీ పడి నటించారు," అన్నారు జి. రామమోహనరావు. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో బి. హెచ్. సత్యనారాయణరాజు, ఎన్. విజయరామరాజు నిర్మించిన సుగీతా ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి పై చిత్రంలో ప్రభాకరరెడ్డి, గిరిబాబు, కె. విజయ, మమత, బబిత, చిత్ర, మాస్టర్ హరి, కోట శ్రీనివాసరావు, సాక్షి రంగారావు ఇతర పాత్రధారులు. సత్యానంద్, చక్రవర్తి, కె. ఎస్. హరి, భాస్కరరాజు, జి. వి. సుబ్బారావు, సి. పుల్లారావు, డి. వెంకటరత్నం వగైరా సాంకేతికవర్గంతో జి. రామలింగరాజు సమర్పణ. □

*Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor: S. Radhakrishna; Phones:- Business: 61247, 61248, Editorial: 75667*

మహిళా ప్రేక్షక లోకం ముంగిట సవినయంగా మురళీ మోహన్ 'వెలిగిస్తోన్న కర్పూరదీపం!

మురళీమోహన్ నటించిన

జయభేరి ఆర్ట్ ప్రొడక్షన్స్




రాజాచంద్ర మాగంటి వెంకటేశ్వరరావు కిషోర్

Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA 20–26, JUNE, '86

